సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com


# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com
మంగళవారం | 20 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 90
పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం విదియ రా.2.28, శ్రవణం మ.1.28, వర్జ్యం సా.5.34 నుంచి 7.12 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.31 వరకు తిరిగి రా.10.47 నుంచి 11.39 వరకు

## దావోస్ పర్యటనలో తెలుగు
# రాష్ట్రాల సీఎంలు

- 23 వరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్
- 5 రోజుల పాటు జరుగనున్న సదస్సు
- దావోస్ సదస్సుకు 65 మంది దేశాధినేతలు, పలు కంపెనీల అధిపతులు
- దావోస్ సదస్సుకు హాజరుకానున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- పోటీ ప్రపంచంలో సహకారం, ఆవిష్కరణల ఆధారిత వృద్ధిపై చర్చ



2 లో

దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా 65 మంది దేశాధినేతలు, పలు కంపెనీల అధిపతులు, వ్యాపారవేత్తలు, సీఈవోలు తరలివెళ్తున్నారు. 23 వరకు ఐదు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. 130 దేశాలకు చెందిన మూడు వేల మంది నేతలు పాల్గొంటారని భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ సమ్మిట్‌కు హాజరవుతారు. ప్రఖ్యాత కంపెనీలకు చెందిన 850 మంది అగ్రశ్రేణి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు, చైర్‌పర్సన్‌లు, వ్యవస్థాపకులు చర్చలలో పాల్గొంటారు. భారత్ నుంచి కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, పలు రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు హాజరవుతారు. పోటీ ప్రపంచంలో సహకారం, ఆవిష్కరణల ఆధారిత వృద్ధి, సమ్మిళిత అభివృద్ధిపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. దావోస్ సదస్సులో పాల్గొనేందుకు అర్ధరాత్రి బయల్దేరి వెళ్లారు ఏపీ సీఎం చంద్రబాబు. కాసేపట్లో ఆయన జ్యూరిచ్ చేరుకోనున్నారు.. ఆయన వెంట మంత్రులు లోకేష్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వేదికపై పలువురు పారిశ్రామికవేత్తలను కలుస్తారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు


5 లో

- గ్లోబల్ సంకేతాల దెబ్బ... సెన్సెక్స్, నిఫ్టీ పతనం
- దిగ్గజ కంపెనీల ఫలితాల తర్వాత వెల్లువెత్తిన అమ్మకాలు
- సెన్సెక్స్ 324, నిఫ్టీ 108 పాయింట్లు నష్టం

## అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నం


6 లో

- ఆర్ఎస్ఎస్, బీజేపీలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విసుర్లు
- కేరళ కాంగ్రెస్ ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్. లీలావతికి ప్రదానం

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు
### స్వయంగా స్వాగతం పలికిన మోడీ

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు.


6 లో

## రష్యా నుంచి గ్రీన్‌లాండ్‌కు
# విముక్తి కల్పిస్తాం

- నాటో కూటమిలో పెరుగుతున్న చీలిక
- గ్రీన్‌లాండ్‌పై బెట్టువీడని ప్రెసిడెంట్ ట్రంప్
- గ్రీన్‌లాండ్‌ను అమెరికా తీసుకుంటామంటే కుదరదు అంటున్న ఐరోపా దేశాలు
- దావోస్ డబ్ల్యూఈఎఫ్ సదస్సు వైపు అందరి చూపు

నాటో కూటమిలో చీలిక క్రమంగా పెరుగుతోంది. డెన్మార్క్ దేశంలోని గ్రీన్‌లాండ్ ద్వీపంపై అమెరికా వైట్‌హౌస్ సంచలన ప్రకటన విడుదల చేసింది. ఇక రష్యా ముప్పు నుంచి గ్రీన్‌లాండ్‌కు విముక్తిని కల్పిస్తామని వెల్లడించింది.


6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## మేడారంలో సీఎం పర్యటన
# విజయవంతం

- కేబినెట్ సమావేశాన్ని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక ఘట్టం ముగిసింది
- రేపు నిర్వహించే మండే మెలిగే పండుగ నుంచి నిండు పండగ వరకు ఇదే రకంగా విజయవంతం చేయాలి : మంత్రి సీతక్క

మేడారంలో సీఎం పర్యటన, కేబినెట్ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ, సీతక్క కృతజ్ఞతలు తెలియజేశారు.


2 లో

## హైవేకు 500 మీటర్ల పరిధిలో
# మద్యం షాపులు


6 లో

- రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం స్టే
- రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు

జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో మద్యం షాపుల తొలగింపుపై సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులపైన ఉన్న వైన్ షాపులను తొలగించడం లేదా తరలించాలంటూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది.

## దేశంలో ఎక్కడా లేని
# పథకాలు ఇక్కడే

- ప్రజాపాలన ప్రభుత్వం మీ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది
- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మీరు ఆశీర్వదించిన ప్రజాపాలన ప్రభుత్వం మీ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా..గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.

సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో మదర్ థెరిస్సా పట్టణ సమాఖ్య మహిళలకి వడ్డీ లేని రుణాల చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందించారు.

## అంతా ఇంతే!




బెంగాల్ ఎన్నికలు టార్గెట్ ఇస్తున్నారా సార్ !

## ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్
# గవర్నర్లకు ప్రత్యేక అధికారాలు

- డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం కింద చర్యలు తీసుకునే అధికారం
- ఔషధాల విషయంలో తప్పుదారి పట్టించే ప్రకటనలపై కేంద్రం ఆగ్రహం


6 లో

# భాజపాకు నూతన సారథి


6 లో

### జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

భారతీయ జనతా పార్టీ కి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## ఖమేనీపై దాడి అంటే
# యుద్ధమే


6 లో

- అమెరికాకు ఇరాన్ అధ్యక్షుడు వార్నింగ్
- 4000కు చేరిన నిరసనల మృతుల సంఖ్య

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీపై దాడి చేస్తే అది పూర్తి స్థాయి యుద్ధానికి దారి తీస్తుందని అమెరికాకు దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ హెచ్చరించారు.

## అడుగడుగున బీసీలకు
# అన్యాయమే

- 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అటకెక్కింది
- మున్సిపల్ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి
- బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం చెప్పాలి
- బీసీల దళపతి ఆర్. కృష్ణన్న నేతృత్వంలో తిరుగుబాటు చేస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్

రాజకీయ పార్టీలు బీసీల హక్కులను కాలరాస్తున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారని తెలిపారు.


2 లో




# ఏపీలో పెట్టుబడులు పెట్టేలా సహకరించండి

● నైపుణ్యం ఉన్న మానవ వనరులను సిద్ధం చేస్తున్నాం ● స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో సీఎం చంద్రబాబు ● జ్యూరిచ్ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

జ్యూరిచ్ స్విట్జర్లాండ్, జనవరి 19: స్విట్జర్లాండ్ లోని ప్రముఖ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశంలోని భారత రాయబారి మృదుల్ కుమార్ ను కోరారు. పెట్టుబడుల సాధన కోసం ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన చేపట్టారు. పర్యటనలో భాగంగా జ్యూరిచ్ చేరుకున్న సీఎం చంద్రబాబును స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ సమావేశమయ్యారు. వీరి భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు. స్విట్జర్లాండ్ లోని వివిధ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై ఇరువురూ చర్చించారు. ఫార్మా, వైద్య పరికరాలు, యంత్ర పరికరాలు, భారీ మెషినరీ తయారీ, హార్డ్వేర్--ఎలక్ట్రానిక్స్, రైల్ కాంపొనెంట్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, పరిశోధనా కేంద్రాల వంటి అంశాల్లో స్విట్జర్లాండ్ ముందంజలో ఉందని భారత రాయబారి సీఎం బృందానికి వివరించారు. ఈ మేరకు ఫార్మా రంగంతో పాటు.. మెడికల్ ఎక్విప్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలంగా పారిశ్రామికాభివృద్ధి కోసం మొత్తంగా 25 పాలసీలు తెచ్చామని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ పెట్టుబడుల సదస్సు వివరాలను కూడా సీఎం చంద్రబాబు మృదుల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. గత ఏడాది సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని 2025 లో చేసిన చర్చలు సంప్రదింపుల కారణంగా ఏపీకి సుమారు రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాని మృదుల్ కుమార్ వెల్లడించారు. ఇక స్విట్జర్లాండ్ దేశంలో భారతీయులు, తెలుగు వారు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నారని...వారి అభివృద్ధికి సహకరించాలని సీఎం భారత రాయబారిని కోరారు. ఏపీ నుంచి కూడా ఎన్నార్టీల భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఏఐ, క్వాంటం వంటి ఆధునిక టెక్నాలజీ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం వివరించారు. యూరోప్ లోని ఈ అతి చిన్న దేశం లిక్టెన్ స్టైన్ ఏఐను వినియోగించుకుని అభివృద్ధి చెందుతోందని స్విస్ భారత రాయబారి మృదుల్ కుమార్ చెప్పారు. వచ్చే నెలలో భారత దేశంలో జరిగే ఏఐ సదస్సుకు లిక్టెన్ స్టైన్ దేశ ప్రతినిధులు హాజరు కానున్నట్టు మృదుల్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. ఫిబ్రవరిలో జరగనున్న ఏఐ సదస్సులో ఆంధ్రప్రదేశ్ కూడా భాగస్వామి అవుతుందని చెప్పారు. ఆ సదస్సులో తాను లిక్టెన్ స్టైన్ దేశ ప్రతినిధులతో భేటీ అవుతానని సీఎం వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."నేడు ఏ దేశంలోకి వెళ్లినా భారతీయులు విజయాలు గర్వకారణంగా ఉంటున్నాయి. నేడు ప్రపంచంలో అనేక దేశాలు మానవ వనరుల కొరతతో ఉన్నాయి. భారత్ యువ శక్తితో సిద్ధంగా ఉంది. ప్రపంచంలోని మానవ వనరుల కొరతకు సమాధానం భారతదేశంలోనే లభిస్తుంది. లిక్టెన్ స్టైన్ వంటి దేశంలో ఏఐ వృద్ధిగతి ఆసక్తిగా ఉంది. ప్రకృతి సేద్యంలో ఏపీ దేశంలో అగ్ర స్థానంలో ఉంది."అని చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంచుతున్నాం. - మంత్రి నారా లోకేష్ ఈ భేటీలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ వివిధ అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి విషయంలో ఏపీ తీసుకుంటున్న చర్యలను భారత రాయబారికి మంత్రి నారా లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..."స్విట్జర్లాండ్ దేశంలోని ఫార్మా కంపెనీలు, యూనివర్సిటీలు ఏపీకి రావడానికి భారత రాయబారి సహకారం అవసరం. వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ చేసేందుకు భారత రాయబారి సహకరించాలి. వివిధ రంగాలకు చెందిన కంపెనీలకు అవసరమైన మ్యాన్ పవర్ సిద్ధం చేసేందుకు ఏపీ సన్నద్ధంగా ఉంది.



యువతకు నైపుణ్యంలో శిక్షణను కల్పిస్తున్నాం. 100 కేజీల బరువు మోసే డ్రోన్లు తయారు చేసే కంపెనీలు ఉన్నాయి. ఈ రంగంలో బిజినెస్ టు బిజినెస్ పెట్టుబడులను సాకారం చేసేలా సహకరించాలి."అని చెప్పారు. అంతకు ముందు జ్యూరిచ్ చేరుకున్న ముఖ్యమంత్రికి తెలుగు వారి నుంచి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జ్యూరిచ్ విమానాశ్రయంలో స్విట్జర్లాండ్ లో భారత రాయబారి మృదుల్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. యూరప్ లోని దాదాపు 20 దేశాల నుంచి తరలి వచ్చిన తెలుగు ప్రజలు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఎన్‌ఆర్‌ఐ‌టీడీపీ, టీడీపీ కార్యకర్తలు వరుసలో నిల్చుని, అభివాదాలు చేస్తూ స్వాగతం తెలియచేశారు. తన కోసం వచ్చిన తెలుగు ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి వారితో ఫోటోలు దిగారు. అంతకుముందు జ్యూరిచ్ విమానాశ్రయంలో సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగ రత్నం, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, వరల్డ్ బ్యాంక్ గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఏఐ క్రియేటివ్ టెక్ హబ్‌కు అపార అవకాశాలు

● ఈరోస్ ఇన్నోవేషన్స్‌ను ఏపీకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● దావోస్ మ్యాన్‌గా సీఎంను కీర్తించిన ఈరోస్ సంస్థ ఫౌండర్ కిషోర్ లుల్లా




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత సృజనాత్మక సంస్థలకు కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలో భాగంగా జ్యూరిచ్ లో ఈరోస్ ఇన్నోవేషన్స్ సంస్థ ఫౌండర్ చైర్మన్ కిషోర్ లుల్లా తో సమావేశమైన ముఖ్యమంత్రి...ఏఐ క్రియేటివ్ టెక్ హబ్, జనరేటివ్ ఏఐ, డీప్ టెక్, డిజిటల్ కంటెంట్ ఎకానమీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా డిజిటల్ మీడియా, వర్చువల్ ప్రొడక్షన్, గేమింగ్, యానిమేషన్, ఫిల్మ్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్టు సీఎం తెలిపారు. ముఖ్యమంత్రితో జరిగిన భేటీలో ఈరోస్ ఇన్నోవేషన్ కో-ఫౌండర్, కో-ప్రెసిడెంట్ రిధిమా లుల్లా, కో-ప్రెసిడెంట్ స్నేహిత్ సింగ్ లు పాల్గొన్నారు. ఈరోస్ జెన్ ఏఐ, ఎరోస్ యూనివర్స్ సూపర్ యాప్, ఏఐ ఆధారిత ఫిల్మ్ సిటీ, వర్చువల్ ప్రొడక్షన్ స్టూడియోల తదితర అంశాలను ఈరోస్ ప్రతినిధులు వివరించారు. 'డిస్కవర్ ఆంధ్రప్రదేశ్ 360' పేరుతో వర్చువల్ రియాలిటీ పర్యాటక ప్రచార కార్యక్రమాలను కూడా రూపొందిస్తున్నట్టు ఈరోస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రిని తన సహచరులకు పరిచయం చేసిన ఈరోస్ ఇన్నోవేషన్ ఫౌండర్ చైర్మన్ కిషోర్ లుల్లా 'దావోస్ మ్యాన్ చంద్రబాబు' అంటూ ప్రశంసలు కురిపించారు.

# అభివృద్ధి అంటే గుర్తుకువచ్చేది చంద్రబాబునాయుడు




● చంద్రబాబు గారి విజన్ సాధనకు అహర్నిశలు కృషిచేస్తున్నాం ● 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు ● దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి వచ్చాయి ● టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడులు పెడతారా? ● బ్రాండ్ సీబీఎన్ వల్లే కంపెనీలు ఏపీకి వస్తున్నాయి ● ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి ● యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్

జ్యూరిక్: అభివృద్ధి అంటే గుర్తుకువచ్చేది సీఎం చంద్రబాబునాయుడు గారు. చంద్రబాబు గారి విజన్ సాధనకు తామంతా అహర్నిశలు కృషిచేస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన మంత్రి లోకేష్, జ్యూరిక్ లోని హిల్టన్ హోటల్ లో ఎన్ఆర్ఐ‌టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో యూరప్ లోని 20 దేశాల నుంచి తెలుగువారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సముద్రాలు దాటినా సంప్రదాయాలు మర్చిపోలేదు. తెలుగుని, తెలుగు సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకుంటున్నారు. ఇందుకు మీ అందరికీ హృదయపూర్వక నమస్కారాలు. జ్యూరిక్ లో తెలుగు వారి జోష్ అదిరిపోయింది. యూరోప్ లో ఉన్న సుమారు 20 దేశాల నుంచి తెలుగువారు ఈ సమావేశానికి వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను ఏ దేశం వెళ్లినా ముందు తెలుగు వారిని కలుస్తున్నాం. తెలుగు వారిని కలిసిన తరువాత అధికారిక కార్యక్రమాలకు వెళ్తున్నాం. 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు ఈ సమావేశం ప్రజా ప్రభుత్వానికి ఒక అద్భుతం లాంటిది. ఏదాది క్రితం ఇలాంటి సమావేశం ఏర్పాటుచేసుకున్నాం. గడచిన ఆంధ్రప్రదేశ్ గ్రోత్ స్టోరీ ఇక్కడే ప్రారంభం అయ్యింది. మీతో సమావేశం అయిన తరువాతే మేము దావోస్ మీటింగ్ కి అటెండ్ అయ్యాం. అక్కడి నుంచి తిరుగులేదు. ఇన్వెస్ట్ మెంట్ అంటే ఏపీ. 18 నెలల్లో రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులు.. తద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. భారతదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్ కే వచ్చాయి. పెట్టుబడుల్లో ఇప్పుడు ఏపీ నంబర్ 1. ఇందుకు కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు. లిటిలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడింది ఒక వ్యక్తి. మీసం తిప్పి తెలుగు వాడి సత్తా ఏంటో ఢిల్లీ తెలిసేలా చేసింది ఒక వ్యక్తి. తెలుగువాడి పౌరుషాన్ని ఢిల్లీకి చూపించిన వ్యక్తి. ఆయన పేరు చెబితే ఢిల్లీ దద్దరిల్లింది. ఆ పేరే మూడక్షరాలు.. ఎన్టీఆర్. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించారు కనుకనే తెలుగుజాతికి గుర్తింపు వచ్చింది. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. ఆ చరిత్రను తిరగరాసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. లిఅభివృద్ధి అంటే గుర్తుకువచ్చేది చంద్రబాబునాయుడు గారులి ఆయన ఏ ఆశయాలతో అయితే తెలుగుదేశం పార్టీని స్థాపించారో దానికి మరో చక్రం జోడించి డెవలప్ మెంట్ అజెండాగా పెట్టుకున్నారు ఈ వ్యక్తి. అప్పట్లో ఐటీ అని, ఇప్పుడు క్వాంటం అని మనల్ని ముందుకు నడిపిస్తున్నారు. ఆ బ్రాండ్ కూడా మూడు అక్షరాలే. ఆయనే మన సీబీఎన్. గత ఏడాది ఏపీ ఎంత నష్టపోయిందో, ఆ భరోసా మీకు ఎక్కడి నుంచి వస్తోందని చాలా మంది అడిగారు. వేరే రాష్ట్రాలకు లేనిది మనకు ఉన్నది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు. గూగుల్ 15 బిలియన్ డాలర్స్ పెట్టుబడి ఏపీలో పెడుతోంది. ఆర్సెలార్ మిట్టల్ లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ పెట్టబోతోంది. టీసీఎస్, కాగ్నిజెంట్, రెన్యూ, ఏఎం‌గ్రీన్, రిలయన్స్ బీ‌ఎస్‌ఆర్, రెన్యూ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఈ రోజు పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూస్తున్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన చాలా రేర్ పీస్, యూనిక్ పీస్. లిచంద్రబాబు గారిని చూసి మనం బ్లైండ్ గా ఫాలో కావాలి కొంతమందిని మనం బ్లైండ్ గా ఫాలో కావాలి. ఎందుకో కూడా మీకు చెబుతాను. ఆయనకు విజన్ ఉంది. ఆయన ఇంజినీరింగ్ కాలేజీలు ప్రారంభించినా, హైటెక్ సిటీ కట్టినా, శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కట్టినా, భోగాపురం ఎయిర్ పోర్ట్ కట్టినా, ఆయన అమరావతి కట్టినా, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ అంటున్నా అనేకమంది విమర్శలు చేస్తారు, చేస్తూనే ఉంటారు. ఎర్రబస్సు రాని ఊరికి ఎయిర్ పోర్ట్ అవసరమా అని ఎగతాళి చేశారు. అక్కడే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మించి చూపించారు చంద్రబాబు గారు. ఏ దేశానికి వెళ్లినా తెలుగువారు ఉన్నారంటే కారణం చంద్రబాబు నాయుడు గారు. లిటీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడులు పెడతారా?లి ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుగుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తుంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళ్తే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకే రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబునాయుడు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. క్రెడిట్ చోర్ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లిని, తల్లిని గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి. లిచంద్రబాబు గారి విజన్ సాధనకు అహర్నిశలు కృషిచేస్తున్నాంలి గతంలో కోడిగుడ్డు మంత్రిని దావోస్ ఎందుకు వెళ్లలేదంటే.. చాగా చలిగా ఉంటుందని, అందుకే వెళ్లలేదని చెప్పిన పరిస్థితి మనం చూశాం. ఎంత చలిగా ఉన్నా, వేడిగా ఉన్నా మీ కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడు గారు. ఆయన నాయకత్వంలో యంగ్ టీం పనిచేస్తోంది. మా అందరికీ అదో అదృష్టం.

## రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు

వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ, శాస్త్రవేత్తలతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రైతులు ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పంటల తెగుళ్ల నేపథ్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తల మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని గౌరవ వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ఆర్. శారద జయలక్ష్మిదేవి, శాస్త్రవేత్తలతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పురుగులు, తెగుళ్లు లేదా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు వెంటనే ఆయా ప్రాంతాలను సందర్శించి రైతులకు మరియు వ్యవసాయ అధికారులకు సరైన సమయంలో సరైన సలహాలు అందించాలని సూచించారు. రాయలసీమ మరియు ప్రకాశం జిల్లాలను ఉద్యానవన పంటల హబ్లుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అందుకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రాలు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని కోరారు.అలాగే విశ్వవిద్యాలయంలో జరుగుతున్న విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల సమాచారాన్ని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు పంట సాగు ప్రతి దశలో సరైన సమయంలో శాస్త్రీయ సలహాలు అందిస్తేనే ఉత్పాదకత పెరిగి, నష్టాలు తగ్గుతాయని పేర్కొన్నారు. పంటల ఎంపిక నుంచి విత్తనాల నాణ్యత, ఎరువుల, పురుగుమందుల వినియోగం, సాగునీటి నిర్వహణ వరకు వ్యవసాయ శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో రైతులతో నిరంతరం సంబంధం కొనసాగించాలని మంత్రి సూచించారు. వాతావరణ హెచ్చరికలు, తెగుళ్ల ముందస్తు సమాచారం రైతులకు వేగంగా చేరేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రతి మండలంలో రైతులకు అందుబాటులో ఉండేలా వ్యవసాయ విస్తరణ సేవలను పటిష్టం చేస్తామని, ఆధునిక సాంకేతికతతో కూడిన సలహాలు అందించి రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం క్యాలెండర్ మరియు డైరీను మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ, రిజిస్ట్రార్ డా.వి. రమణ, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. చెరుకూరి శ్రీనివాసరావు, డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ డా. ఎ. మణి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డా. ఎ.వి. రమణ, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. రామచంద్ర రావు, డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డా. సాంబశివ రావు, కంట్రోలర్ డా. బి.వి.ఎస్. ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. సంపత్, ఎస్టేట్ ఆఫీసర్ ఎన్. పి. రవి, యూనివర్సిటీ లైబ్రేరియన్ డా. జి. కరుణ సాగర్లతో పాటు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ రామారావు

● భావితరాల భవిష్యత్తు కోసమే సీఎం చంద్రబాబు పోరాటం ● 18 నెలల్లో అద్దంకికి రూ.90 కోట్లతో రోడ్లు ● రాబోయే 30 ఏళ్లు ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తున్నాం ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అద్దంకి: ప్రస్తుతం అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు ఆద్యుడని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. సోమవారం నాడు అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. కొప్పరం, పత్తేపురం గ్రామాల్లో నందమూరి తారక రామారావు విగ్రహాలను ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ అనంతరం కొప్పరం గ్రామంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విగ్రహావిష్కరణల అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. వరి అన్నం తినే పరిస్థితులు లేని రోజుల్లో పేదవాడు కూడా సంతృప్తిగా భోజనం చేయాలనే ఆలోచనతో కిలో బియ్యం రెండు రూపాయిలకు పథకాన్ని ఎన్టీ రామారావు ప్రారంభించారని వెల్లడించారు. అదే విధంగా తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు పక్కా ఇళ్లు, విద్యార్థులకు గురుకుల పాఠశాలలు వంటి పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాయని గుర్తు చేశారు. ఇటువంటి ఎన్నో సంక్షేమ పథకాలను అనంతర కాలంలో దేశంలోని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నాయని స్పష్టం చేశారు. తెలుగోడి ఆత్మ గౌరవం కోసమే ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే, సీఎం చంద్రబాబు నాయుడు తెలుగు వారి కీర్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కొనియాడారు. భావి తరాల భవిష్యత్తు కోసమే చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ఉద్యోగాల కోసం ఆంధ్రప్రదేశ్ యువత బెంగళూరు, హైదరాబాద్ కు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రాష్ట్ర యువతకు ఇక్కడే ఉద్యోగాలు రావాలనే తపనతోనే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడుల కోసం సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గుడిపాడు, కుందుర్తి గ్రామాల పరిధిలో రైతుల సహకారంతో వెయ్యి ఎకరాలు తీసుకుని విండ్ ఎనర్జీ మానిఫ్యాక్చరింగ్ హబ్ తో పాటు సోలార్ ప్యానల్ తయారీ పరిశ్రమలను ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి పెద్ద పరిశ్రమలు ఏర్పాటు అయితే అద్దంకి పరిసర ప్రాంతాల యువతకు స్థానికంగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపడంతో పాటు అద్దంకి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కూడా సీఎం చంద్రబాబు వల్లే జరిగిందన్నారు.

**రోడ్ల నిర్మాణంతో మౌలిక వసతుల ఏర్పాటు...**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.90 కోట్లతో వివిధ రహదారుల నిర్మాణం చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఆయన విమర్శించారు. అద్దంకి నియోజకవర్గానికి మరో 30 ఏళ్లు ఎటువంటి ఇబ్బందులూ లేని విధంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దంకి నియోజకవర్గ



పరిధిలోని 100కిపైగా గ్రామాల్లో అవసరమైన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని, 7 సబ్ స్టేషన్ల నిర్మాణం కూడా చేపడుతున్నామన్నారు. వైద్య పరమైన ఇబ్బందులను తొలగించడానికి నియోజకవర్గం మొత్తం 30 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.10 కోట్ల నిధులు కూడా మంజూరు చేశారని మంత్రి చెప్పారు. కూటమి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం సామాజిక పింఛన్లను పెంచడంతో పాటు వైసీపీ ప్రభుత్వం అర్ధంతరంగా నిలిపి వేసిన లక్షన్నర వితంతు పెన్షన్లను ఒకేసారి మంజూరు చేశామని ఆయన చెప్పారు. గ్రామాల్లో గ్రూపులు లేకుండా అందరూ కలసి ఉండాలని మంత్రి గొట్టిపాటి స్థానిక నేతలకు, కార్యకర్తలకు సూచించారు. అందరూ కలసి ఉంటేనే పార్టీ కూడా బలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుగణ రంగానికి పునర్వైభవం



● పశుగణ రంగమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం ● లింగ నిర్ధారిత వీర్యనాళికలతో పెయ్య దూడల ఉత్పత్తి పెంపు ● గుడ్లు, పాలు, మాంస ఉత్పత్తుల్లో దేశంలోనే ఏపీ అగ్రస్థానం దిశగా అడుగులు ● జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, పశుపోషకులకు భరోసా ● ఈ నెల 19 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శిబిరాల ఏర్పాటు ● నిడమానూరులో కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుగణ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడివుందని పలు చర్యలు చేపడుతోందని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ మరియు పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ శిబిరాల కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశు పాలకులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తోందని, ముఖ్యంగా మహిళల జీవనోపాధికి ఈ రంగం కీలకమని పేర్కొన్నారు. పశుపోషకులకు పూర్తి భరోసా కల్పించేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా ఏపీ పశు సంపదకు గుర్తింపు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు, పుంగనూరు ఆవులు, గోదావరి గేదెలు, నెల్లూరు, మాచెర్ల గొర్రెలు, ఆకేల్ కోళ్లకు దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108.19 లక్షల ఆవులు, గేదెలు, 231.49 లక్షల గొర్రెలు, మేకలు (దేశంలో రెండవ స్థానం), 1078.63 లక్షల కోళ్లు ఉండగా, సుమారు 25 లక్షల రైతు కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు. పశుగణ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1,67,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, ఇది 202425 ఆర్థిక సంవత్సరంలో జీవీఏలో 10.26 శాతంగా ఉన్నట్లు మంత్రి వివరించారు. పశుగణ ఉత్పత్తుల్లో రాష్ట్రం 2739 కోట్ల గుడ్ల ఉత్పత్తితో దేశంలో మొదటి స్థానం, 11.30 లక్షల మెట్రిక్ టన్నుల మాంస ఉత్పత్తితో నాలుగవ స్థానం, 139.40 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తితో ఏడవ స్థానంలో నిలిచిందని తెలిపారు.

గ్రామగ్రామాన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2025లో పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధి నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపు లక్ష్యంగా రాష్ట్రంలోని 13,257 గ్రామాలలో జన్మభూమి తరహాలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. ఈ శిబిరాల ద్వారా 10,48,980 పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు 5,36,387 మంది పశుపోషకులు లబ్ధి పొందారని చెప్పారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది జనవరి 19 నుంచి 31 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ శిబిరాలలో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలలో భాగంగా రూ.52 కోట్ల వ్యయంతో 1,29,800 మంది పశుపోషకులకు 23,302 మెట్రిక్ టన్నుల బలపాల పశుదాణాను 50 శాతం రాయితీపై పంపిణీ చేశామని, అలాగే రూ.28.32 కోట్లతో 4,111 టన్నుల పశుగ్రాస విత్తనాలు 75 శాతం రాయితీపై 1,22,833 మందికి అందించామని తెలిపారు. ఉన్నతపాడికారులతో మాట్లాడి పశుగ్రాసానికి కూడా ఈ క్రాప్ చేసే విధంగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.

గోకులాల పెంపు, పశు బీమా, లింగ నిర్ధారిత వీర్యనాళికలు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం 7090 శాతం రాయితీతో ఇప్పటి వరకు 58,440 గోకులాల పెడ్ల నిర్మించామని, 202627లో మరో 50,000 పెడ్ల నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. పశుపోషకులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు 85 శాతం రాయితీతో పశు బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. పెయ్య దూడల ఉత్పత్తి పెంపుకోసం 50 శాతం రాయితీతో లింగ నిర్ధారిత వీర్యనాళికలను రూ.150కే అందిస్తూ ఈ ఆర్థిక సంవత్సరానికి 10 లక్షల వినియోగ లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో వెల్లించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.




# స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు నోటీసులు జారీ

- ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు
- బీజేపీ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో కీలక పరిణామం
- కేటీఆర్ కేసుతో బీజేపీ పిటిషన్‌ను కూడా జత చేసిన ధర్మాసనం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 6కు వాయిదా



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం కోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీం ధర్మాసనం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో రాష్ట్ర బీజేపీ సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. గతంలో పెండింగ్‌లో ఉన్న కేసుతో బీజేపీ పిటిషన్‌ను కూడా జత చేసిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. మూడు నెలల్లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించినప్పటికీ.. ఆ ఆదేశాలను అమలు చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని చెప్పిన కామెంట్లనూ ఈ పిటిషన్‌లో పొందుపరిచారు. గత నవంబర్‌లోనే స్పీకర్‌కు సుప్రీం కోర్టు కంటెంప్ట్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బీజేపీ పిటిషన్‌ను జతచేసి మరోసారి నోటీసులు జారీ చేయడంతో ఈ కేసు మరింత హాట్ టాపిక్‌గా మారింది.

# పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై విచారణ వాయిదా

- ఫిబ్రవరి 20లోపు కాళేశ్వరంపై లిఖితపూర్వక సబ్మిషన్ ఇవ్వాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం




తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్?పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్?కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్?కు పిటిషనర్లు రిప్లై ఫైల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

# మేడారంలో ప్రత్యేక శిలాఫలకాలు

- ఆదివాసీల జీవన శైలి, సంస్కృతిని ప్రతిబింబించే గ్రానైట్ చెక్కుదల
- అధికారుల పేర్లతో పాటు గిరిజన కళా అంశాలు
- భక్తులకు గిరిజన వారసత్వాన్ని పరిచయం చేసే కొత్త ఆధ్యాత్మిక ఆకర్షణ



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మేడారంలో సమ్మక్క-సారలమ్మ ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో కనిపించే ఫ్రేమ్డ్ ప్లేట్లు లేదా ప్లాస్టిక్ బోర్డులలా కాకుండా, ఇక్కడ ఆదివాసీల జీవన విధానం, వారి సంస్కృతి ఉట్టిపడేలా అత్యంత ప్రత్యేకంగా వీటిని రూపొందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ శిలాఫలకాలను ప్రారంభించారు. ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల శైలిని ప్రతిబింబించేలా, రాయిని సహజంగా ఉంచి దానిపైనే వివరాలను చెక్కడం ఈ శిలాఫలకాల ప్రధాన ప్రత్యేకత.ఈ శిలాఫలకాల చుట్టూ గిరిజన మహిళల రూపరేఖలు కలిగిన శిల్పాలను, అలాగే వారి సంప్రదాయంలో కీలకమైన డప్పు వాయిద్య కళాకారుల ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఆదివాసీల జీవన విధానంలో కొమ్ముబూరలు, డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాలకు ఉన్న ప్రాముఖ్యతను ఈ శిల్పాలు చాటిచెబుతున్నాయి. కేవలం పనుల వివరాలకే పరిమితం కాకుండా, గుడి చరిత్రను, గిరిజన సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించేలా వీటిని తీర్చిదిద్దారు. అటవీ శాఖ అధికారులు, ఐఏఎస్ అధికారులు, దేవాదాయ శాఖకు సంబంధించిన ముఖ్య కార్యదర్శుల నుండి కింది స్థాయి అధికారుల వరకు, ఈ అభివృద్ధి పనుల్లో భాగస్వాములైన అందరి పేర్లు చిరకాలం నిలిచిపోయేలా గ్రానైట్ రాళ్లపై చెక్కించారు. మేడారానికి వచ్చే భక్తులకు గిరిజన సంస్కృతిని పరిచయం చేస్తూ, ఈ శిలాఫలకాలు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

## జన్వాడ భూముల కేసులో 213 మందికి నోటీసులు జారీ

**ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని**

**నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశం**




తెలంగాణ బ్యూరో్ప్రతినిది: సత్యం కంప్యూటర్ స్కామ్‌లో జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జన్వాడ ల్యాండ్ కేసులో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్?కు సంబంధించిన జన్వాడ భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్?లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.

# దావోస్ పర్యటనలో తెలుగు రాష్ట్రాల సీఎంలు

- 23 వరకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్
- 5 రోజుల పాటు జరుగనున్న సదస్సు
- దావోస్ సదస్సుకు 65 మంది దేశాధినేతలు, పలు కంపెనీల అధిపతులు
- దావోస్ సదస్సుకు హాజరుకానున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- పోటీ ప్రపంచంలో సహకారం, ఆవిష్కరణల ఆధారిత వృద్ధిపై చర్చ




తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా 65 మంది దేశాధినేతలు, పలు కంపెనీల అధిపతులు, వ్యాపారవేత్తలు, సీఈవోలు తరలివెళ్తున్నారు. 23 వరకు ఐదు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. 130 దేశాలకు చెందిన మూడు వేల మంది నేతలు పాల్గొంటారని భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఈ సమ్మిట్‌కు హాజరవుతారు. ప్రఖ్యాత కంపెనీలకు చెందిన 850 మంది అగ్రశ్రేణి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు, చైర్‌పర్సన్‌లు, వ్యవస్థాపకులు చర్చలలో పాల్గొంటారు. భారత్ నుంచి కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, పలు రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు హాజరవుతారు. పోటీ ప్రపంచంలో సహకారం, ఆవిష్కరణల ఆధారిత వృద్ధి, సమ్మిళిత అభివృద్ధిపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. దావోస్ సదస్సులో పాల్గొనేందుకు అర్ధరాత్రి బయల్దేరి వెళ్లారు ఏపీ సీఎం చంద్రబాబు. కాసేపట్లో ఆయన జ్యూరిచ్ చేరుకోనున్నారు.. ఆయన వెంట మంత్రులు లోకేష్, టీజీ భరత్, అధికారులు ఉన్నారు. ప్రపంచ ఆర్థిక వేదికపై పలువురు పారిశ్రామికవేత్తలను కలుస్తారు. భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. స్విట్జర్లాండ్, యూఏఈ సహా పలు దేశాల ప్రతినిధులతోనూ సమావేశం కానున్నారు. తొలుత జ్యూరిచ్‌లో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు సీఎం చంద్రబాబు. ఆ తర్వాత రోడ్డు మార్గాన దావోస్‌కు వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి, వివిధ శాఖల ప్రతినిధులతో చంద్రబాబు సమావేశమై చర్చిస్తారు. టాటాసన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తోనూ సమావేశమై చర్చిస్తారు. మొత్తంగా దావోస్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించనున్న చంద్రబాబు.. 36 కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వాల మధ్య జరిగే 3 సమావేశాలు, పారిశ్రామికవేత్తలతో 16 వన్ టు వన్ మీటింగ్‌లు, 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్లీనరీ సెషన్స్‌కు హాజరవుతారు.ఇక, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం దావోస్‌కు బయల్దేరి వెళ్లింది. తెలంగాణకు పలు రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించనుంది ఈ బృందం. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్‌ను దావోస్‌లో అధికారికంగా ప్రారంభిస్తారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు సంబంధించిన విధానాలను వివరించి పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణంపై చర్చించనున్నారు సీఎం రేవంత్ రెడ్డి. భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం, డ్రైపోర్ట్, బుల్లెట్ ట్రైన్ అంశాలను దావోస్ సదస్సులో ప్రస్తావిస్తారు. రేపు తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీ, ఏఐ హబ్‌లను ఆవిష్కరించనున్నారు.

# దేశంలో ఎక్కడా లేని పథకాలు ఇక్కడే

- ప్రజాపాలన ప్రభుత్వం మీ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది
- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మీరు ఆశీర్వదించిన ప్రజాపాలన ప్రభుత్వం మీ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా..గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో మదర్ థెరిస్సా పట్టణ సమాఖ్య మహిళలకి వడ్డీ లేని రుణాల చెక్కును మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. హైదరాబాద్ బయట మొదటిసారి మేడారం లోని సమ్మక్క సారలమ్మ ఆలయంలో కేబినెట్ సమావేశం జరిగింది.భూపాలపల్లి నియోజకవర్గంలో మూడు కోట్ల రూపాయలతో అటవీ ప్రాంతానికి ప్రొటెక్షన్ వాల్ కి శంకుస్థాపన చేసుకున్నాం. చాలా కాలంగా పక్కన ఉన్న అటవీ నుండి జంతువులు వచ్చి దాడి చేస్తున్నాయని కంపౌండ్ వాల్ కి శంకుస్థాపన చేసుకున్నాం. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టీసీ లో ఉచితంగా వెళ్తున్నారు. ప్రభుత్వం సంక్రాంతి సారే గా మహిళలకు చీరలు పెట్టాలనుకున్నాం.. ఇవి సూరత్ నుండి తెచ్చే చీరలు కాదు.. ఇక్కడే నాణ్యమైన చీరలు తయారయ్యాయి. మెప్మా ద్వారా 18 సంవత్సరాల పైన ఉన్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నాం. ఐకేపీ ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళలకు వడ్డీలేని రుణాలు వచ్చేవి. గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం వడ్డీ కట్టలేదు. మీ ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వం మహిళా సంఘాల వడ్డీలు ప్రభుత్వమే చెల్లిస్తుంది. అర్హత కలిగిన వారికి ప్రతి నియోజకవర్గంలో మొదటి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగింది. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదు.. ఇప్పుడు రేషన్ కార్డులు ఇస్తున్నాం.. ఇంకా ఎవరికి అర్హత ఉన్న రేషన్ కార్డులు ఇస్తాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ప్రభుత్వం మహిళలను బస్సు యజమానులను ,సోలార్ పవర్ ప్లాంట్ లు ,ఇందిరమ్మ క్యాంటీన్ లు ,జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తుంది. 2012 తరువాత ఆర్టీసీలో ఒక్క ఉద్యోగం నియమించలేదు ఇప్పుడు 3000 ఉద్యోగాలు భర్తీ చేస్తుంది. బస్ స్టేషన్ ల అభివృద్ధి ,బస్ డిపోల నిర్మాణం , నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి తీసుకొస్తున్నాం. తెలంగాణ కొట్లాడింది నీళ్లు నిధులు నియామకాలు కోసం ప్రజా పాలన ప్రభుత్వం లో గ్రూప్-1,2,3,4 ఉద్యోగాలు రవాణా శాఖ ఆర్టీసీ హెల్త్ పోలీసు ఇంజనీరింగ్ విభాగాలు ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వాన్ని నిండు మనసు తో ఆశీర్వదించండి. అక్కా చెల్లెల్లు అందరూ సమ్మక్క సారలమ్మ దర్శనం పోయినప్పుడు చూడండి గతంలో ఎలా ఉంది ..ఇప్పుడు ఎలా ఉంది. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది. యాదవ ,పద్మశాలి ,మున్నూరు కాపు ,విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ లు అడుగుతున్నారు.. దేశంలోనే ఎక్కడ లేని విధంగా కుల సర్వే నిర్వహించాం బడుగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుంది అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

**రేగొండలో రూ.75 లక్షల వ్యయంతో నూతన బస్ స్టేషన్‌కు శంకుస్థాపన**

జయశంకర్? జిల్లా రేగొండ మండల కేంద్రంలో రూ.75లక్షల వ్యయంతో నూతన బస్? స్టేషన్?కు మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ప్రజలందరికీ సౌకర్యంగా ఉండే విధంగా రేగొండ చౌరస్తాలో నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. రేగొండ నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి 75 లక్షలు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకుని బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుంది. సమ్మక్క సారలమ్మ జాతర కు పోవడానికి హుజురాబాద్ , హుస్నాబాద్, కరీంనగర్ వాళ్ళు ఇదే దారి గుండా పోవాల్సి ఉంటుంది. ఇక్కడ నుండి మేడారం వెళ్ళే వారికి ప్రయాణ సౌకర్యాలు కలిగేలా రెండు మూడు రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి. గత ప్రభుత్వం లో ఆర్టీసీ నిర్వీర్యం అయిన పరిస్థితి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు, 341 బస్ స్టేషన్ లు ,10 వేల బస్సులు ,40 వేల మంది ఉద్యోగులు ,35 లక్షల కిలోమీటర్ల మేర,రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులను పేద ప్రజలకు ఒక లైఫ్ లైన్ గా తరలిస్తుంది దేశ వ్యాప్తంగా రైల్వే లైఫ్ లైన్ ఐతే తెలంగాణ ఆర్టీసీ అభివృద్ధి చెందుతూ ఏసీ బస్సులు ,స్లీపర్? బస్సుల వరకు వచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి మూలాన ఆర్టీసీ బస్సు చేరాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష. ఆర్టీసీ బస్సుల్లో ప్రమాదాల శాతం 0.07 శాతం గా ఉంది. వికారాబాద్ లో కంకర లారీ వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. 2012 తర్వాత ఉద్యోగ నియామకాలు లేవు ,కొత్త బస్సులు లేవు..3 వేల బస్సులు కొన్నాం.. 3 వేల ఉద్యోగాలు ఇస్తున్నాం. ప్రజల అవసరాల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 150 కోట్లతో బస్ స్టేషన్ల అభివృద్ధి ,బస్ డిపో ల అభివృద్ధి చేసుకుంటున్నాం. కాళేశ్వరం వద్ద పెద్ద బస్ స్టేషన్ కడుతున్నాం.. పెద్దపల్లి ,ములుగు జిల్లా లోని ఏటూరునాగరంలో కొత్త బస్ డిపోలు నిర్మిస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. మీ ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వం మీకు అన్ని రకాల అభివృద్ధి చర్యలు తీసుకుంటుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న పథకాలు కొనసాగిస్తుంది.. ఒకటో తేదీ జీతాలు అందిస్తుంది. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి అని మంత్రి పొన్నం తెలియజేశారు.

# మేడారంలో సీఎం పర్యటన విజయవంతం

- కేబినెట్ సమావేశాన్ని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక ఘట్టం ముగిసింది
- రేపు నిర్వహించే మండే మెలిగే పండుగ నుంచి నిండు పండగ వరకు ఇదే రకంగా విజయవంతం చేయాలి : మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మేడారంలో సీఎం పర్యటన, కేబినెట్ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ, సీతక్క కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం మేడారంలోని హరిత హోటల్లో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడారు. సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. గద్దెల ప్రాంగణ ప్రారంభంతో ఒక కట్ట ముగిసింది. ఈ బుధవారం నాడు మండే మెలిగే పండుగ ఉంది. మండే మెలిగే పండుగ నుంచి నిండు పండగ వరకు ఇదే రకంగా విజయవంతం చేయాలి. తల్లుల కీర్తిని ప్రపంచానికి చాటేలా కవరేజ్ చేసిన మీడియా సోదరులందరికీ ధన్యవాదాలు. మేడారంలో క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి విజయవంతం చేసిన అధికారులందరికీ అభినందనలు. హైదరాబాదులో జరిగే క్యాబినెట్ సమావేశాన్ని అడవిలోకి తీసుకొచ్చి ఏర్పాట్లు చేశాము. కేవలం క్యాబినెట్ సమావేశమే కాదు రాత్రి సీఎం కుటుంబం, మంత్రుల కుటుంబాలు ఇక్కడ బసచేశాయి. రెండు రోజులపాటు ఇక్కడ యావత్ క్యాబినెట్ ఉండడం, క్యాబినెట్ సమావేశాన్ని ఇక్కడే ఏర్పాటు చేసి పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రకటించడం ములుగుకు గర్వకారణం. క్యాబినెట్ సమావేశాన్ని సక్సెస్ చేసిన అధికార యంత్రంగా అందరికీ అభినందనలు. అటెండర్ నుంచి చీఫ్ సెక్రటరీ వరకు, హోంగార్డుల నుండి డీజెపి వరకు.. కష్టపడి పనిచేసి క్యాబినెట్ సమావేశాన్ని, సీఎం పర్యటనను విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. నిన్న క్యాబినెట్ సమావేశం, నేడు గద్దెల ప్రాంగణ ప్రారంభోత్సవం, సీఎం మంత్రుల దర్శనాల సందర్భంగా ఎక్కడ ఎలాంటి చిన్న లోపల లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు. స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలందరికీ కృతజ్ఞతలు. సమ్మక్క సారలమ్మ కీర్తి స్ఫూర్తి నీ నింపుకొని మహిళలు ఎన్నో విజయాలు సాధించేందుకు...సీఎంతో పాటుగా పెద్ద ఎత్తున మహిళలకు దర్శనాలు. చేయించామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# అడుగడుగున బీసీలకు అన్యాయమే

- 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అటకెక్కింది
- మున్సిపల్ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి
- బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం చెప్పాలి
- బీసీల దళపతి ఆర్.కృష్ణన్న నేతృత్వంలో తిరుగుబాటు చేస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాజకీయ పార్టీలు బీసీల హక్కులను కాలరాస్తున్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారని తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇక ఎన్నికలు నిర్వహించనని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, నేడు మాట తప్పి బీసీలను మరో మారు మోసం చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం తాన అంటే బీసీల కోసం ప్రశ్నించి నిలదీయాల్సిన ప్రతిపక్షాలు తందాన అంటున్నాయని, బిసిల తరుపున మాట్లాడే బాధ్యతను విస్మరించ యాని, మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే బిజెపి, బిఆరఎస్ లు మున్సిపల్ ఎన్నికలకు తాము కూడా సిద్ధమంటూ ప్రకటించడం చాలా సిగ్గుచేటు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిందని, ఇందులో బీసీలకు తీవ్రనీ అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. మొత్తం 121 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు గాను బీసీలకు కేవలం 38 స్థానాలే కేటాయించారనీ, 42 శాతం కేటాయిస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వం ఇప్పుడు 31% కేటాయించిందన్నారు, ఒకవేళ 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే బీసీలకు 52 మున్సిపల్ చైర్మన్ స్థానాలు దక్కివని, ఇలా కేటాయించకపోవడంతో 14 మున్సిపల్ చైర్మన్ స్థానాలు బీసీలు కోల్పోయారని, అదేవిధంగా మొన్న కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారం బీసీలకు 56% కేటాయిస్తే 68 మున్సిపల్ చైర్మన్ స్థానాలు బీసీలకు దక్కివి అని, ఇలా కేటాయించకపోవడం మూలంగా 30 మున్సిపల్ చైర్మన్ స్థానాలు బీసీలు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. మొత్తం 10 కార్పొరేషన్ల కు గాను బీసీలకు కేవలం 3 మేయర్ స్థానాలను అంటే 30% మాత్రమే బీసీలకు రిజర్వు చేశారని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులనే గెలిపించుకుంటామని, బీసీ వ్యతిరేకులకు గుణపాఠం చెప్పడం ఖాయమని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు.

# రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లకు వేలం

- తొర్రూర్, బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడాల్లోని 137 ప్లాట్లు
- మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ
- ఫిబ్రవరి 7-8 తేదీల్లో బహిరంగ వేలం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న 137 ఓపెన్ ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా తొర్రూర్ , కుర్మల్ గుడ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్ పల్లి ప్రాంతాల్లో ఇప్పటికే అభివృద్ధి చెంది మౌలిక వసతులతో ఉన్న ప్లాట్లకు ఫిబ్రవరి 7, 8 తేదీల్లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. ఆయా ప్రాంతాలను బట్టి బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరల్లోనే చదరపు గజానికి రూ. 20 వేల నుంచి 30 వేల వరకు అప్ సెట్ ప్రైస్ తో ఈ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.తమ ఆకాంక్షలు, అభిరుచులకు అనుగుణంగా సొంత స్థలంలో ఇంటిని నిర్మించుకోవాలనుకుంటున్న వారికి ఈ ప్లాట్లు చాలా అనుకూలంగా ఉంటాయని ఎం.డి శ్రీ వి. పి. గౌతం తెలిపారు. మంచి కనెక్టివిటీతో ఎటువంటి వివాదాలు లేని క్లియర్ టైటిల్, ప్రభుత్వ యంత్రాంగమే ఈ లేవుట్లను అభివృద్ధి చేయడం, కొనుగోలు చేసిన వెంటనే భవన నిర్మాణాలను చేపట్టేందుకు వీలుగా ఉన్న ఈ ప్లాట్లకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ ప్రాంతాల్లోని ప్లాట్ల కొనుగోలుకు గతంలో పెద్ద ఎత్తున స్పందన రావడంతో మరోసారి ప్లాట్లను వేలం ద్వారా విక్రయిస్తున్నామని ఆయన తెలిపారు.వీటి కొనుగోలుపై ఆసక్తి ఉన్నవారు నిర్ణీత ధరావతును మీ-సేవా కేంద్రాల్లో ఆన్ లైన్ /యుపి ఐ ద్వారా చెల్లించవచ్చని, అలాగే డిడి ద్వారా కూడా చెల్లించవచ్చన్నారు.ఓఆర్ఆర్-ఆదిభట్ల, ఐటి క్యారిడార్ కు సమీపంలోని తొర్రూర్ లే అవుట్ లోని ప్లాట్లకు ఫిబ్రవరి 7, 8 వ తేదీ న, ఓఆర్ ఆర్ సమీపంలోని బహదూర్ పల్లి, శంషాబాద్ ఎయిర్ పోర్టు కు దగ్గర్లో ఉన్న కుర్మల్ గుడ ప్రాంతాల్లోని ప్లాట్లకు ఫిబ్రవరి 8 వ తేదీ మధ్యాహ్నం బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు .... వెబ్ సైట్ లో చూడవచ్చని వివరించారు. ఫోన్ నెంబర్లు 8121022230 (తొర్రూర్), 8347472106 (బహదూర్ పల్లి),7993455802 (కుర్మల్ గుడ)లలో సంప్రదించవచ్చు.

**అందుబాటులోని ప్లాట్లు**

తొర్రూర్ 105 ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నారు. చదరపు గజానికి కనీస ధర (అప్ సెట్ ప్రైస్) రూ. 25 వేలు కాగా ఇవి 200-500 చదరపు గజాల విస్తీర్ణం లో ఉన్నాయి.బహదూర్ పల్లి 12 ప్లాట్లు ఉన్నాయి. 200-1000 చ.గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ లేవుట్ లోని కార్నల్ ప్లాట్ కు చదరపు గజానికి కనీస ధర రూ.30 వేలుగాను, ఇతర ప్లాట్లకు రూ. 27 వేలుగాను నిర్ధారించారు.

కుర్మల్ గుడ 20 ప్లాట్లు 200-300 చ.గజాల విస్తీర్ణంలో ఉండగా చదరపు గజానికి రూ.20 వేలు కనీస ధరగా నిర్ధారించి బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నారు.

**దరఖాస్తుకు తేఖరు తేదీలు**

తొర్రూర్ ప్రాంతంలోని ప్లాట్ల కొనుగోలుకు ఆసక్తి చూపే వారు రూ. 2 లక్షల ధరావతుతో ఫిబ్రవరి 6 తేదీ లోగా, బహదూర్ పల్లిలోని ప్లాట్లకు రూ. 3 లక్షలు, కుర్మల్ గుడ లోని ప్లాట్లకు రూ.2 లక్షల ధరావతుతో ఫిబ్రవరి 7 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## యూపీఐ చెల్లింపుల స్వర?యుగం!

అమెరికా రాజకీయాలు మరోసారి అత్యంత క్లిష్ట దశకు చేరుకున్నాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పదవి నుంచి తొలగించేందుకు వీలుగా డెమొక్రాటిక్ పార్టీ ఎంపీలు 'అభిశంసన' ప్రక్రియను ముమ్మరం చేస్తున్నారు. రాబోయే మధ్యంతర ఎన్నికల లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రతిపక్షాలు భావిస్తుండగా, దీనివల్ల దేశంలో రాజకీయ అస్థిరత ఏర్పడుతుందనే భయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరచడం, రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం వంటి ఆరోపణలే ఈ తాజా సంక్షోభానికి ప్రధాన కారణంగా మారాయి.గతంలో కూడా ట్రంప్ తన అధ్యక్ష పదవీ కాలంలో రెండుసార్లు అభిశంసన ఎదుర్కొన్న ఏకైక అధ్యక్షుడిగా చరిత్రలో నిలిచారు. మొదటిసారి ఉక్రెయిన్ విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేసినందుకు, రెండోసారి 2021లో క్యాపిటల్ హిల్ దాడులను ప్రోత్సహించినందుకు ఆయనపై తీర్మానాలు వచ్చాయి. రెండుసార్లు ఆయన సెనేట్ ద్వారా రక్షించబడినప్పటికీ, ఇప్పుడు మళ్ళీ అదే తరహాలో ఆరోపణలు రావడం అమెరికా చరిత్రలో ఒక అసాధారణమైన పరిణామం. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి మరింత పకడ్బందీగా అభిశంసన పత్రాలను సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ట్రంప్ తీసుకుంటున్న విదేశాంగ మరియు ఆర్థిక నిర్ణయాల వల్ల అమెరికా తన ప్రపంచ నాయకత్వాన్ని కోల్పోతోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నాటో మిత్రదేశాల నుంచి దూరం జరగడం, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల నుంచి తప్పుకోవడం వంటి చర్యలు అమెరికా ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై తగ్గిస్తున్నాయి. దీనివల్ల రష్యా, చైనా వంటి దేశాలకు అంతర్జాతీయంగా ప్రాబల్యం పెరిగే అవకాశం ఏర్పడింది. అమెరికా వంటి అగ్రరాజ్యంలో ఇలాంటి రాజకీయ గందరగోళం నెలకొనడం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది, ఇది పెట్టుబడిదారులలో ఆందోళన కలిగిస్తోంది.దేశీయంగా చూస్తే, ట్రంప్ అనుసరిస్తున్న కఠినమైన సుంకాల విధానం వల్ల అమెరికాలోనే వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనివల్ల అమెరికా ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయంగా కూడా దేశం రెండు వర్గాలుగా చీలిపోయింది, ఇది సామాజిక ఐక్యతను దెబ్బతీస్తోంది. ప్రజాస్వామ్య విలువలు మరియు చట్ట సభలపై గౌరవం తగ్గడం వల్ల అమెరికా అంతర్గతంగా బలహీనపడుతోంది. ఈ అభిశంసన తీర్మానం చివరికి ఏ మలుపు తిరిగినప్పటికీ, అమెరికా తన పూర్వవైభవాన్ని మరియు మిత్రదేశాల నమ్మకాన్ని తిరిగి పొందడం ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా కష్టమనిపిస్తోంది.

ట్రంప్ అభిశంసన దిశగా డెమొక్రాట్లు అడుగులు వేయడానికి ప్రధాన కారణం కేవలం రాజకీయ విభేదాలు మాత్రమే కాదు, ఆయన తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అమెరికా అగ్రరాజ్య హోదాను కోల్పోతోందన్న భయం. ముఖ్యంగా 'అమెరికా ఫస్ట్ అనే నినాదంతో ఆయన అనుసరిస్తున్న ఒంటరి పోకడలు అంతర్జాతీయ దౌత్య సంబంధాలను దెబ్బతీస్తున్నాయి. ఐరోపా మిత్రదేశాలతో సత్సంబంధాలు దెబ్బతినడం, జపాన్ మరియు దక్షిణ కొరియాతో రక్షణ ఒప్పందాల విషయంలో మొండిగా వ్యవహరించడం వల్ల అమెరికా తన పాత మిత్రులను కోల్పోతోంది. దీనివల్ల ప్రపంచ రాజకీయాల్లో ఒక రకమైన శూన్యం ఏర్పడి, ఆ స్థానాన్ని చైనా మరియు రష్యా భర్తీ చేసే అవకాశం మెండుగా ఉంది.

అంతేకాకుండా, అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థలైన న్యాయవ్యవస్థ మరియు నిఘా సంస్థలపై ట్రంప్ చేస్తున్న నిరంతర దాడులు దేశ ప్రతిష్ఠను దిగజార్చుతున్నాయి. ఒక అగ్రరాజ్యానికి ఉండాల్సిన గంభీరతను వదిలి, సామాజిక మాధ్యమాల వేదికగా ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలకు దిగడం అమెరికా అధ్యక్ష పదవి గౌరవాన్ని తగ్గిస్తోందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంతర్గత కలహాల వల్ల అమెరికా తన దృష్టిని అంతర్జాతీయ సమస్యల నుండి మళ్ళించి, కేవలం స్వదేశీ రాజకీయ రొచ్చులోనే మునిగిపోతోంది. ఇది అమెరికాను ప్రపంచానికి ఒక నమ్మదగ్గ భాగస్వామిగా కాకుండా, ఒక అనిశ్చిత దేశంగా మారుస్తోంది.

ఆర్థికంగా కూడా ట్రంప్ తీసుకున్న కఠిన నిర్ణయాలు అమెరికాకు శాపంగా మారుతున్నాయి. మెక్సికో మరియు కెనడా వంటి పొరుగు దేశాలతో వాణిజ్య యుద్ధానికి దిగడం వల్ల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరగడమే కాకుండా, అమెరికా మార్కెట్లలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ పరిస్థితులు దేశీయంగా సామాన్యుడిలో అసహనాన్ని పెంచుతున్నాయి. ఒకవేళ ఈ అభిశంసన తీర్మానం సెనేట్‌లో వీగిపోయినా, రాబోయే ఎన్నికల్లో అమెరికా ప్రజలు తమ తీర్పు ద్వారా ఈ రాజకీయ అనిశ్చితికి ముగింపు పలకాలని చూస్తున్నారు. అమెరికా తన పాత వైభవాన్ని తిరిగి పొందాలంటే, విభజన రాజకీయాల నుండి బయటపడి ప్రపంచంతో మళ్ళీ కలిసి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ట్రంప్ విధానాల వల్ల భారతదేశంలోని వినియోగదారులపై పరోక్షంగా భారీ భారం పడే అవకాశం ఉంది. అమెరికా తన రక్షణ మరియు వాణిజ్య ప్రయోజనాల కోసం ఇతర దేశాలపై ఆంక్షలు విధిస్తే, అది అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలకు దారితీస్తుంది. భారత్ తన అవసరాల కోసం అత్యధికంగా దిగుమతులపైనే ఆధారపడుతుంది కాబట్టి, చమురు ధరలు పెరిగితే దేశీయంగా రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇది మధ్యతరగతి మరియు పేద కుటుంబాల బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది.

మరోవైపు, భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా అమెరికాలోని రాజకీయ పరిణామాలకు అనుగుణంగా తీవ్రమైన ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అమెరికాలో ట్రంప్ అభిశంసన లేదా ఇతర రాజకీయ అనిశ్చితి తలెత్తిన ప్రతిసారీ, విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ల నుండి తమ నిధులను వెనక్కి తీసుకునే ప్రమాదం ఉంది. దీనివల్ల దేశీయంగా ఉన్న మదుపరుల సంపద ఆవిరవడమే కాకుండా, రూపాయి విలువ మరింత పడిపోయే అవకాశం ఉంది. రూపాయి బలహీనపడితే మనం దిగుమతి చేసుకునే ఎలక్ట్రానిక్ వస్తువులు, యంత్ర పరికరాలు మరియు ఇతర ముడి పదార్థాల ధరలు పెరిగిపోతాయి.

అంతేకాకుండా, అమెరికా తన గ్లోబల్ నాయకత్వాన్ని విస్మరించడం వల్ల భౌగోళిక రాజకీయాల్లో అనిశ్చితి ఏర్పడుతుంది. భారత్ తన సరిహద్దు భద్రత కోసం మరియు రక్షణ అవసరాల కోసం అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ఏ మలుపు తిరుగుతాయోనన్న ఆందోళన రక్షణ శాఖలో ఉంది. ఒకవైపు చైనా తన ప్రాబల్యాన్ని పెంచుకుంటున్న తరుణంలో, అమెరికా అంతర్గత గొడవల్లో మునిగిపోవడం భారత్‌కు వ్యూహాత్మకంగా నష్టమే. ఈ విధంగా ట్రంప్ తీసుకోబోయే ప్రతి నిర్ణయం వాషింగ్టన్ నుండి ఢిల్లీ వరకు, అక్కడి నుండి గల్లీ వరకు ప్రతి ఒక్కరి జీవితంపై ఏదో ఒక రకమైన ప్రభావం చూపడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రపంచ దేశాల దృష్టిలో అమెరికా ఇప్పుడు ఒక "అస్థిరమైన మిత్రుడిలా" కనిపిస్తోంది. గతంలో అంతర్జాతీయ సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిగా ఉన్న అమెరికా, నేడు తన సొంత రాజకీయ గొడవల్లోనే మునిగిపోవడాన్ని చూసి ఐరోపా మరియు ఆసియాలోని మిత్రదేశాలు విస్మయానికి గురవుతున్నాయి. ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అని చెప్పుకునే దేశంలోనే అధ్యక్షుడిపై పదేపదే అభిశంసనలు రావడం, వ్యవస్థల మధ్య ఘర్షణలు తలెత్తడం వల్ల అమెరికా చెప్పే ప్రజాస్వామ్య పాఠాలపై ప్రపంచ దేశాలకు నమ్మకం సడలుతోంది. దీనివల్ల అమెరికా దౌత్యపరమైన బలం గణనీయంగా తగ్గుతోంది.

అమెరికాలో నెలకొన్న ఈ బలహీనత ఇతర దేశాలకు, ముఖ్యంగా చైనా మరియు రష్యా వంటి ప్రత్యర్థులకు వరంగా మారుతోంది. అమెరికా తన అంతర్గత సమస్యలపై దృష్టి పెట్టిన సమయంలో, చైనా తన ఆర్థిక మరియు సైనిక ప్రాబల్యాన్ని ఆసియా మరియు ఆఫ్రికా ఖండాల్లో వేగంగా విస్తరిస్తోంది. అంతర్జాతీయ వేదికలపై అమెరికా వదిలివేస్తున్న ఖాళీని భర్తీ చేయడానికి చైనా సిద్ధంగా ఉంది. దీనివల్ల ప్రపంచం మళ్ళీ బహుధ్రువ వ్యవస్థ వైపు మళ్లుతోంది, అంటే ఇకపై ప్రపంచం ఒక్క అమెరికా నిర్ణయాల మీద మాత్రమే ఆధారపడాల్సిన అవసరం లేదనే సంకేతం వెళుతోంది.

అంతేకాకుండా, అమెరికా విధించే వాణిజ్య సుంకాల భయం వల్ల ఇతర దేశాలు తమ మధ్యే కొత్త కూటములను ఏర్పరచుకుంటున్నాయి. ఉదాహరణకు, యూరోపియన్ యూనియన్ మరియు ఆగ్నేయాసియా దేశాలు అమెరికాను కాదని ఒకరితో ఒకరు నేరుగా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. ఇది అమెరికా డాలర్ ఆధిపత్యానికి కూడా ముప్పు తెచ్చే అవకాశం ఉంది. ఒకవైపు అమెరికా తన సొంత లాభం కోసం చూస్తుంటే, మరోవైపు భారత్ వంటి దేశాలు "గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాల) గొంతుకగా మారి ప్రపంచ వేదికపై తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నాయి. అమెరికా నష్టపోతున్న ప్రతిసారీ, ఇతర శక్తివంతమైన దేశాలు తమ ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి ఇదొక అవకాశంగా భావిస్తున్నాయి.

అమెరికా రాజకీయాల్లో డొనాల్డ్ ట్రంప్ చుట్టూ తిరుగుతున్న ఈ అభిశంసన వివాదాలు కేవలం ఒక దేశానికి పరిమితమైన సమస్య కాదు; ఇది ప్రపంచ రాజకీయాల్లో అమెరికా పోషిస్తున్న 'పెద్దన్న' పాత్రను ప్రశ్నార్థకం చేస్తోంది. ఒకవైపు అంతర్గత విభేదాలు, వ్యవస్థల మధ్య ఘర్షణలతో అగ్రరాజ్యం బలహీనపడుతుంటే, మరోవైపు చైనా, రష్యా వంటి దేశాలు ఆ ఖాళీని భర్తీ చేస్తూ తమ ఆధిపత్యాన్ని విస్తరించుకుంటున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న కఠిన సుంకాలు మరియు ఒంటరి పోకడల వల్ల అమెరికా తన నమ్మకమైన మిత్రులను కోల్పోవడమే కాకుండా, అంతర్జాతీయంగా తన విశ్వసనీయతను కూడా పణంగా పెడుతోంది. చివరికి ఈ అభిశంసన ప్రక్రియ ఏ మలుపు తిరిగినా, అమెరికా ప్రజాస్వామ్యంలో ఏర్పడిన ఈ లోతైన చీలికలు ఆ దేశ భవిష్యత్తుపై మరియు ప్రపంచ శాంతిపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపడం ఖాయం.

# భారత 'ఆర్థిక ముఖచిత్రం' మారనుందా?

- ప్రపంచ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించే 'ప్రపంచ ఆర్థిక వేదిక
- ఘనంగా ఆరంభమైన 56వ వార్షిక సదస్సు
- ఈ వేదిక నుంచే 'గ్లోబల్ హబ్బగా తన శక్తిని చాటబోతున్న భారతావని
- పర్యావరణాన్ని రక్షించే దిశగా కొత్త సాంకేతికతలను పంచుకోనున్న దేశాలు
- ఐదు రోజుల పాటు దావోస్‌లో మకాం చేస్తున్న 1000 మందికి పైగా దిగ్గజ సంస్థల సీఈఓలు



**తేజస్విని**
**హైదరాబాద్**

మంచు దుప్పటి కప్పుకున్న ఆల్ప్స్ పర్వత శ్రేణుల నడుమ, ప్రపంచ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించే 'ప్రపంచ ఆర్థిక వేదిక'56వ వార్షిక సదస్సు నిన్న (సోమవారం) అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యింది. నిన్నటి నుండి 23 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో భారతదేశం 'గ్లోబల్ హబ్బగా తన శక్తిని చాటబోతోంది. 'సంభాషణా స్ఫూర్తి' అనే నినాదంతో ప్రారంభం కాబోతున్న ఈ భేటీపై ప్రపంచం మొత్తం ఆశలు పెట్టుకుంది.

**అగ్రరాజ్యాల మేధోమథనం – అంతర్జాతీయ భాగస్వామ్యం :** ఈ ఏడాది సదస్సుకు 120కి పైగా దేశాల నుండి ప్రతినిధులు వచ్చారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, చైనా మరియు సౌదీ అరేబియా వంటి అగ్రగామి దేశాల ఆర్థిక మంత్రులు మరియు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్లు హాజరవుతున్నారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరియు ఇంధన సంక్షోభం వంటి కీలక అంశాలపై ఇక్కడ చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధించేందుకు ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి రావాలని ఈ వేదిక పిలుపునివ్వబోతోంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 1,000 మందికి పైగా దిగ్గజ సంస్థల సీఈఓలు ఈ ఐదు రోజులు దావోస్‌లో మకాం వేయనున్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా రాబోయే విప్లవాత్మక మార్పులు మరియు దానివల్ల కలిగే ఉపాధి సవాళ్లపై లోతైన చర్చలు జరగనున్నాయి. పారిశ్రామిక ఉద్గారాలను తగ్గించి, పర్యావరణాన్ని రక్షించే దిశగా కొత్త సాంకేతికతలను పంచుకోవడానికి ఈ వేదిక వేదిక కానుంది.

అభివృద్ధి చెందిన దేశాలతో పాటు, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుకను కూడా ఈసారి బలంగా వినిపించబోతున్నారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆర్థిక అవసరాలు మరియు వనరుల పంపిణీపై ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అవసరమైన సమష్టి వ్యూహాలను రూపొందించడం ఈ సదస్సు యొక్క ప్రధాన లక్ష్యం.

**భారతదేశం:** భారతదేశం ఈసారి దావోస్‌లో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, కె. రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో ఒక పటిష్టమైన బృందాన్ని రంగంలోకి దించింది. సుమారు ?25 లక్షల కోట్ల మేర పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా భారత్ తన ప్రణాళికలను సిద్ధం చేసింది. ముఖ్యంగా సెమీకండక్టర్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ మరియు డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాల్లో భారత్ తనకున్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి వివరించబోతోంది.హిందూ మరియు బీబీసీ నివేదికల ప్రకారం, ప్రపంచ దేశాల పెట్టుబడిదారులకు భారత్ ఇప్పుడు అత్యంత సురక్షితమైన మరియు లాభదాయకమైన ప్రాంతంగా కనిపిస్తోంది. "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమం ద్వారా తయారీ రంగంలో భారత్ సాధించిన ప్రగతిని చూపిస్తూ, ఆపిల్, టెస్లా మరియు సామ్సంగ్ వంటి సంస్థల ప్రతినిధులతో భారత బృందం కీలక చర్చలు జరపనుంది. ఇది దేశీయంగా లక్షలాది ఉద్యోగాల సృష్టికి బాటలు వేయనుంది. దేశీయ పారిశ్రామిక దిగ్గజాలైన రిలయన్స్, టాటా గ్రూప్, అదానీ మరియు బజాజ్ గ్రూప్ ప్రతినిధులు కూడా ఈ సదస్సులో చురుగ్గా పాల్గొంటున్నారు. వీరు అంతర్జాతీయ సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను కుదుర్చుకోబోతున్నారు. భారత్ కేవలం ఒక మార్కెట్ మాత్రమే కాదని, ప్రపంచానికి అవసరమైన ఉత్పత్తులను అందించే ఒక శక్తివంతమైన 'ప్రొడక్షన్ హబ్బ అని ఈ వేదికపై నిరూపించబోతున్నారు.

**భారత్‌పై ప్రపంచ దేశాల చూపు:** దావోస్ సదస్సులో ఈ ఏడాది మరో ముఖ్యమైన అంశం 'రీ-గ్లోబలైజేషన్ణ. గతంలో కేవలం ఖర్చు తక్కువగా ఉన్న దేశాల్లోనే పరిశ్రమలు పెట్టే కంపెనీలు, ఇప్పుడు భారత్ వంటి 'నమ్మకమైన' దేశాల వైపు మొగ్గు చూపుతున్నాయి. అమెరికా, బ్రిటన్ మరియు జర్మనీ వంటి దేశాలకు చెందిన దిగ్గజ సంస్థలు భారత్‌లో తమ కార్యాలయాలను విస్తరించేందుకు సిద్ధమవుతున్నాయి. నేటి నుండి ప్రారంభం కాబోయే చర్చలలో రక్షణ రంగం మరియు అంతరిక్ష పరిశోధనల్లో ప్రైవేట్ భాగస్వామ్యంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

జపాన్ మరియు దక్షిణ కొరియా దేశాలు భారతదేశంలో భారీ ఎత్తున 'హై-టెక్ మ్యానుఫ్యాక్చరింగ్ణ యూనిట్లను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ మరియు బ్యాటరీ స్టోరేజ్ టెక్నాలజీలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర భారతీయ రాష్ట్రాలకు భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటం తగ్గుతుంది.దావోస్‌లో ఏర్పాటు చేసిన 'ఇండియా లాంజ్ణ వద్ద నేడు సుమారు 50కి పైగా ద్వైపాక్షిక సమావేశాలు జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వెంచర్ క్యాపిటలిస్టులు భారతీయ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ సాంకేతికత మరియు విద్యా సాంకేతికత రంగాలలో కొత్త ఆవిష్కరణలకు ఈ వేదిక వేదిక కానుంది.

**తెలుగు రాష్ట్రాల పెట్టుబడుల వేట: ఏపీ, తెలంగాణ సిద్ధం :** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు తమదైన శైలిలో పెట్టుబడులను ఆకర్షించేందుకు సిద్ధమయ్యాయి. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ సీఈఓలతో ముఖాముఖి సమావేశం కానున్నారు. విశాఖపట్నం, అమరావతి మరియు అనంతపురం వంటి ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ఆయన ఒప్పందాలు కుదుర్చుకోబోతున్నారు. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ మరియు పోర్ట్ ఆధారిత పరిశ్రమలపై ఏపీ ఫోకస్ పెట్టింది.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి 'ఏఐ సిటీ'గా మార్చే లక్ష్యంతో దావోస్ చేరుకుంది. గూగుల్, మైక్రోసాఫ్ట్ మరియు ఇన్ఫోసిస్ వంటి టెక్ దిగ్గజాలతో చర్చలు జరిపి, తెలంగాణలో డేటా సెంటర్లు మరియు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నాలు చేయబోతున్నారు. లైఫ్ సైన్సెస్ మరియు ఫార్మా రంగాల్లో మరిన్ని విదేశీ పెట్టుబడుల సాధనే తెలంగాణ ప్రధాన అజెండా.రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న పోటీ భారత ఆర్థిక వ్యవస్థకు ఊతాన్నిస్తోంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ఉత్తమ పారిశ్రామిక విధానాలు మరియు సులభ తర వాణిజ్యం వంటి అంశాలను ఈ ముఖ్యమంత్రులు ప్రపంచ వేదికపై ప్రదర్శిం చబోతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి 'బ్లూ ఎకానమీ' (సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ)పై ప్రత్యేక దృష్టి సారించింది. ఏపీకి ఉన్న సుదీర్ఘ తీరప్రాంతాన్ని వినియోగించుకుని, అంతర్జాతీయ రవాణా మరియు లాజిస్టిక్స్ కంపెనీలను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు కీలక కంపెనీలతో భేటీ కానున్నారు. దీనికి తోడు, అమరావతిని ఒక 'గ్రీన్ సిటీ'గా నిర్మించడంలో నెదర్లాండ్స్ మరియు సింగపూర్ వంటి దేశాల సాంకేతిక సహకారాన్ని ఆయన కోరబోతున్నారు.

మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ 4.0' అనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఐటీ రంగానికి తోడుగా, సెమీకండక్టర్ల డిజైన్ మరియు టెస్టింగ్ సెంటర్లను హైదరాబాద్‌కు తీసుకురావడమే రేవంత్ రెడ్డి బృందం ప్రధాన లక్ష్యం. నేడు జరగబోయే సెషన్లలో ఆయన తెలంగాణలోని 'స్కిల్ యూనివర్సిటీ' గురించి ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తలకు వివరించనున్నారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను తామే స్వయంగా సిద్ధం చేస్తున్నామని చెప్పడం ద్వారా పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంచబోతున్నారు.ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు కూడా అంతర్జాతీయ విమానయాన మరియు రక్షణ రంగ సంస్థలతో చర్చలు జరుపుతున్నారు. హైదరాబాద్ ఇప్పటికే ఈ రంగంలో అగ్రస్థానంలో ఉండగా, ఏపీ తన వంతు వాటాను దక్కించుకోవాలని చూస్తోంది. ఈ పోటీ వల్ల రెండు రాష్ట్రాల్లోనూ అత్యాధునిక మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

**డిజిటల్ విప్లవం – కృత్రిమ మేధస్సుపై చర్చ :** సదస్సులో భాగంగా రేపు జరగబోయే 'ఏఐ ఫర్ గుడ్ణ అనే సెషన్‌లో భారత్ తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి ప్రపంచానికి వివరించనుంది. ప్రపంచంలోని అనేక దేశాలు భారత్ అభివృద్ధి చేసిన డిజిటల్ పేమెంట్ సిస్టమ్స్ ను తమ దేశాల్లో అమలు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. దీనికి సంబంధించిన సాంకేతిక ఒప్పందాలు కూడా ఈ ఐదు రోజుల్లో కుదిరే అవకాశం ఉంది.కృత్రిమ మేధస్సు వల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళనల నేపథ్యంలో, ఏఐని మానవాళికి ఎలా ఉపయోగపడేలా చేయాలి అనే అంశంపై మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల మరియు గూగుల్ సుందర్ పిచాయ్ వంటి వారు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. భారత్ వంటి దేశాల్లో ఏఐ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం మరియు ఆరోగ్య సేవలను మారుమూల గ్రామాలకు చేరవేయడంపై ప్రత్యేక ప్రదర్శనలు ఉండబోతున్నాయి. సైబర్ భద్రత విషయంలో కూడా అంతర్జాతీయ సహకారంపై ఒప్పందాలు జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ దాడుల నుండి ఆర్థిక వ్యవస్థలను రక్షించుకోవడానికి ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేసే దిశగా అడుగులు పడనున్నాయి. భారత్ తన సాఫ్ట్‌వేర్ నైపుణ్యంతో ఈ రక్షణ వలయాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించబోతోంది.

**ఉపాధి కల్పన – పారిశ్రామిక వృద్ధి :** ఈ భారీ పెట్టుబడుల ప్రవాహం దేశంలో మునుపెన్నడూ లేని విధంగా ఉపాధి విప్లవానికి నాంది పలకబోతోంది. విదేశీ కంపెనీలు తమ తయారీ కేంద్రాలను మరియు పరిశోధనా సంస్థలను ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా రాబోయే మూడేళ్లలో దాదాపు 50 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఈ సదస్సులో తమదైన ముద్ర వేయబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్ మరియు సౌర శక్తి వంటి స్వచ్ఛ ఇంధన రంగాల్లో అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరుపుతోంది, దీనివల్ల రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో వేలాది మంది యువతకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. అదేవిధంగా అమరావతిని ఒక అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దే క్రమంలో నిర్మాణ మరియు సాంకేతిక రంగాల్లో భారీగా పెట్టుబడులు రానున్నాయి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి కృత్రిమ మేధస్సు మరియు జీవశాస్త్రాల కేంద్రంగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. ప్రతిపాదిత ఏఐ సిటీ మరియు ఫార్మా విలేజ్ వంటి ప్రాజెక్టులు అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయి. దీనివల్ల కేవలం ఐటీ రంగమే కాకుండా, తయారీ మరియు ఆరోగ్య రంగాల్లో కూడా లక్షలాది మంది యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్కిల్ యూనివర్సిటీ వంటి కార్యక్రమాలు పెట్టుబడిదారులలో మరింత నమ్మకాన్ని పెంచుతున్నాయి.

ఈ ఐదు రోజుల దావోస్ సదస్సు ముగిసే సమయానికి భారత్ మరియు తెలుగు రాష్ట్రాల పారిశ్రామిక ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని, ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే కాకుండా దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు నడిపిస్తుందని ఆశిద్దాం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరగడం వల్ల రూపాయి విలువ బలపడటమే కాకుండా, మన దేశ ఎగుమతులు పెరిగి విదేశీ మారక ద్రవ్యం నిల్వలు కూడా పెరుగుతాయి. ఇది దేశ ఆర్థిక స్థిరత్వానికి వెన్నెముకగా మారి, ఒక సరికొత్త ఆర్థిక శకానికి బాటలు వేయనుంది. దావోస్ 2026 సదస్సు భారతదేశానికి కేవలం ఒక ఆర్థిక వేదిక మాత్రమే కాదు, ఇది ప్రపంచ యవనికపై 'నవ భారత్ణ తన సత్తాను చాటుకునే ఒక అద్భుతమైన అవకాశం. ఈ ఐదు రోజుల పాటు జరిగే చర్చలు, కుదుర్చుకోబోయే ఒప్పందాలు కేవలం అంకెలకు మాత్రమే పరిమితం కాకుండా, కోట్లాది మంది భారతీయుల కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేయనున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా లు చూపుతున్న చొరవ మరియు పారిశ్రామిక విజన్, భవిష్యత్తులో దక్షిణ భారతదే శాన్ని ప్రపంచ ఉత్పత్తి కేంద్రంగా మారుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

పెట్టుబడుల వెల్లువతో నూతన పరిశ్రమలు రావడం, తద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి లభించడం అనేది దేశ ఆర్థిక స్వయంప్రతిపత్తికి నిదర్శనం. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, సుస్థిర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని భారత్ సాగిస్తున్న ఈ ప్రయాణం, రాబోయే దశాబ్ద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకే దిక్సూచిగా మారనుంది. నేడు దావోస్ మంచు కొండల సాక్షిగా పడుతున్న ఈ పారిశ్రామిక పునాదులు, రేపటి వికసిత్ భారత్ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని మనం ఆశించవచ్చు.

# నోబెల్ శాంతి - అశాంతి మయం



**వి.వి.రమణ**
**8919862019.**

అమెరికా లెకపోతే నాటో దేశాలకు విలువే లేదంటూ మిగిలిన దేశాలకు చులకన భావనతో చూడటం, రాత్రికి రాత్రే ఒక దేశాధ్యక్షున్ని బంధించి ఆదేశానికి సంక్షోభానికి గురిచేసి వారి చమురు సంపదను హస్తగతం చేసుకోవడం, ప్రపంచం భవిష్యత్తు కోసం వాతావరణ మార్పులపై ఎన్నో ఒప్పందాలు చేసుకున్న వాటిని సైతం అసలు విలువే లేదని తుంగలో తొక్కడం, భారత్ – పాక్ యుద్ధాన్ని నా హెచ్చరికలతో ఆపాననే అబద్ధపు పబ్లిసిటి చేయడం, మెక్సికో, క్యూబా లాంటి చుట్టు పక్కల దేశాలకు మాత్రమేకాకుండా అనేక దేశాలకు భయభ్రాంతులకు గురిచేసే విధానం, తన మాటలను వినకపోతే ఆర్థిక పరమైన యుద్ధ వున్మాదంతో 500 శాతం వరకు సుంకాలను విధించే గుణం గలగడం, తనకు ఇష్టం లేని దేశంతో మరోదేశం వాణిజ్యం చేసుకోవడానికి సైతం అడ్డుపడే తత్వం కలిగి ఏకంగా వారి చమురు టాంకర్స్ ను బందించడం, అనేక కారణాలను సాకుగా చూపెట్టి విలునైన ఖనిజాల కోసం డెన్మార్క్ ఆధ్వర్యంలో ఉన్న గ్రీన్లాండ్ ను ఆక్రమించడం కోసం ఉవ్విళ్లూరడం, అంతర్గత సమస్యలను సాకుగా చూపించి ఇరాన్ లాంటి దేశాలపై దాడికి ప్రయత్నించడం లాంటి ఎన్నో భయానక వాతావరణం సృష్టిస్తున్న తీరు ప్రపంచ ప్రజానీకానికి కనబడుతున్నప్పటికీ.. తను అత్యంత శాంతి మంతుని అని ప్రకటించుకుంటూ ఏకంగా తనకు తాను నేను శాంతి నోబెల్ ప్రైజ్ కి పూర్తి అర్హుడని ప్రకటించుకోవడం అనేది బహుశా అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ కే సాధ్యమవుతుందేమో అనే అభిప్రాయం కలుగుతుంది నేటి ప్రపంచ ప్రజానీకానికి.

ప్రస్తుత సమయంలో ప్రపంచవ్యాప్తంగా వరల్డ్ ఇష్యూస్ న్యూస్ గమనిస్తే ట్రంప్ లేని వార్తలే లేనే లేదేమో అనిపిస్తున్న సందర్భం ఇదని చెప్పవచ్చు. ప్రస్తుత తరుణంలో ట్రంప్ హెచ్చరికలు అనేక రూపాలలో వెలువడుతూనే ఉన్నాయి. అందులో ఒకటి స్వతహాగా వ్యాపారవేత్త అయినా ట్రంప్ వ్యాపారపరమైన ఆలోచనలతో అనగా ఆర్థికపరమైన యుద్ధాలను ప్రకటించి యుద్ధ భయం కల్పిస్తున్నారు. రష్యాతో ఎన్నో ఏళ్ల నాటి పరోక్ష శత్రుత్వాన్ని కొనసాగిస్తున్న అమెరికా ఉక్రేయన్ – రష్యా యుద్ధాలను సాకుగా చూపి రష్యా తో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న దేశాలపై ఆర్థిక యుద్ధం ప్రకటించడం లాంటి విధానం చూస్తే ట్రంప్ ది ఎలాంటి మనస్తత్వమో తేటతెల్లమవుతుంది.

రష్యాపై ఆంక్షల చట్టం-2025 అనే బిల్లుతో భారత్ – అమెరికా సంబంధాలను బీటలు పడేలా చేస్తున్నది అమెరికా. ఈ బిల్లు వలన ద్వితీయ పక్ష కొనుగోళ్లు,పునః విక్రయ పై 500 శాతం శుంకాలను భారత్,చైనా,బ్రెజిల్ లాంటి దేశాలపై అమలు చేయుటకు సమాయత్తమవడంతో అది ట్రంప్ ఆర్థికపరయుద్ధ మనస్తత్వానికి అద్దం పడుతుందని అభిప్రాయం కలుగుతుంది నేటి ప్రజానీకానికి. వాస్తవానికి ప్రపంచంలో అతిపెద్ద జనాభా కలిగిన భారత్ కు రోజువారి అవసరత మేరకు చమరు వినియోగం పెరగడం సహజం. దీని దృష్ట్యా అంతమంది జనాభాకు అవసరాన్ని తీర్చడానికి చౌకగా దొరుకుతున్న రష్యా చెమురును కొనుగోలు చేయక తప్పని పరిస్థితి భారత్ కు ఉన్నదనే విషయం అమెరికాకు సైతం తెలిసిన విషయమే. పైగా ఎప్పటినుండో రష్యా- భారత్ స్నేహం తెలిసిందే. అయినప్పటికీ ట్రంప్ అడ్డంకులను సృష్టిస్తున్నారు. ట్రంప్ సృష్టిస్తున్న అడ్డంకులను నిశితంగా పరిశీలిస్తుంది భారతావని.

ఇదే విధానం పలు దేశాలపై రుద్ది వాటిని నిస్సహాయత వైపు నెట్టడం చేస్తున్నట్లు అర్థమవుతుంది. ఇందులో భాగంగానే ఇరాన్ పై దాడి చేస్తానని హెచ్చరికలు చేస్తూ ఇరాన్ ను బలవంతంగా తన చెప్పు చేతుల్లో ఉంచడానికి అవకాశం ఉన్న అన్ని విధానాలను ముందుకు తెస్తున్నట్లు అభిప్రాయ పడాల్సి వస్తుంది. అప్పటికే అమెరికా మరియు పాశ్చాత్య దేశాల అనేక ఆర్థిక ఆంక్షల వలన ఆర్థిక సంక్షోభంలోపడ్డ ఇరాన్ పై తన ప్రజలే తిరుగబడుతున్న సమయాన్ని అవకాశం గా తీసుకున్న ట్రంప్ ఏకంగా ఇరాన్ లో ఆందోళనలను మరింత రెచ్చగొట్టేలా వ్యాఖ్యానాలను చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోండి, ఆందోళన కొనసాగించండి, మీకోసం సాయం వస్తుందనే విధంగా ట్రంప్ వ్యాఖ్యానాలు ఎంతో అశాంతియుతంగా ఉన్నట్లు అభిప్రాయపడాల్సి వస్తుందన్నట్లుగా ఉందనిపంచక మానదు చూసేవారికి.

అయితే ఇరాన్ నిరసనకారులను అణిచివేతను ట్రంప్ సాకుగా చూపించి మరింత దూకుడుగా ఇరాన్ పై యుద్ధమేఘాలను కమ్ముకునేటట్లు చేసి, చర్చలకు కూర్చోబెట్టి, మరింత ఆర్థిక సంక్షోభంలో నెట్టేందుకు సమాయాత్తం అవుతున్నారని విశ్లేషకుల వాదన. ఇందులో భాగంగానే ఇరాన్ తో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తే ఆయా దేశాలపై 25% టారిఫ్ లను విధిస్తామని తన 'ట్రూత్ సోషల్ణ ద్వారా చెప్పడం జరిగింది. పైగా ఈ విధానం తక్షణమే అమలులో వస్తుందని ఘంటాపదంగా తెలియపరచడం చేశారు. ఇది భారత్ పై కూడా కొంతమేర ప్రభావం చూపనుంది.

ఇరాన్ తో వాణిజ్య భాగస్వాములుగా ఇండియా, చైనా, యూఏఈ, ఇరాక్ లాంటి దేశాలే అయినప్పటికీ వాటిలో చైనాయే ప్రధానమైనదని భావించాలి. ఇరాన్ నుండి చైనాకు చవకగా చమురు సరఫరా అవుతున్నందువలన తాజాగా ట్రంప్ అదనపు టారిఫ్ ల ప్రభావం చైనాపై ఎక్కువగా ఉంటుందనేది ప్రధాన అభిప్రాయం. దీనికి ప్రతిస్పందనగా చైనా సైతం ప్రతీకార చర్యలు తప్పవని హెచ్చరికలు చేస్తుంది.

మదురో హయాంలో చైనాతో వాణిజ్య సంబంధాలు బలపడటం జరిగిందనేది విశ్లేషకుల వాదన. వెనిజువెలా అధ్యక్షుని ట్రంప్ బంధించి చైనా వాణిజ్యం తగ్గించడం, ఇరాన్ పై ఆంక్షలు వేసి చైనా, భారత్ మరి కొన్ని దేశాల వాణిజ్యం దెబ్బతీయడం, రష్యా ఆంక్షలు చట్టం-2025 తో ప్రధానంగా భారత్ పై 500శాతం టారిఫ్ ను విధించి కట్టడి చేసే ప్రయత్నం చేయడం చూస్తే.. అన్ని వ్యూహాత్మకంగానే ట్రంప్ అశాంతి వైపు ప్రపంచ దేశాలను నెట్టి వేస్తున్నట్లుగా అభిప్రాయపడాల్సి ఉన్నదనిపిస్తుంది.

ఒకే సందర్భంలో ట్రంప్ లో రెండు కోణాలను మనం గమనించవచ్చు. అందులో మొదటిది తన మాట వినని దేశాల అభివృద్ధికి ఎంత మేరకు అవరోధాలు కలిగించవచ్చునో అంతగా వారి ఆర్థిక అభివృద్ధికి అడ్డు తగలడం మరియు వారిపై ఆర్థికపరమైన యుద్ధమే ప్రకటించినట్లుగా చెయ్యడం. అలానే రెండో విధానం చూస్తే అదే సమయంలో ట్రంప్ అమెరికా వాణిజ్య ఆర్థికతను బలోపేతం చేసుకునేందుకు అనుసరిస్తున్న విధానాలను అవలంబిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విధానంలో భాగమే వెనిజువెలా, గ్రీన్ ల్యాండ్,ఇరాన్ లాంటి వాటిపై భయాలు సృష్టించడం ట్రంప్ చేస్తున్నట్లుంది.

అనగా వెనుజువెలాకు ఆర్థికంగా బలోపేతానికి కారణమైన అక్కడి చమరు సంపదపై ట్రంప్ కు మక్కువ ఎక్కువైనదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనుజువెల గతం నుండి కూడా అమెరికా ఆధిపత్యాన్ని నిరాకరించేది. హ్యూగో చావేజ్ 1999లో అధికారంలో రాకముందు వరకు అమెరికా పెట్టుబడులు వెనుజువేలా చమురు కంపెనీలలో ఉండేది. అందువలన వెనుజువెలా చమురు అమెరికాకు అతి పెద్ద మొత్తంలో ఎగుమతి అయ్యేది. 1999లో చావేజ్ అధికారం వచ్చినప్పటినుండి చమరు కంపెనీలన్నింటినీ జాతీయం చేసి అమెరికా కంపెనీల ప్రభావాన్ని పూర్తిగా తగ్గించడం చేశారు. 2013లో వచ్చిన మదురో సైతం అదే బాటు పట్టడం జరిగింది. మదురో అమెరికా వ్యతిరేక విధానాలనే అనుసరిస్తూ రష్యా, చైనా, ఇరాన్, క్యూబా లకు సన్నిహితులవడమే కాకుండా వారి నుండి ఆయుధాలు కూడా కొనుగోలు చేయడం చేశారు. అన్ని విషయాలను గమనిస్తున్న ట్రంప్ వెనుజువెల చమరు చేజిక్కించుకుంటే ఇకమీదట అమెరికా పశ్చిమాసియాలపై ఆధారపడవలసి ఉండదని భావించిన పిదప వెనుజువెల అధ్యక్షుని బంధించడం జరిగిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా వెనుజువెలాకు నేనే తాత్కాలిక అధ్యక్షుని అని ప్రకటించి అది అమెరికా ఆధిపత్యం క్రింద ఉన్నదనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేయటం మరియు అక్కడి చమురు సంపదకు సైతం బాస్ ట్రంపేనని అర్థమయ్యేటట్లు చెయ్యటం చేశారు.

వెనిజువెలా చెమురును హస్తగతం చేసుకున్న పిమ్మట ఇంకా అరుదైన ఖనిజాలు, చమరు, సహజవాయువు నిల్వలతో ఉన్న గ్రీన్లాండ్ ను చేజిక్కించుకోవడం వైపు దృష్టి సారించారనేది సత్యవాక్కు. డెన్మార్క్ లో భాగంగా కొనసాగుతూ పాక్షిక స్వయం ప్రతిపత్తి హోదా ఉన్న గ్రీన్లాండ్ ను అమెరికాలో కలిపేందుకు ట్రంప్ అనేక హెచ్చరికలను చేయడం తెలిసిందే డెన్మార్క్ నాటో దేశాలలో ఒక దేశం అయినప్పటికీ ట్రంప్ మాత్రం మేము ఆగే ప్రసక్తే లేదని, గ్రీన్ ల్యాండ్ ను అమెరికాలో కలిపి వేయడం తప్పదనే వాదన చేయడమే కాకుండా గ్రీన్ ల్యాండ్ కోసం చర్చలకు వస్తున్న దేశాలకు సైతం మీరు అంగీకరించాల్సిందే లేకపోతే మీపై కూడా 10 శాతం టారిఫ్ విధించాల్సి వస్తుంది అని హెచ్చరించడం లాంటి విషయాలు చూస్తే విస్మయాన్ని గురిచేస్తుంది మిగతా దేశాలకు. అసలు అమెరికా లేకుండా నాటో దేశాలకు బలమే లేదనే విధంగా ట్రంప్ మాటలు ఉంటున్న తరుణంలో మిగిలిన దేశాలకు ట్రంప్ విలువే ఇవ్వకపోవడం అనేది ఆలోచించాల్సిన విషయం. అమెరికా 51వ రాష్ట్రంగా గ్రీన్లాండ్ ను చేర్చుకునేందుకు అమెరికా కాంగ్రెస్ లో బిల్లు సైతం పెట్టడం జరిగిందంటే మరో మాటకు అవకాశం లేదనే దానర్థం అని అభిప్రాయపడాల్సి ఉంది.

ఈ విధంగా ట్రంప్ వీలైనంతవరకు చాలా దేశాలను వాణిజ్య ఆర్థికంగా కుంగుబాటుకు గురి చేస్తూ.. తనకు శత్రువుగా ఉన్న దేశాలకు తను వాణిజ్యపరంగా సపోర్టు చేసే దేశాలు సైతం శత్రువుగా చూడాలని ఆజ్ఞాపిస్తూ.. అదే సమయంలో అమెరికా ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి వెనుజువేలా చమురు సంస్థలను హస్తగతం చేసుకోవడం, మరియు ఖనిజ సంపదలతో ఉన్న గ్రీన్లాండ్ ను కలుపుకునేందుకు ట్రంప్ చేసే ప్రయత్నాలు లాంటి ప్రస్తుత పరిస్థితులను సృష్టిస్తున్న తీరుతెన్నులన్ని అమెరికాకున్న గుణాలకు నిదర్శనమని ప్రపంచ దేశాలు భావించాల్సి ఉన్నది.

## ఇలా ఎంతకాలం ?

కర్నూలు బాలసాయిబాబా అసలుపేరు శేషసాయిశర్మ. చిన్నపుడు సినిమా హాల్స్ లో బ్లాక్ టికెట్లు అమ్ముకున్నానని ఒక టీవి చానల్ లో చెప్పుకున్నాడు.ఒక చెక్ బౌన్స్ కేసులో రెండుసార్లు అరెస్టు కాబడ్డాడు .కర్నూలు దగ్గర తుంగభద్ర నది ఒడ్డున ప్రభుత్వ భూములు ఆక్రమించినకేసులో కూడా అరెస్టు కాబడ్డాడు .అయన సంక్రాతి రోజున నొట్లోంచి లింగాలు ఎలాతీసింది హేతువాదులుబయటపెట్టారు.ఇంతగా సైన్సు అభివృద్ధిచెందుతుంది.ఇంకా ఇలాంటి ఛీటర్స్ పేరుతొ జరిగె పండుగలకు సాక్షాత్తు ఒక పార్లమెటు సభ్యుడు , మాజీ పార్లమెంటుసభ్యులు వెళ్ళడం రాజ్యాంగసూత్రలకు విరుద్దం.వారిపదవులకే అవమానం.రాష్ట్రప్రజలను అవమానపరచినట్లే ..బాబాలందరు ఆవారాగాళ్ళు. పరాన్నభుక్కులు.మరి ఇలాంటివారివద్దకు ప్రధానులూ , గవర్నర్లూ , రాష్ట్రపతులూ , ముఖ్యమంత్రులూ వచ్చి ప్రజలకు ఏమి సంకేతం ఇచ్చినట్లు ? ఈబాబాలు ఎవరో , వారి బతుకులుఎమిటొ ప్రజలకు తెలుసు. తెలుయనదల్లా నాయకులకే !ఇకనయినా ఇలాంటి దిక్కుమాలిన పనులకు ప్రజాప్రతినిదులు ఫులుస్టాప్ పెట్టాలి .

**నార్నెవెంకట సుబ్బయ్య - 92906 17819**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్ నష్టాలతో ముగిసిన సూచీలు




ముంబయి: అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల ప్రభావంతో దేశీయ స్టాక్ సూచీలు నేడు నష్టాల్లో ముగిసాయి. త్రైమాసిక ఫలితాలు నిరుత్సాహకరంగా రావడం వల్ల ప్రముఖ కంపెనీల షేర్లపై అమ్మకాలు పెరిగాయి. ముఖ్యంగా రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లను పెట్టుబడిదారులు విక్రయించడం సూచీలపై ఒత్తిడిని ఉత్పత్తి చేసింది. అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు కూడా మార్కెట్ పరిస్థితులను ప్రభావితం చేశాయి. ప్రధాన సూచీ సెన్సెక్స్ ఉదయం 83,494.49 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై, రోజంతా నష్టాలే కొనసాగించాయి. ఇంట్రాడేలో కనిష్టం 82,898.31 పాయింట్ల వద్ద దిగి, చివరికి 324.17 పాయింట్ల నష్టంతో 83,246.18 పాయింట్ల వద్ద స్థిరపడింది. రూపాయి–డాలర్ మారకం విలువ 90.91గా నమోదైంది.

సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్, ఐసీఐసీఐ, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మరోవైపు ఇండిగో, టెక్,మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ షేర్లలో లాభాలు నమోదయ్యాయి. ఈ షేర్ల లాభాలు సూచీ నష్టాన్ని కొంత తగ్గించాయి.

అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ ముడి నూనె ధర ఒక్క బారెల్‌కు 63.57 వద్ద కొనసాగుతూ ఉంది. బంగారం ఔన్సు ధర 4,667 వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ ఫలితాలు కలిసే పరిస్థితులు స్టాక్ మార్కెట్ ప్రవర్తనపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి.

అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు ప్రకటనలు, మార్కెట్ వాణిజ్య వ్యూహాలపై ప్రభావం చూపాయి. గ్రీన్ లాండ్ విషయంలో మద్దతు అందని యూరోపియన్ దేశాలపై 10 శాతం సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించడం, విదేశీ పెట్టుబడిదారుల ఉత్త్రేరక చింతలను పెంచింది. దీంతో వాణిజ్యాభివృద్ధి సంబంధమైన అనిశ్చితి భారతీయ మార్కెట్‌లో కూడా ప్రతిబింబించింది.

నిరుత్సాహక ఫలితాలు ప్రకటించిన కంపెనీలలో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను అమ్మకానికి తీసుకురావడం గమనార్హం. రిలయన్స్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ వంటి బ్యాంకుల ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేకపోవడం, పెట్టుబడిదారులలో జాగ్రత్త రీతిని సృష్టించింది. దీనివల్ల సూచీలు రోజు మొత్తానికీ నష్టాలలో కొనసాగాయి.

ముడి సరుకులు, బంగారం, నూనె ధరల మార్పులు కూడా మార్కెట్ వృద్ధి మరియు పెట్టుబడి నిర్ణయాలను ప్రభావితం చేశాయి. బ్రెంట్ ముడి నూనె ధర 63.57 డాలర్ల వద్ద కొనసాగుతూ ఉండటం, బంగారం ధర 4,667 డాలర్ల వద్ద ఉండటం, వాణిజ్య, పెట్టుబడుల వ్యూహాలపై నేరుగా ప్రభావం చూపింది. ఈ పరిస్థితులు ముందస్తు జాగ్రత్తలను, పెట్టుబడిదారుల వ్యూహాలను మరింత ప్రభావితం చేస్తాయి.

## చిన్న షేర్లలో క్రమశీల పెట్టుబడుల చిత్రం



గత కొన్నేళ్లలో చిన్న పరిమాణ షేర్ల నిధులు క్రమశీల నిధి కూర్పుతో ముందుకు సాగుతున్నాయి. అత్యంత చిన్న పరిమాణ షేర్లకు కేటాయింపు చాలా తక్కువగా ఉంచుతూ, ఎక్కువ భాగం మధ్యస్థ స్థాయి చిన్న షేర్లలోనే పెట్టుబడి పెడుతున్నాయి. మొత్తం పెట్టుబడుల్లో గణనీయమైన వాటా పై శ్రేణి చిన్న షేర్లలో ఉండగా, ద్రవ్యత కోసం కొంత మొత్తాన్ని నగదు మరియు అప్పు సాధనాల్లో ఉంచుతున్నారు. ఇదే సమయంలో చిన్న పరిమాణ షేర్ల మార్కెట్ విలువ వేగంగా పెరిగి, దిగువ శ్రేణులలో కూడా బలమైన వృద్ధి కనిపించింది. కొన్ని ప్రత్యేక రంగాలు పెద్ద లేదా మధ్యస్థ షేర్ల ద్వారా అందుబాటులో లేకపోయినా, చిన్న పరిమాణ షేర్ల ద్వారా అవకాశాలు లభిస్తున్నాయి. పెట్టుబడిదారుల దృష్టిలో కొంత అపోహ ఉన్నప్పటికీ, దీర్ఘకాలిక నమ్మకంతో పెట్టుబడులు కొనసాగుతున్నాయి తాత్కాలిక లాభనష్టాలకన్నా సహనం మరియు క్రమశీలతే దీర్ఘకాలంలో అధిక లాభాలకు దారి తీస్తున్నాయి.

## భారత యువ ఇంజనీర్ల ప్రతిభకు జాతీయ వేదిక



మూడు రోజులపాటు జరిగిన జాతీయ ఇంజనీరింగ్ ఉత్సవం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను ఒకచోట చేర్చి, అనుభవాత్మక అభ్యాసం, ఆవిష్కరణ, సహకారానికి ప్రాధాన్యం ఇచ్చింది. తరగతి గది పరిమితులను దాటి, వాస్తవ సమస్యలపై పనిచేసే అవకాశాన్ని కల్పిస్తూ, విభిన్న ఇంజనీరింగ్ రంగాల సమన్వయాన్ని ప్రోత్సహించింది. కృత్రిమ మేధస్సు, స్వయంచాలక వ్యవస్థలు, స్థిరమైన శక్తి వంటి అంశాలపై శిక్షణలు, పోటీలు నిర్వహించబడి, పరిశ్రమలు––విద్యా సంస్థల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేశాయి. మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన రూపకల్పన సవాల్ లింగ సమానత్వానికి నాంది పలికింది. మొత్తం కార్యక్రమం భారతదేశం రూపకల్పన మరియు ఆవిష్కరణ కేంద్రంగా ఎదగడంలో భవిష్యత్ ఇంజనీర్ల పాత్రను మరింత బలపరిచింది.

## లోహాలు సంస్కృతి సమాజం కలిసిన అనుభవం



జైపూర్ సాహిత్య ఉత్సవం 2026లో వేదాంత సంస్థ పరిశ్రమ, సంస్కృతి, సమాజం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రత్యక్ష అనుభవాల ద్వారా ప్రజలకు పరిచయం చేసింది. లోహాలు మరియు ఖనిజాలు రోజువారీ జీవనంలో ఎలా కీలక పాత్ర పోషిస్తున్నాయో సులభంగా అర్థమయ్యే విధంగా ప్రదర్శనలు, ఆటల రూపకల్పనలు, కథనాలతో వివరించింది. ప్రపంచంలోనే అతిపెద్ద జింక్ గని అయిన రాజస్థాన్‌లోని గనుల ప్రయాణాన్ని మేధస్సుతో కూడిన దృశ్య అనుభవంగా చూపించి, స్థిరమైన ఉత్పత్తి విలువలను ప్రతిబింబించింది. సాంస్కృతిక ప్రాంగణంలో భారత సంప్రదాయ కళలు, సాహిత్య చర్చలు, ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి వారసత్వ సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చింది. మహిళా స్వయం సహాయక బృందాలకు ఉత్పత్తుల విక్రయావకాశాలు కల్పిస్తూ సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించింది. ఈ భాగస్వామ్యం ద్వారా వేదాంతం ఆవిష్కరణ, సంప్రదాయం, సామాజిక ప్రభావం ఒకటిగా ముందుకు సాగగలవని చాటి చెప్పింది.

## మౌలిక రంగానికి బలమైన సాంకేతిక భాగస్వామ్యం




భారతదేశ మౌలిక సదుపాయాల వేగవంతమైన విస్తరణకు అనుగుణంగా ఒక ప్రముఖ లూబ్రికెంట్ సంస్థ నిర్మాణ యంత్రాల తయారీదారులతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను విస్తరించింది. ఈ సహకారాల ద్వారా కఠినమైన పని పరిస్థితుల్లో యంత్రాల నమ్మకత్వం, పనికాలం, ఖర్చు సమర్థత పెరగేలా ప్రత్యేకంగా రూపకల్పన చేసిన నూనెలు అందుబాటులోకి వచ్చాయి. రహదారి నిర్మాణం, వ్యవసాయం, భారీ యంత్రాల వంటి విభిన్న రంగాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక పరిశోధన ఆధారంగా ఉత్పత్తులు అభివృద్ధి చేయబడుతున్నాయి. కొత్త తరహా పర్యావరణ అనుకూల నూనెలు, అధునాతన సాంకేతిక పరిష్కారాలతో సంస్థ పరిశ్రమలతో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, దేశ మౌలిక అభివృద్ధి ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేస్తోంది.

## సహాయక సంపద నిర్వహణకు కొత్త దిశ



భారతదేశంలో సహాయక సంపద నిర్వహణ భవిష్యత్తును నిర్మించాలనే లక్ష్యంతో డిజిటల్ వేదిక ఒకటి ప్రముఖ పెట్టుబడిదారుల మద్దతుతో భారీ నిధులను సమీకరించింది. ఈ సంస్థ సాంకేతికతను మానవ సలహాతో మేళవిస్తూ, పెట్టుబడిదారులకు దీర్ఘకాలికంగా నమ్మదగిన మార్గనిర్దేశం అందించే వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. పరస్పర నిధులు ప్రధానంగా ఉండగా, ఆరోగ్య మరియు భద్రతా పథకాలను కూడా ఒకే వేదికపై అందిస్తూ సంపూర్ణ ఆర్థిక పరిష్కారాలపై దృష్టి పెట్టింది. పెట్టుబడుల ప్రపంచంలో కొత్తగా ప్రవేశిస్తున్న లక్షలాది కుటుంబాలకు కేవలం లావాదేవీలకన్నా లక్ష్యఆధారిత ప్రణాళిక అవసరమని గుర్తించి, శిక్షణ పొందిన పంపిణీదారులను దీర్ఘకాలిక సంపద భాగస్వాములుగా తీర్చిదిద్దుతోంది. సాంకేతిక మౌలిక సదుపాయాలు, నియమ నిబద్ధత, విద్యా కార్యక్రమాల ద్వారా ఈ వేదిక భారత ఆర్థిక సమావేశం మరియు కుటుంబ సంపద సృష్టిలో కీలక పాత్ర పోషించాలనే దిశగా ముందుకు సాగుతోంది.

## ఇండెక్స్ వోలాటైల్, ముఖ్య స్థాయి సూచనలు

గత వారంలో మార్కెట్ వెరసి స్థితిని చూపింది, నిఫ్టీ మరియు సెన్సెక్స్ పెద్ద మార్పు లేకుండా ముగిశాయి. క్యాపిటల్ మార్కెట్ మరియు పీఎస్యూబి బ్యాంక్ సూచికలు అత్యుత్తమంగా ప్రదర్శించగా, కంస్యూమర్ సూచిక 2.9 శాతం తగ్గింది. నిఫ్టీ 25,500/83,000 దిగువకు వచ్చి, అతి అమ్మకం పరిస్థితుల కారణంగా తిరిగి పెరిగింది. మార్కెట్ ప్రస్తుతం అశాంతమైన మరియు దిశా రహితంగా ఉంది, షార్ట్–టర్మ్ దిశ కూడా నిర్దిష్టం కాదు. 25,600/83,300 మరియు 25,500/83,000 ప్రధాన మద్దతు స్థాయిలుగా, 25,900/84,500 మరియు 26,000/84,800 ప్రధాన ప్రతిఘటన స్థాయిలుగా ఉండగా, 25,500/83,000 కింద నిఫ్టీ 25,100/81,800 వరకు పడవచ్చు. బ్యాంక్ నిఫ్టీ 59,500 పైగా ఉంటే పయనం కొనసాగనుందని, 60,500––60,800 వరకు చేరవచ్చని భావిస్తున్నారు 59,500 కింద పడితే ఊహించిన పెరుగుదల ప్రమాదంలో ఉంటుంది.

## కడపలో ప్యూర్ ఈవీ కొత్త షోరూమ్ ప్రారంభం




ఇండియాలో ప్రముఖ ఎలక్ట్రిక్ రెండు చక్ర వాహన తయారీదారు ప్యూర్ ఈవీ, ఆంధ్రప్రదేశ్ కడపలో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ కొత్త షోరూమ్ కదపా ప్రజలకు ప్యూర్ ఈవీ యొక్క మొత్తం ఎలక్ట్రిక్ స్కూటర్లు మరియు మోటర్ సైకిళ్ల శ్రేణిని అందిస్తుంది, వీటిలో ప్రసిద్ధి చెందిన ఇప్లూటో 7జి మ్యాక్స్ మరియు ఈట్రైస్ట్ ఎక్స్ మోడల్స్ ఉన్నాయి. దీని ద్వారా స్థానిక ప్రజలకు ఆధునిక, పర్యావరణహితమైన రైడింగ్ అనుభవం అందించబడుతుంది.

కొత్త షోరూమ్ లో ప్యూర్ ఈవీ యొక్క ఎనర్జీ నిల్వ ఉత్పత్తులు అయిన ప్యూర్ పవర్ కూడా ప్రదర్శించబడతాయి. వీటివలన ఇళ్లలో, వ్యాపారాల్లో స్వచ్ఛమైన, నిరంతర శక్తి సరఫరా సాధ్యమవుతుంది. ఈ విధంగా ప్యూర్ ఈవీ కేవలం వాహనాలను మాత్రమే అందించడం కాక, శక్తి నియంత్రణలో కూడా వినియోగదారులను సహాయపడుతుంది.

ప్యూర్ ఈవీ యొక్క ఈ విస్తరణ వ్యూహం భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. కంపెనీ 30 నెలలో 250 కొత్త డీలర్ షిప్ లు ప్రారంభించి, జాతీయంగా 320 కంటే ఎక్కువ షోరూమ్ లను ఏర్పాటు చేయడానికి యోచిస్తోంది. దీని ద్వారా ఎక్కువ ప్రజలకు దీర్ఘ-సమయ ప్రయాణ సామర్థ్యం కలిగిన ఎలక్ట్రిక్ వాహనాలు అందించబడతాయి.

ఈ ప్రయత్నం భారతదేశంలో శుద్ధమైన, పర్యావరణ హితమైన రవాణా మార్గంలో మౌలిక మార్పును సృష్టించడంలో సహాయపడుతుంది. ప్యూర్ ఈవీ స్థానిక పరిశోధన, అభివృద్ధి మరియు తయారీపై దృష్టి పెట్టి వినియోగదారులను పర్యావరణ హితమైన నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తోంది. కడప షోరూమ్ ప్రారంభం ద్వారా, కంపెనీ దేశంలో శుద్ధమైన మొబిలిటీ మరియు ఎనర్జీ స్వతంత్రత లక్ష్యాల వైపు మరింత దూకుడు పెంచుతుంది.

## బడ్జెట్ 2026 ద్వారా ఎఫ్ఎంసిజి డిమాండ్ పునరుద్ధారం




దేశీయ వినియోగం కోసం ఏర్పడిన పరిస్థితుల్లో బడ్జెట్ 2026 ముఖ్యమైన పాత్ర పోషించబోతుంది. గత ఏడాది కలిగిన జీఎస్టీ సవరణలు, ఆదాయపు పన్ను ఉపశమనాలు, తక్కువ ద్రవ్యోల్బణం, మరియు గ్రామీణ పథకాలు దీర్ఘకాలిక వినియోగ వృద్ధికి మద్దతుగా నిలిచాయి. ఈ ప్రాతిపదికపై వచ్చే బడ్జెట్, నగర మరియు గ్రామీణ భారతదేశంలోని ఆదాయాన్ని సమతుల్యం చేసి, స్థిరమైన వృద్ధి సాధించగలదా అని నిర్ణయిస్తుంది. కుటుంబాల పరిస్థితుల్లో, అదనపు ఖర్చుకు వచ్చే ఆదాయం ఎంత, అది అన్ని వర్గాలకు సమానంగా చేరుతుందా, మరియు అది రోజువారీ వినియోగంలో వినియోగించబడుతుందా అన్న మూడు అంశాలు ముఖ్యమవుతాయి. జీఎస్టీ మరియు పన్ను రాయితీల ద్వారా పొందిన లాభాలను సుస్థిరం చేయడం అత్యవసరం. 2025 అక్టోబర్‌లో జీఎస్టీ తగ్గింపులు వినియోగదారులకు కొనుగోలు శక్తిని పెంచి, అనేక సాధారణ ఉత్పత్తుల ధరలను తగ్గించాయి. బడ్జెట్ 2026, కొద్ది మాత్రమే ఉన్న ధ్రువ ఉపయోగించే ఉత్పత్తులపై కూడా జీఎస్టీ తగ్గింపులను విస్తరించడం ద్వారా ఈ ప్రభావాన్ని మరింత పెంచవచ్చు. అదనంగా, పన్నుల తర్వ్యసంబంధిత భారం తగ్గించడం, తిరిగి చెల్లింపుల వేగవంతం చేయడం ద్వారా కంపెనీలు ధర, విశ్వసనీయత, పంపిణీపై మరింత పెట్టుబడి పెట్టగలవు. తక్కువ మరియు మధ్య స్థాయి ఆదాయ గృహాలకు పన్ను ఉపశమనం కూడా వినియోగాన్ని వేగంగా పెంచుతుంది.

గ్రామీణ ప్రాంత వినియోగం దాదాపు నగర వృద్ధిని మించి కొన్ని త్రైమాసికాల్లో ముందంజలో ఉంది. మంచి వర్షపాతం, అధిక కనీస మద్దతు ధరలు, గ్రామీణ మౌలిక సౌకర్యాలపై ఖర్చులు 2026లో బలమైన వినియోగాన్ని సృష్టించింది. గ్రామీణ వృద్ధి చిన్న ధరల ప్యాకేజీలపై ఆధారపడి ఉంటుంది. 10 నుండి 20 రూపాయల మధ్య ఉత్పత్తులు గ్రామీణ వినియోగాన్ని మరింత విస్తరించగలవు. బడ్జెట్, పన్నులు లేదా ఆర్థిక ఖర్చులను పెంచకుండా, నేరుగా గ్రామీణ గృహాలకు ఆర్థిక మద్దతు ఇచ్చే పథకాలను అమలు చేస్తే, వ్యక్తిగత, గృహ మరియు ప్యాకేజ్డ్ ఆహార వస్తువుల కొనుగోలు పెరుగుతుంది.

నగర ప్రాంత వినియోగం సాంప్రదాయ వాణిజ్యం కొంచెం మెల్లగా ఉండని గమనించవచ్చు, కానీ వేగవంతమైన వాణిజ్యం మరియు ఆధునిక వాణిజ్య చానెల్ పెరుగుతున్నాయి. బడ్జెట్ 2026, పన్ను, ద్రవ్యోల్బణ నియంత్రణ, ఉద్యోగాలు, వ్యాపార మద్దతు వంటి సంకేతాలను సుస్థిరంగా ఇచ్చి, నగర వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించగలదు. ఈ విశ్వాసం, వినియోగదారుల సాధారణ ఉత్పత్తుల నుండి బ్రాండ్ ఉత్పత్తులకు, క్వాలిటీ ఉత్పత్తుల ఫార్మాట్లలో మారడానికి ప్రేరణ ఇస్తుంది. ఇది, గ్రామీణ వృద్ధితో కలిసి, దేశవ్యాప్తంగా ఎఫ్ఎంసిజి వినియోగాన్ని స్థిరమైన, ముందుగానే ఊహించగలిగిన వృద్ధి దిశలో తీసుకెళ్తుంది.

## ఇన్‌క్రెడిబుల్ ఇండియాతో భాగస్వామ్యమైన తొలి ఈవీ బ్రాండ్



భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ, ఇన్‌క్రెడిబుల్ ఇండియాతో భాగస్వామ్యంతో జేఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, దాని ప్రశంసలు పొందిన ఈవీ ట్రావెల్ డాక్యుమెంటరీ సిరీస్ "వాట్స్ ఇన్ ది వైల్డ్" సీజన్ 2ను ప్రారంభించింది. ఎంజి విండ్సర్ ప్రో తో దక్షిణ భారతదేశం అంతటా ఈ 3,000 కి.మీ ప్రయాణం మైసూరు నుండి కేరళ తీరప్రాంతాల వరకు సాంస్కృతిక వారసత్వం, పరిరక్షణ మరియు సమాజ జ్ఞానాన్ని జరుపుకుంటూ స్థిరమైన చలనశీలత యొక్క ప్రయోజనాలను ప్రదర్శిస్తుంది.

ఈ యాత్ర మైసూరు రాజ వారసత్వం మరియు పరిరక్షణ, బెంగళూరు పట్టణ పరివర్తనలు, కర్ణాటక అడవులు (కూర్గ్, చాముండి కొండలు, వయనాడ్), కేరళ హార్ట్‌ల్యాండ్ (కన్నూర్, త్రిస్సూర్, పాలక్కాడ్, కొచ్చి, అలప్పుజ), తీరప్రాంత సమాజాలు (పొన్నాని, కుట్టియార్), మరియు వరి, టీ మరియు సుగంధ ద్రవ్యాల తోటల వ్యవసాయ బెల్టులను దాటుతుంది. సృజనాత్మక భాగస్వామి రైడ్ ది రూట్ ద్వారా సినిమాటిక్ కథ చెప్పడం ద్వారా, ఎంజి విండ్సర్ ప్రో భారతదేశ జీవన సంప్రదాయాల నిశ్శబ్ద సహాయకుడిగా ఉద్భవించింది, వాస్తవ ప్రపంచ సాహసాలలో ఈవీ మౌలిక సదుపాయాలను సాధారణీకరిస్తూ, ఈ మైలురాయి ప్రభుత్వ-మద్దతుగల ఛానెల్ ద్వారా అణగారిన స్వరాలను విస్తరిస్తుంది.సీజన్ 1 యొక్క చారిత్రాత్మక మొదటిదానిపై నిర్మించడం ఎంజి జెడ్‌ఎస్ ఈవీతో హిమాలయ భూభాగంలోని దిరాంగ్ వ్యాలీకి ఆరోహణ, సీజన్ 2 విభిన్న పరిస్థితులలో ఈవీ సామర్థ్యాన్ని నిరూపిస్తూనే ఉంది. కొనసాగుతున్న వీడియోలు అధికారిక ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ప్రత్యక్ష ప్రసారంలో ఉన్నాయి.వారసత్వ గమ్యస్థానాల నుండి కళాకారుల సంఘాల వరకు ప్రామాణికమైన ప్రయాణ అనుభవాలలో ఎంజి విండ్సర్ ప్రో యొక్క ఆచరణాత్మక సామర్థ్యాలను ఈ సిరీస్ ప్రదర్శిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాల ప్రయోజనాలను హైలైట్ చేసే అర్థవంతమైన కథ చెప్పడం మరియు వాస్తవ ప్రపంచ ప్రదర్శనల ద్వారా జేఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఈవీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది.

## రష్మిక మందన్నతో సిగ్నిఫై కొత్త ఎకోలింక్ క్యాంపెయిన్




గృహ సౌందర్యానికి కొత్త హంగులను తీసుకువస్తూ నటి, బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్న నటించిన, శక్తివంతమైన శ్రేణితో కొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించింది.డిజైన్–ఆధారిత, స్మార్ట్, వ్యక్తీకరణ జీవన ప్రదేశాల పట్ల పెరుగుతున్న వినియోగదారుల ప్రాధాన్యతను ప్రతిబింబిస్తూ, ఎకోలింక్ ఫ్యాన్ల డిజైన్, శైలి, పనితీరును ఎలా సజావుగా మిళితం చేస్తారో కొత్త క్యాంపెయిన్ హైలైట్ చేస్తుంది. ఈ క్యాంపెయిన్ నేటి అభివృద్ధి చెందుతున్న వినియోగదారులను ఆకర్షిస్తుంది. వారు రోజువారీ ఉపకరణాలను వారి వ్యక్తిగత అభిరుచి మరియు జీవనశైలికి విస్తరణగానే ఎక్కువగా చూస్తారు.

సొగసుగా రూపొందించిన, కలలాంటి వాతావరణంలో సెట్ చేసిన ఈ ప్రచార చిత్రం శుద్ధి చేసిన డిజైన్, ఆవిష్కరణ సారాంశాన్ని సంగ్రహిస్తూ, స్థలాలను పునర్నిర్వచించడంలో ఎకోలింక్ పాత్రను బలోపేతం చేస్తుంది. ప్రతి ఫ్రేమ్ డిటెయిల్స్ కు శ్రద్ధను హైలైట్ చేస్తూ, తీర్చిదిద్దిన రూపాలను, సొగసైన ఫినిషింగ్ ల నుంచి కదలిక అప్రయత్నమైన ఫ్లూయిడిటీ, డిజైన్, పనితీరును సజావుగా మిళితం చేస్తోంది.

ఈ క్యాంపెయిన్ ను ప్రారంభిస్తున్న సందర్భంలో గ్రేటర్ ఇండియాలోని సిగ్నిఫై స్ట్రాటజీ అండ్ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ గుప్తా మాట్లాడుతూ, "ఎకోలింక్ తో, మా బిఎల్‌డిసి ఫ్యాన్స్ సిరీస్ వంటి మా ఉత్పత్తులతో ప్రతి ఇంటికి పనితీరు, శైలి మరియు స్థిరత్వాన్ని తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. మా 'ఫ్యాన్స్ రీఇమాజిన్డ్' క్యాంపెయిన్ నేటి వినియోగదారుల అవగాహనను ప్రతిబింబిస్తుంది.

వారు సమర్థవంతమైన, జీవనశైలి–ఆధారిత, వారి కోసం రూపొందించబడిన ఉత్పత్తులను కోరుకుంటారు. తెలివైన డిజైన్, ఆవిష్కరణలను సమర్థించే బ్రాండ్ గా ఎకోలింక్ స్థానాన్ని బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. మా బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్నతో మళ్లీ భాగస్వామ్యం కొనసాగించడం ద్వారా స్మార్ట్, స్థిరమైన జీవనం, ఈ దృష్టిని జీవితానికి తీసుకురావడానికి మాకు వీలు కల్పిస్తుంది" అని వివరించారు.

రష్మిక మందన్న మాట్లాడుతూ, "ఎకోలింక్ క్యాంపెయిన్ లో మళ్లీ భాగం అవుతున్నందుకు నేను నిజంగా ఉత్సాహంగా ఉన్నాను. సిగ్నిఫైతో పనిచేయడం ప్రతిసారీ గొప్పగా ఉంటుంది. ఈ ఫ్యాన్ల సామర్థ్యాన్ని ఆలోచనాత్మకమైన డిజైన్, సామర్థ్యం, పనితీరుతో ఎలా మిళితం అవుతుందో తెలుసుకోవడం చక్కగా అనిపిస్తుంది.

## హైదరాబాద్‌లో కోనే ఇండియా సెంట్రల్ రీజినల్ కార్యాలయం



ప్రపంచ అగ్రగామి అయిన కోనే ఎలివేటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తన సెంట్రల్ రీజినల్ కార్యాలయాన్నిసోమవారం హైదరాబాద్ లో ప్రారంభించింది. ఈ కార్యాలయాన్నికోనే ప్రెసిడెంట్, సీఈఓ ఫిలిప్ డెలోర్మ్, కోన్ ఇండియా, దక్షిణాసియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ గోసైన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈఓ ఫిలిప్ డెలోర్మ్ మాట్లాడుతూ "భారతదేశ పట్టణ వృద్ధి బహుముఖంగా సాగుతోంది. ఇప్పటికే స్థిరపడిన నగరాలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ కేంద్రాలు రెండింటిలోనూ బలమైన పురోగతి కనిపిస్తోంది. మా సెంట్రల్ రీజియన్ ఏర్పాటు, సుస్థిర, ప్రజల–కేంద్రీకృత పట్టణ అభివృద్ధికి మద్దతు ఇస్తూనే, పలు రాష్ట్రాలలో ఉన్న వినియోగదారులకు మరింత సమీపంగా, చురుకుగా, స్థిరత్వంతో సేవలు అందించే కోనే ఇండియా సామర్థ్యా న్ని బలోపేతం చేస్తుంది అన్నారు. ఈ ప్రాంతీయ సెటప్ రాష్ట్రాలలోని కస్టమర్లు,భాగస్వాములతో మరింత దగ్గరగా పనిచేయడానికి, స్థానిక అవసరాలకు వేగంగా స్పందించడానికి, భద్రత, కస్టమర్ కేంద్రీకృతత, స్థిరత్వానికి ప్రాధాన్యతనిచ్చే ఉత్పత్తులను అందించడానికి మాకు వీలు కల్పిస్తుంది" అని అన్నారు. కోనే ఎలివేటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్. 8వ అంతస్తు, ప్రణవ గ్రూప్, హర్ష టయోటా షోరూమ్ పక్కన, కొత్తగూడ లో ఉందని, వినియోగదారులు సంప్రదించవచ్చని తెలిపారు.

## కొత్త ఒప్పో రెనో పదిహేను శ్రేణితో ప్రయాణ చిత్రీకరణ విప్లవం



భారతదేశంలో యువ ప్రయాణికులు మరియు చిత్రీకరణాభిమానుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒప్పో సంస్థ రెనో పదిహేను శ్రేణిని విడుదల చేసింది. ఆధునిక కెమెరా వ్యవస్థ, కృత్రిమ మేధస్సు ఆధారిత చిత్ర సవరణ సాధనాలు, ఆకర్షణీయ–ంమైన రూపకల్పనతో ఈ శ్రేణి ప్రత్యేకతను సంతరించుకుంది. తొలిసారిగా చిన్న పరిమాణంలోనే శక్తివంతమైన పనితీరును అందించే ప్రో మినీ రూపం ప్రవేశపెట్టబడింది. అధిక స్పష్టత గల ప్రధాన కెమెరా, దూర చిత్రీకరణకు అనుకూల లెన్స్‌లు, సహజ రంగులను అందించే శుద్ధ స్వర సాంకేతికతతో ప్రయాణ దృశ్యాలు స్పష్టంగా బంధించవచ్చు. సన్నని అయినప్పటికీ బలమైన నిర్మాణం, నీరు మరియు ధూళి నిరోధకత, దీర్ఘకాల బ్యాటరీ మరియు వేగవంతమైన ఛార్జింగ్ వంటి లక్షణాలు రోజువారీ వినియోగానికి తోడ్పడతాయి. పాప్‌అవుట్ వంటి సృజనాత్మక ఫీచర్లు ఫోటోలను మరింత ఆకర్షణీయంగా మార్చి సామాజిక మాధ్యమాల్లో పంచుకునే అనుభూతిని పెంచుతాయి. అదనంగా టాబ్లెట్ మరియు వైర్లెస్ ఇయర్‌బడ్స్‌ను పరిచయం చేస్తూ ఒప్పో తన అనుసంధానిత పరికరాల వ్యవస్థను విస్తరించి ఆధునిక జీవనశైలికి సమగ్ర పరిష్కారాలను అందిస్తోంది.

## పశుసంపద ఆరోగ్యానికి యాంటీబయోటిక్ రహిత స్థిర పరిష్కారాలు

VITULOMICS

గుంటూరు కేంద్రంగా పనిచేస్తున్న ఒక నూతన సంస్థ పశుసంపద ఆరోగ్య రంగంలో కీలక మార్పుకు దారితీస్తోంది. పెరుగుతున్న యాంటీబయోటిక్ నిరోధకత సమస్యను ఎదుర్కొనే లక్ష్యంతో, శాస్త్రీయ ఆధారాలతో కూడిన సహజ మరియు జీవ ఆధారిత చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. పాలు ఇచ్చే పశువుల్లో వచ్చే తీవ్రమైన వాపు వ్యాధులు, దూడల్లో విరేచనాలు వంటి సమస్యలు రైతులకు భారీ నష్టాలను కలిగిస్తుండగా, వాటికి ఇప్పటివరకు అధికంగా వాడుతున్న మందులు దీర్ఘకాలంలో జంతు మరియు మానవ ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో, దుష్ప్రభావాలు లేకుండా, లక్ష్యితంగా పనిచేసే ప్రత్యామ్నాయ చికిత్సలతో పశువుల ఆరోగ్యాన్ని కాపాడడమే ఈ సంస్థ లక్ష్యం. రైతులకు మెరుగైన పాల నాణ్యత, ఆర్థిక స్థిరత్వం అందించడంతో పాటు వ్యవసాయంలో మందుల దుర్వినియోగాన్ని తగ్గించి ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడంలో ఇది సహకరిస్తోంది. వేగవంతమైన వృద్ధికి తోడ్పడే శిక్షణ కార్యక్రమాల మద్దతుతో, ఈ ప్రయత్నం స్థిరమైన మరియు విస్తృతంగా అమలు చేయగల భవిష్యత్తు వైపు పశుసంపద ఆరోగ్య రంగాన్ని నడిపిస్తోంది.

## వర్ల్‌పూల్ నుంచి ఎక్స్‌పర్ట్ కేర్ వాషింగ్ మెషీన్



గృహోపకరణాలలో అగ్రగామి అయిన వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, అత్యాధునిక ఓజోన్ ఎయిర్ రిఫ్రెష్ టెక్నాలజీతో కూడిన వర్ల్‌పూల్ ఎక్స్‌పర్ట్ కేర్ ఫ్రంట్–లోడ్ వాషింగ్ మెషీన్‌లను ఆవిష్కరించింది. శుభ్రతతో పాటు దుస్తుల మన్నికకు ప్రాధాన్యం ఇచ్చే వినియోగదారుల కోసం రూపొందించిన ఈ శ్రేణి, సున్నా సంకోచం మరియు సున్నా రంగు ఫేడింగ్‌లితో మెరుగైన ఫాబ్రిక్ కేర్‌ను అందిస్తుంది. ఈ టెక్నాలజీ నీరు లేదా డిటర్జెంట్ అవసరం లేకుండా ఓజోన్ వాయువు ద్వారా దుస్తులను సున్నితంగా రిఫ్రెష్ చేస్తూ, దుర్వాసనలను తొలగించడంతో పాటు 99.9% వరకు బ్యాక్టీరియా, అలెర్జెన్లు మరియు వైరస్‌లను తగ్గిస్తుంది. బ్లేజర్లు, చీరలు, పార్టీ వేర్ వంటి డ్రై–క్లీన్–ఓన్లీ దుస్తులకు ఇది ప్రత్యేకంగా అనుకూలం. ఈ ఆవిష్కరణపై వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ నకుల్ తివారీ మాట్లాడుతూ, "నేటి వినియోగదారులు శుభ్రతతో పాటు దుస్తుల దీర్ఘాయుష్కతను కూడా కోరుకుంటున్నారు. ఓజోన్ ఎయిర్ రిఫ్రెష్ టెక్నాలజీ ద్వారా నీరు లేదా డిటర్జెంట్ లేకుండా దుస్తులను తాజాగా ఉంచుతూ, ఫాబ్రిక్ నాణ్యతను కాపాడగలిగే పరిష్కారాన్ని మేము అందిస్తున్నాము" అని తెలిపారు. అదనంగా, ఈ శ్రేణి శక్తివంతమైన వాష్ పనితీరుతో 100 వరకు కఠినమైన ఎండిన మరకలను తొలగిస్తుంది. ఫ్రెష్ కేర్, స్టీమ్ వాష్, 6వ సెన్స్ టెక్నాలజీ, జీరో ప్రెజర్ ఫిల్ వంటి ఫీచర్లు రోజువారీ లాండ్రీకి మరింత సౌలభ్యం అందిస్తాయి.

## వారసత్వ సంపదకు సులభ భీమా ప్రణాళిక పరిష్కారం

ICICI PRUDENTIAL
LIFE INSURANCE

దేశంలో పెరుగుతున్న ఆదాయం మరియు ఆయుష్షు నేపథ్యంలో కుటుంబ భవిష్యత్తును భద్రపరచాలనే అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక కొత్త జీవన భీమా ప్రణాళికను ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా తొంభై తొమ్మిది సంవత్సరాల వయస్సు వరకు నెలనెలా పెరుగుతూ వచ్చే జీవన రక్షణ లభిస్తుంది. పాలసీదారుడి అనూహ్య మరణం సంభవించినప్పుడు, మొత్తం రక్షణ మొత్తం పన్ను మినహాయింపుతో నామినీలకు అందించబడటం వల్ల సంపద బదిలీ సులభంగా, నిర్బంధాల్లేకుండా జరుగుతుంది. పాలసీ కాలాన్ని పూర్తిగా పూర్తి చేస్తే చెల్లించిన ప్రీమియాలు తిరిగి లభించడం మరో ప్రత్యేకత. అదనంగా, కొన్ని సంవత్సరాల తరువాత ఉచిత ఆరోగ్య పరీక్షల సౌకర్యం కల్పించి ఆరోగ్య పర్యవేక్షణకు తోడ్పడుతుంది. ఈ విధంగా, కుటుంబ వారసత్వాన్ని కాపాడుతూ తదుపరి తరానికి ఆర్థిక భద్రత మరియు స్థిరత్వాన్ని అందించే సమగ్ర పరిష్కారంగా ఈ ప్రణాళిక రూపుదిద్దుకుంది.

## అమెజాన్ బిజినెస్ రిపబ్లిక్ డే సేల్ ఆఫర్లు




అమెజాన్ బిజినెస్ భారతదేశంలో చిన్న, మధ్య, పెద్ద వ్యాపారాల కోసం ప్రత్యేక రిపబ్లిక్ డే సేల్ నిర్వహిస్తోంది. ఈ సేల్‌లో ఆఫీస్ ఫర్నిచర్, ప్యాకేజింగ్ సరఫరాలు, పరిశ్రమ ఉపకరణాలు, ల్యాప్‌టాప్‌లు, మానిటర్లు, సెక్యూరిటీ కెమెరాలు మరియు ఇతర ఐటి పరికరాలపై భారీ తగ్గింపులు లభిస్తున్నాయి. బహుళ యూనిట్ల కొనుగోలుపై అదనపు రాయితీలు కూడా అందించబడుతున్నాయి, అలాగే ముందస్తు చెల్లింపులపై కాష్‌బ్యాక్ పొందవచ్చు.కస్టమర్లు వివిధ వర్గాల ఉత్పత్తులపై అత్యుత్తమ ధరలలో కొనుగోలు చేయవచ్చు. ఉదాహరణకు, ఆఫీస్ చైర్స్, ప్యాకేజింగ్ సరఫరాలు 80% తగ్గింపుతో, మానిటర్లు, సెక్యూరిటీ కెమెరాలు 60% తగ్గింపుతో లభిస్తాయి. పరిశ్రమ, ఆడియో పరికరాలు, గృహ వాడకపు ఉత్పత్తులు, ప్రయాణ సరఫరాలు వంటి విభాగాలలో కూడా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి. వ్యాపార ఖాతాదారులు యుద్యం మరియు ఎఫచవతీతీచసచవతీతీచఏఐ లైసెన్స్ ద్వారా సైన్ అప్ చేసి, ఈ సేల్ యొక్క ప్రయోజనాలను పొందవచ్చు.

## జియోహాట్‌స్టార్ కొత్త మాసిక పథకాలు పరిచయం



జియోహాట్‌స్టార్ 2026 జనవరి 28 నుండి కొత్త మాసిక పథకాలను అందిస్తుంది, ఇది మొబైల్, సూపర్ మరియు ప్రీమియం లెవల్స్‌లో లభిస్తుంది. కొత్త పథకాలు వినియోగదారులకు ఎక్కువ ఎంపిక మరియు సౌలభ్యాన్ని ఇస్తాయి, చిన్నతనపు మొబైల్ వినియోగం నుండి పెద్ద కంనెక్టెడ్ టీవీ స్క్రీన్‌లో కుటుంబ వినోదం వరకు. మాసిక పథకాలు క్వార్టర్‌లీ మరియు వార్షిక పథకాలతో పాటు అందుబాటులో ఉంటాయి, తద్వారా కొత్త సభ్యులు తమ అవసరాలకు తగిన విధంగా ప్లాన్లను ఎంచుకోవచ్చు.కొత్త సూపర్ మరియు ప్రీమియం పథకాలు హాలీవుడ్ కంటెంట్‌ను బేస్ ప్యాక్‌లో కలుపుతూ, మొబైల్ వినియోగదారులు ఆప్షనల్ అడ్–ఆన్ ద్వారా మాత్రమే హాలీవుడ్ చూడగలరు. ప్రస్తుత సభ్యుల కోసం, ఆటో–రిన్యువల్ కొనసాగితే ప్రస్తుత ధరలు మరియు లాభాలు మారవు. జియోహాట్‌స్టార్ 1 బిలియన్ డౌన్లోడ్లు, 450 మిలియన్ల నుంచి పైగా మాసిక యాక్టివ్ వినియోగదారులను చేరి, వివిధ భాషలలో 3 లక్షల గంటల కంటెంట్ అందిస్తున్నది. కొత్త సబ్‌స్క్రిప్షన్ ఫ్రేమ్‌వర్క్ పెద్ద స్క్రీన్ అనుభవాలను, మొబైల్ ఆధారిత వినియోగాన్ని మరియు ప్రీమియం కంటెంట్ పెట్టుబడులను మద్దతు ఇస్తుంది.కొత్త మాసిక పథకాల పరిచయం ద్వారా జియోహాట్‌స్టార్ వినియోగదారులకు అనుకూలమైన లైవ్–క్రీడలు, ప్రీమియం సినిమాలు, షోస్ మరియు ఇంటర్నేషనల్ కంటెంట్‌ను అనుభవించడానికి అవకాశాన్ని పెంచింది. మొబైల్ పథకంలో హాలీవుడ్ కంటెంట్ అదనపు అడ్–ఆన్ ద్వారా మాత్రమే అందించబడుతుంది, అయితే సూపర్ మరియు ప్రీమియం పథకాలలో అన్ని కంటెంట్ ప్లాట్ఫారమ్‌లలో అందుబాటులో ఉంటాయి. పథకాల ధరలు రూ. 79 నుండి ప్రారంభమై, వినియోగదారులు తక్కువ ఖర్చుతో ఎక్కువ స్క్రీన్ అనుభవాన్ని పొందగలుగుతారు.జియోహాట్‌స్టార్ ప్లాట్‌ఫారమ్ ఆడియో–విజువల్ కంటెంట్‌లో విస్తృత పరిధిని కలిగింది, ఇందులో 100ం ఛానల్స్, ఫ్లాగ్‌షిప్ ఒరిజినల్స్, బ్లాక్‌బస్టర్ ఫిల్మ్స్, కిడ్స్ మరియు ఫ్యామిలీ లైబ్రరీలు, అనిమే హబ్ మరియు అంతర్జాతీయ కాంటెంట్ కూడా ఉన్నాయి.




# హైవేకు 500మీటర్ల పరిధిలో మద్యం షాపులు

**రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం స్టే-రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు**



న్యూఢిల్లీ : జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో మద్యం షాపుల తొలగింపుపై సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులపైన ఉన్న వైన్ షాపులను తొలగించడం లేదా తరలించాలంటూ రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశించింది.

**రోడ్డు ప్రమాద మరణాలపై సుప్రీం ఆందోళన**

హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని చెప్పిన సుప్రీం, కానీ తీర్పుపై సమగ్ర అధ్యయనం అవసరమని అభిప్రాయపడింది. రోడ్డు ప్రమాద మరణాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు, నిజానికి చాలా మరణాలు జరిగాయని పేర్కొంది. మద్యం మత్తులో వాహనం నడపడం పెను ప్రమాదానికి దారి తీస్తుందని చెప్పింది. భవిష్యత్తులో మద్యం విధానాన్ని రూపొందించే క్రమంలో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. 2025 నవంబర్ 24న రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రామ్ స్వరూప్ యాదవ్ దాఖలు చేసిన పిటిషన్ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

**ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయన్న సుప్రీం**

ఈ సమస్య చాలా సున్నితమైనదని, పరిష్కారం కోసం కొన్ని విధానపర నిర్ణయాలను అమలు చేయాల్సి ఉంటుందని సుప్రీం కోర్టు పేర్కొంది. మద్యం వినియోగం, హైవేలపై ప్రమాదాలతో ముడిపడి ఉన్న మరణాలు ఒక ప్రధాన ప్రజా భద్రతా సమస్యగా మిగిలిపోయాయని ధర్మాసనం అభిప్రాయపడింది. దీని పరిష్కారానికి సమగ్ర విధానపర నిర్ణయం అవసరమని చెప్పింది.

**రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే**

మరోవైపు హైకోర్టు ఉత్తర్వును అమలు చేయడానికి అనుమతిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పిటిషనర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదించారు. ఏ పక్షానికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండానే ఈ ఉత్తర్వును జారీ చేశారని పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టుకు చెప్పారు. ఈ క్రమంలోనే రాజస్థాన్ ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అనేక నగరాలు, పట్టణాలు జాతీయ లేదా రాష్ట్ర రహదారులపై మద్యం దుకాణాలు ఉన్నాయన్నారు. 500 మీటర్ల నియమాన్ని పూర్తిగా అమలు చేయడం వల్ల పెద్ద పట్టణ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు తొలగిపోతాయని కోర్టుకు తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఎలాంటి మద్యం దుకాణాలు ఉండకూడదని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించిందని గుర్తు చేశారు. అయితే ఈ రహదారులు నగరాలు, పట్టణాల గుండా వెళ్లే చోట ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. ఈ క్రమంలోనే మున్సిపల్ పరిధిలో మద్యం దుకాణాలపై అలాంటి నిషేధం ఉండదని ఆ ఉత్తర్వులపై తర్వాత స్పష్టత ఇచ్చారని వివరించారు. ఈ ఉత్తర్వు అమలులో ఆచరణాత్మక ఇబ్బందులను లెవనెత్తిన ఆయన, దానిని నిలిపివేయాలని పిటిషన్‌కు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెండు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది.

**రెండు నెలల్లో తొలగించాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశాలు**

అంతకుముందు హైవేలను లిక్కర్ ఫ్రెండ్లీ కారిడార్‌లుగా మార్చారంటూ రాజస్థాన్ ప్రభుత్వాన్ని హైకోర్టు విమర్శించింది. రోడ్డు ప్రమాద మరణాలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 1,102 మద్యం దుకాణాలను తొలగించడం లేదా మరో చోటుకు తరలించాలని ఆదేశించింది. మున్సిపల్, స్థానిక సంస్థలు లేదా చట్టబద్ధమైన అభివృద్ధి సంస్థల పరిధిలోకి వచ్చినా రాకపోయినా, రెండు నెలల్లోగా తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పింది. ఇంకా ప్రయాణికులకు కనిపించే విధంగా రహదారులపై మద్యం అమ్మకాలను ప్రోత్సహించే ఎలాంటి సైన్‌బోర్డులు, హోర్డింగ్‌లు లేదా ప్రకటనలు ఉండకూడదని స్పష్టం చేసింది.

# ప్రజాస్వామ్య పాలన, ఎన్నికల పద్ధతులపై చర్చ

**- ఐఐసీడీఈఎం సదస్సు నిర్వహించనున్న ఎన్నికల సంఘం - జనవరి 21 నుంచి మూడు రోజుల పాటు సదస్సు**




న్యూఢిల్లీ : జనవరి 21-23 వరకు భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐసీడీఈఎం)-2026 జరగనుంది. ఈ సదస్సులో 70కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో మూడు రోజుల పాటు జరగనున్న ఐఐసీడీఈఎం కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య పాలన, ఎన్నికల పద్ధతులపై జరిగే చర్చలో ప్రపంచ పటంలో భారత్ కేంద్ర బిందువుగా నిలవనుంది. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదలైంది.

పత్రికా ప్రకటన ప్రకారం, ప్రజాస్వామ్యం, ఎన్నికల నిర్వహణ రంగంలో భారత్ నిర్వహించే అతిపెద్ద ప్రపంచ సదస్సుగా ఐఐసీడీఈఎం- 2026 నిలవనుంది. ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 100 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ సంస్థల ప్రతినిధులు, భారత్‌లోని విదేశీ రాయబార కార్యాలయాల ప్రతినిధులు, అలాగే ఎన్నికల రంగంలోని విద్యావేత్తలు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నికల నిర్వహణ సంస్థలు (ఈఎంబీ) మధ్య ఆలోచనలు, ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణల మార్పిడిని సులభతరం చేయడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం.

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మిగతా ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలతో కలిసి జనవరి 21న ప్రారంభ సమావేశంలో ప్రతినిధులను స్వాగతించి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో సాధారణ, ప్లీనరీ సమావేశాలు ఉంటాయి. వీటిలో ఎలక్షన్ మేనేజ్‌మెంట్ బాడీలు (ఈఎంబీ) నాయకుల ప్లీనరీ, వర్కింగ్ గ్రూప్ సమావేశాలు, ప్రపంచ ఎన్నికల సవాళ్లు, ఆదర్శ అంతర్జాతీయ ఎన్నికల ప్రమాణాలు, ఎన్నికల ప్రక్రియలలో ఆవిష్కరణలు, ఉత్తమ పద్ధతులపై చర్చలు జరుగుతాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల కమిషనర్ల నేతృత్వంలో చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలలో నాలుగు ఐఐటీలు, ఆరు ఐఐఎంలు, 12 జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు (ఎన్‌ఎల్‌యూలు), ఐఐఎంసీతో సహా ప్రముఖ విద్యా సంస్థలు కూడా పాల్గొంటాయి.

**ఈఎంబీలతో 40కిపైగా ద్వైపాక్షిక సమావేశాలు**

ప్రపంచవ్యాప్తంగా ఎలక్షన్ మేనేజ్‌మెంట్ బాడీలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లపై చర్చలు, సహకారాన్ని పెంపొందించడానికి ఈసీఐ మరో కీలక కార్యక్రమం చేపట్టనుంది. భారత ఎన్నికల కమిషన్ ఈఎంబీలతో 40కి పైగా ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహించనుంది. ఈ కార్యక్రమం సందర్భంగా ఈసీఐ అన్ని ఎన్నికల సంబంధిత సమాచారం, సేవల కోసం ఈసీఐ వన్-స్టాప్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన ఈసీఐనెట్‌ను ప్రారంభించనుంది. భారతదేశ ఎన్నికల స్థాయి, కార్యక్రమాలదేశవ్యాప్తంగా

**ఎస్ఐఆర్- ఈసీపై విపక్షాలు విమర్శలు**

ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం దేశంలో తొలుత బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టింది. అప్పట్లో ఈ ప్రక్రియ వివాదస్పదమైంది. ఆ తర్వాత బంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, గోవా, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి చేపడుతోంది.

ఇప్పటికే ఇందులో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాను విడుదల చేసింది.

అయితే ఎస్ఐఆర్‌ను తొలి నుంచి దేశంలోని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇది నిజమైన ఓటర్లను తొలగించే ప్రక్రియ అని ఆరోపిస్తున్నాయి. ఈసీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుమ్మక్కయ్యాయని విమర్శిస్తున్నాయి. లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అయితే ఏకంగా ఓట్ చోరీ అని ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రెస్‌మీట్‌లలోనూ భారత ఎన్నికల సంఘం, బీజేపీ సర్కార్‌పై మండిపడ్డారు.ఫై ఒక ప్రదర్శనతో పాటు, 2024 లోక్‌సభ ఎన్నికలపై రూపొందించిన ఇండియా డిసైడ్స్ అనే సిరీస్‌ను కూడా ప్రదర్శించనున్నారు.

**దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్- ఈసీపై విపక్షాలు విమర్శలు**

ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం దేశంలో తొలుత బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టింది. అప్పట్లో ఈ ప్రక్రియ వివాదస్పదమైంది. ఆ తర్వాత బంగాల్, తమిళనాడు, కేరళ, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, గోవా, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి చేపడుతోంది. ఇప్పటికే ఇందులో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అయితే ఎస్ఐఆర్‌ను తొలి నుంచి దేశంలోని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇది నిజమైన ఓటర్లను తొలగించే ప్రక్రియ అని ఆరోపిస్తున్నాయి. ఈసీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుమ్మక్కయ్యాయని విమర్శిస్తున్నాయి. లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అయితే ఏకంగా ఓట్ చోరీ అని ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రెస్‌మీట్‌లలోనూ భారత ఎన్నికల సంఘం, బీజేపీ సర్కార్‌పై మండిపడ్డారు.

# రష్యా నుంచి గ్రీన్‌లాండ్‌కు విముక్తి కల్పిస్తాం

**నాటో కూటమిలో పెరుగుతున్న చీలిక-గ్రీన్‌లాండ్‌పై బెట్టువీడని ప్రెసిడెంట్ ట్రంప్ -**

**- గ్రీన్‌లాండ్‌ను అమెరికా తీసుకుంటామంటే కుదరదు అంటున్న ఐరోపా దేశాలు**

**- దావోస్ డబ్ల్యూఈఎఫ్ సదస్సు వైపు అందరి చూపు**

వాషింగ్టన్ : నాటో కూటమిలో చీలిక క్రమంగా పెరుగుతోంది. డెన్మార్క్ దేశంలోని గ్రీన్‌లాండ్ ద్వీపంపై అమెరికా వైట్‌హౌస్ సంచలన ప్రకటన విడుదల చేసింది. ఇక రష్యా ముప్పు నుంచి గ్రీన్‌లాండ్‌కు విముక్తిని కల్పిస్తామని వెల్లడించింది. రష్యా నుంచి గ్రీన్‌లాండ్‌కు ముప్పు ఉందని గత 20 ఏళ్లుగా నాటో కూటమి చెబుతున్నా డెన్మార్క్ పట్టించుకోలేదని ఆరోపించింది. గ్రీన్‌లాండ్ భద్రత కోసం ఇప్పటిదాకా డెన్మార్క్ ఏమీ చేయలేకపోయిందని వైట్‌హౌస్ పేర్కొంది. ఇక గ్రీన్‌లాండ్‌కు భద్రత కల్పించే సమయం వచ్చేసిందని, ఆ పనిని చేస్తామని స్పష్టం చేసింది. ఈమేరకు సందేశంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ట్వీట్ క్లిప్పింగ్‌తో వైట్‌హౌస్ సోమవారం ఉదయం ఈ ట్వీట్ చేసింది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో సోమవారం నుంచి జనవరి 23 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సు సందర్భంగా ట్రంప్‌తో నాటో సెక్రెటరీ జనరల్ మార్క్ ర్యూట్ భేటీ కానున్న వేళ వైట్‌హౌస్ ప్రకటన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

**గ్రీన్‌లాండ్‌ను అమెరికా తీసుకుంటామంటే కుదరదు : ఐరోపా దేశాలు**

డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్ ద్వీపం తమ వ్యూహాత్మక ఆర్థిక, భద్రతా ప్రయోజనాలకు ముఖ్యమైందని, దాన్ని అమెరికా తీసుకుంటామంటే కుదరదని ఐరోపా దేశాలు వాదిస్తున్నాయి. గ్రీన్‌లాండ్ ముమ్మాటికీ డెన్మార్క్ దేశ భూభాగమే అని అవి తేల్చి చెబుతున్నాయి. ఈవిషయంలో మిత్రదేశం డెన్మార్క్‌కు అండగా నిలుస్తామని అంటున్నాయి. ఈమేరకు డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్, యూకే, జర్మనీ ఇప్పటికే ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇటీవలే గ్రీన్‌లాండ్‌లో డెన్మార్క్-ఐరోపా దేశాలు కలిసి నిర్వహించిన ఆర్కిటిక్ ఎండ్యురన్స్ సంయుక్త సైనిక విన్యాసాలు ఏ దేశాన్నీ హెచ్చరించేందుకు కానే కాదని తేల్చి చెప్పాయి. కేవలం డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రజలకు పూర్తి సంఘీభావంగా నిలిచేందుకే ఆ విన్యాసాలు చేసినట్లు 8 ఐరోపా దేశాలు స్పష్టం చేశాయి.

**ఆ 8 ఐరోపా దేశాలపై సుంకాలు : ట్రంప్**

గ్రీన్‌లాండ్‌పై ఐరోపా దేశాల సంయుక్త ప్రకటన విని అగ్గి మీద గుగ్గిలమైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకునేందుకు అంగీకారం తెలిపే వరకు ఆ 8 ఐరోపా దేశాలపై దిగుమతి సుంకాలను విధిస్తామని ట్రంప్ వెల్లడించారు. గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికాతో విభేదిస్తే 2026 ఫిబ్రవరి 1 నుంచి ఆ ఎనిమిది ఈయూ దేశాలపై 10 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. ఈ సుంకాలు 2026 జూన్ 1 నుంచి 25 శాతానికి పెరుగుతాయన్నారు. ఒకవేళ గ్రీన్‌లాండ్‌పై తమతో ఒప్పందానికి డెన్మార్క్ అంగీకరించకుంటే, తామే గ్రీన్‌లాండ్‌ను తీసుకుంటామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. అమెరికా జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం గ్రీన్‌లాండ్‌ను చైనా, రష్యాల బారి నుంచి కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.



**ట్రంప్‌కు నాటో సెక్రెటరీ జనరల్ ఫోన్ కాల్**

ఈపరిణామాల నేపథ్యంలో ఆదివారం రోజు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నాటో సెక్రెటరీ జనరల్ మార్క్ ర్యూట్ ఫోన్ కాల్ చేశారు. గ్రీన్‌లాండ్, ఆర్కిటిక్ ప్రాంతంలోని భద్రతా పరిస్థితుల గురించి ట్రంప్‌కు ఆయన వివరించారు. ఈవివరాలతో ఎక్స్ వేదికగా మార్క్ ర్యూట్ ఒక ట్వీట్ చేశారు. గ్రీన్‌లాండ్ అంశంపై ట్రంప్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. ఈవారం(జనవరి 19 - 23) దావోస్‌లో డబ్ల్యూఈఎఫ్ సదస్సు సందర్భంగా ట్రంప్‌తో భేటీ అవుతానని నాటో సెక్రెటరీ జనరల్ తెలిపారు. అయితే ట్రంప్‌తో ఫోన్ కాల్‌లో ఇంకా ఏయే అంశాలపై చర్చించారనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అందుకే ఇప్పుడు అందరి చూపు డబ్ల్యూఈఎఫ్ సదస్సుపై ఉంది. అక్కడ నాటో సెక్రెటరీ జనరల్, ట్రంప్ భేటీలో ఏ నిర్ణయానికి వస్తారు ? గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎలాంటి వైఖరిని తీసుకుంటారు ? రష్యా ముప్పు నుంచి ఇక గ్రీన్‌లాండ్‌కు విముక్తిని కల్పిస్తామని వైట్ హౌస్ చేసిన తాజా ప్రకటన అర్థమేంటి ? గ్రీన్‌లాండ్ స్వాధీనానికి అమెరికా యత్నిస్తే ఐరోపా దేశాలు ఏం చేస్తాయి ? అనేది తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచిచూడాల్సిందే.

# ఖమేనీపై దాడి అంటే యుద్ధమే

**-అమెరికాకు ఇరాన్ అధ్యక్షుడు వార్నింగ్ ం- - 4000కు చేరిన నిరసనల మృతుల సంఖ్య**



వాషింగ్టన్ : ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీపై దాడి చేస్తే అది పూర్తి స్థాయి యుద్ధానికి దారి తీస్తుందని అమెరికాకు దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ హెచ్చరించారు. ఇరాన్‌లో నెలకొన్న సంక్షోభ పరిస్థితులకు అమెరికా, దాని మిత్రదేశాల విధించిన అమానుష ఆంక్షలే ప్రధాన కారణమని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని చెప్పిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.

ఇరాన్ ప్రజలు జీవన కష్టాలు ఎదుర్కొంటున్నారంటే దానికి ప్రధాన కారణం అమెరికా ప్రభుత్వం, దాని మిత్రదేశాలు సంవత్సరాలుగా విధిస్తున్న ఆర్థిక ఆంక్షలే" అని పేర్కొన్నారు. మన దేశ సుప్రీం లీడర్‌పై ఎలాంటి దాడి జరిగినా అది ఇరాన్ దేశంపై యుద్ధం ప్రకటించినట్టే. దీనిని మేము సహించబోం అని పెజెష్కియాన్ స్పష్టం చేశారు.

మరోవైపు నిర్బంధంలో ఉన్నవారికి ఉరిశిక్ష విధించే అంశంలో ముందుకెళు తామని ఇరాన్ న్యాయశాఖ అధికారి ప్రతినిధి తెలిపారు. కొన్ని కేసులను మోహరబ్ కింద నమోదు చేశామని వాటి విషయంలో చట్టం ప్రకారం నడుచుకుంటామని చెప్పారు. ఇరాన్ చట్టంలో మోహరబ్‌ను దేవునిపై యుద్ధంగా పేర్కొన్నారు. మోహరబ్ కింద కేసు నమోదైతే ఇరాన్ చట్టం ప్రకారం ఉరిశిక్ష విధిస్తారు.

**ఖమేనీ అధికారం నుంచి దిగాల్సిన సమయం వచ్చింది : ట్రంప్**

ఆదివారం ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఇరాన్ ప్రజలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. అక్కడ కొనసాగుతోన్న హింసకు ఖమేనీనే కారణమని ఆరోపించారు. నాయకుడి స్థానంలో ఉన్న ఖమేనీ వేలాది మంది ప్రజలను చంపుతూ, తన దేశాన్ని తానే నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఆయనకు నాయకత్వం కట్టబెట్టింది ఇటువంటి భయాలు, మరణాలు సృష్టించడానికి కాదని పేర్కొన్నారు. ఇంతమంది ప్రాణాలు తీసిన సుప్రీం లీడర్ ఇరాన్‌ను పాలించడానికి అనర్హుడని పేర్కొన్నారు. ఇక ఆయన అధికారం నుంచి దిగిపోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇరాన్‌కు కొత్త నాయకుడిని ఎన్నుకోవాలని ఆ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

**4వేల మంది మృతి**

ఇదిలా ఉండగా, అమెరికాలో ఉన్న మానవ హక్కుల సంస్థ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ () తాజాగా విడుదల చేసిన గణాంకాలు కలవరపెడుతున్నాయి. ఇరాన్‌లో కొనసాగుతున్న నిరసనలలో ఇప్పటివరకు కనీసం 3,919 మంది మరణించినట్లు సంస్థ ప్రకటించింది. శనివారం వెల్లడించిన 3,308 సంఖ్యతో పోలిస్తే మరణాలు భారీగా పెరిగినట్లు స్పష్టమవుతోంది. వాస్తవ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండొచ్చని సంస్థ అనుమానం వ్యక్తం చేసింది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఇరాన్‌లో ఇది అత్యంత రక్తపాత కాలమని పేర్కొంది. దేశంలో ఉన్న కార్యకర్తల నెట్‌వర్క్ ఆధారంగా ఈ మరణాలను ధృవీకరిస్తున్నామని తెలిపింది. ఇరాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారిక మరణాల సంఖ్యను వెల్లడించలేదు. అయితే శనివారం సుప్రీం లీడర్ ఖమేనీ తొలిసారిగా వేలాది మంది ఈ నిరసనల్లో మరణించినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ హింసకు అమెరికానే కారణమని ఆయన ఆరోపించారు. డిసెంబర్ 28 నుంచి బలహీన ఆర్థిక పరిస్థితులపై ప్రజల్లో వెల్లువెత్తిన అసంతృప్తితో ఈ ఆందోళనలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా ఇప్పటివరకు 24,669 మందిని అరెస్ట్ చేసినట్లు హెచ్‌ఆర్ఏఎన్ఏ వెల్లడించింది. ఇక ట్రంప్ తిరిగి వైట్ హౌస్‌కు వచ్చిన తర్వాత టెహ్రాన్-అమెరికా సంబంధాలు మరింత దిగజారాయి. మ్యాక్సిమమ్ ప్రెజర్ విధానాన్ని కొనసాగిస్తూ ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు మరింత కఠినంగా మారాయి. మాటల యుద్ధం కూడా తీవ్ర స్థాయికి చేరింది. ఇరాన్‌లో జరుగుతున్న అల్లర్లకు అమెరికా, ఇజ్రాయెల్ కుట్రలే కారణమని ఇరాన్ అధికారులు ఇప్పటికే పలుమార్లు ఆరోపించారు. ఈ పరిణామాలన్నీ మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్తతలను పెంచుతున్నాయి.

# అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నం

**ఆర్ఎస్ఎస్, బీజేపీ లపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విసుర్లు**

**కేరళ కాంగ్రెస్ ప్రకటించిన ప్రియదర్శిని సాహిత్య అవార్డును ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఎమ్ లీలావతికి ప్రదానం**



న్యూఢిల్లీ : ఆర్ఎస్ఎస్ , బీజేపీ అధికారాన్ని కేంద్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగ సవరణలు చేశాయన్నారు. వికేంద్రీకృత అధికారంపై కాంగ్రెస్ నమ్మకానికి అది ఉదాహరణ అని తెలిపారు. కేరళ కొచ్చిలో మహాపంచాయత్ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ స్థానిక సంస్థల సభ్యులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కూడా పాల్గొన్నారు. .రాజ్యాంగాన్ని రక్షించడం అంటే అట్టడుగు స్థాయిలో వికేంద్రీకృత పాలనను రక్షించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశంలో ప్రభుత్వం ఏం చేసినా ప్రజలు మౌనంగా ఉండే సంస్కృతి పెరిగిపోతోందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు మౌనంగా ఉంటేనే జాతీయ ఆస్తులను కొందరు పెద్ద వ్యాపారులు నియంత్రించగలరని బీజేపీ కూడా కోరుకుంటోందని రాహుల్ ఆరోపించారు. ప్రజలు మౌనం వీడి ఎన్నికల ద్వారా మాట్లాడాలని సూచించారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే అని మీరు గుర్తుంచుకోవాలి. ఒక పౌరుడికి ఒకే ఓటు అనేది రాజ్యాంగానికి పునాది. ప్రతీ ఒక్క పౌరుడికి మన పరిపాలనలో తన గొంతు వినిపించాలనేది రాజ్యాంగం ఆలోచన. బీజేపీ, ఆర్ఎస్ఎస్, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్న వ్యత్యాసం మీరు కొద్దిగా లోతుగా చూస్తే అర్థమౌతుంది. వారు అధికారాన్ని కేంద్రీకరించడం వైపు నిలబడతారు. కాంగ్రెస్ అధికారాన్ని వికేంద్రీకరించడానికి మద్దతు ఇస్తుందని మీకు తెలుస్తుంది. వారు దేశ ప్రజల నుంచి సమ్మతిని కోరుకుంటారు కానీ దేశ ప్రజల గొంతు వినడానికి ఇష్టపడరు.

## ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లకు ప్రత్యేక అధికారాలు

**డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం కింద చర్యలు తీసుకునే అధికారం**

**ధించిన ఔషధాల విషయంలో తప్పుదారి పట్టించే ప్రకటనలపై కేంద్రం ఆగ్రహం**




న్యూఢిల్లీ : క్యాన్సర్, డయాబెటిస్ వంటి కొన్ని వ్యాధుల చికిత్సకు సంబంధించిన ఔషధాల విషయంలో తప్పుదారి పట్టించే ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఔషధాలకు సంబంధించి తప్పుడు, తప్పుదారి పట్టించే ప్రకటనల విషయంలో ఏదైనా ప్రాంగణంలో సోదాలు జరపడానికి, అక్కడి ఏదైనా రికార్డును స్వాధీనం చేసుకోవడానికి ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా నిర్వాహకులు అధికారాలను ఇచ్చింది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం (అభ్యంతరకర ప్రకటనలు) కింద ఈ చర్యలు తీసుకునే అధికారం ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా నిర్వాహకులకు కేంద్రం ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు జారీ చేసింది. జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలి, డామన్ అండ్ డయ్యూ, పుదుచ్చేరి వంటి కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా నిర్వాహకులకు అధికారాలను అప్పగించింది.

లక్షద్వీప్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలి, డామన్ అండ్ డయ్యూ, పుదుచ్చేరి, జమ్ముకశ్మీర్ వంటి కేంద్రపాలిత ప్రాంతాల నిర్వాహకుడు (లెఫ్టినెంట్ గవర్నర్ లేదా అడ్మినిస్ట్రేటర్) రాష్ట్రపతి నియంత్రణకు లోబడి ఉండాలి. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వారి సంబంధిత కేంద్రపాలిత ప్రాంతాల్లో డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం (అభ్యంతరకర ప్రకటనలు) 1954 (1954లో 21) కింద అధికారాన్ని వినియోగించుకోవాలి. అలాగే విధులను నిర్వర్తించాలని రాష్ట్రపతి ఆదేశించారు. అని కేంద్ర హోం శాఖ ఉత్తర్వులో పేర్కొంది.డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (అభ్యంతరకరమైన ప్రకటనలు) చట్టం- 1954 అనేది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో కనిపించే ఆయుశ్ మందులు, ఇతర మెడిసిన్, ఔషధాలకు సంబంధించిన తప్పుదారి పట్టించే ప్రకటనలు, అతిశయోక్తి వాదనల నిషేధానికి సంబంధినది. ఈ చట్టం గెజిటెడ్ అధికారులు ఏదైనా ప్రాంగణంలోకి ప్రవేశించి అక్కడ సోదాలు జరపడానికి, తప్పుదారి పట్టించే, అనుచిత ప్రకటనలకు సంబంధించిన ఏదైనా రికార్డును పరిశీలించడానికి లేదా స్వాధీనం చేసుకోవడానికి, డిఫాల్ట్ కేసులపై చర్య తీసుకోవడానికి ఇది కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టెనెంట్ గవర్నర్లు లేదా అడ్మినిస్ట్రేటర్‌కు అనుమతిస్తుంది.మధుమేహం, ఊబకాయం, క్యాన్సర్ సహా 54 రకాల వ్యాధులు, రుగ్మతల చికిత్స కోసం కొన్ని ఔషధాల ప్రకటనలను ఈ చట్టం నిషేధిస్తుంది. ఈ వ్యాధులు చట్టం నిషేధించిన షెడ్యూల్ కిందకు వస్తాయి. రోగాల నివారణకు ఔషధాలను ప్రోత్సహించడం లేదా మార్కెటింగ్ చేయకుండా చట్టం ఔషధ కంపెనీలను నిషేధిస్తుంది. చట్టంలో పేర్కొన్న ఏదైనా వ్యాధి, రుగ్మతను నయం చేయడం, తగ్గించడం, చికిత్స చేయడం, నివారణ కోసం ఆ ఔషధాన్ని ఉపయోగించడాన్ని సూచించే ఏదైనా ప్రకటన ప్రచురణలో ఏ వ్యక్తి కూడా పాల్గొనకూడదని పేర్కొంది. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం (అభ్యంతరకర ప్రకటనలు) కింద ఈ చర్యలు తీసుకునే అధికారం ఐదు కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు లేదా నిర్వాహకులకు కేంద్రం ఇచ్చింది. మినహాయింపు కిందకు రారని పేర్కొన్నారు.

# భాజపాకు నూతన సారథి

**జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక**



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ కి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్ ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు.

# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు..

**-స్వయంగా స్వాగతం పలికిన మోదీ**



దిల్లీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది."సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.




## ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోంది

### ఎంపీ రేణుకా చౌదరి మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. పేదల హక్కులను కాలరాసే హక్కు ప్రధాని మోడీకి ఎవరు ఇచ్చారని ఫైర్ అయ్యారు. ప్రజలు బీజేపీ ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే.. అప్పుడు మోడీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అంతేగాకుండా.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి తానే బరిలో ఉంటానని తేల్చి చెప్పారు. నా గెలుపును ఆపే దమ్ము కేటీఆర్ కు ఉందా? అని సవాల్ చేశారు. అనంతరం మహిళల బట్టలపై జరుగుతున్న వివాదంపైనా రేణుకా చౌదరి స్పందించారు. మహిళలు ఎలాంటి బట్టలు వేసుకోవాలో చెప్పడానికి మీరు ఎవరు? అని సీరియస్ అయ్యారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని పిచ్చి పిచ్చిగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మహిళల అణగదొక్కాలని ఎవరూ చూసినా.. వారికి తగిన గుణపాఠం చెబుతామని వార్నింగ్ ఇచ్చారు.

## ఎంపీ జోగినపల్లి సంతోష్‌పై ఈడీకి ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోశ్ రావు భూ అక్రమాలపై విచారణ జరపాలని కేసీఆర్ అన్న కూతురు, కాంగ్రెస్ నేత రమ్యరావు ఈడీకి ఫిర్యాదు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఈడీ అధికారులను స్వయంగా కలిసిన రమ్యారావు సంతోశ్‌రావుతో పాటు ఆయన టీమ్ సభ్యులపై ఫిర్యాదు చేశారు. ఓ డాక్యుమెంట్ ఫైల్స్ తో ఈడీ కార్యాలయంలోకి వెళ్లిన ఆమె సంతోశ్ రావు భూకుంభకోణాలకు సంబంధించిన కీలక ఆధారాలను ఈడీకి సమర్పించినట్లు అధికారులతో భేటీ అనంతరం మీడియాతో చెప్పారు.

సంతోశ్ రావు ఆయన టీమ్ సభ్యులు మహిళలతో పాటు అనేక మందిని బెదిరించి భూ అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆస్తులపై లోతైన దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయినా తాము ఇంకా అధికారంలో ఉన్నట్లుగానే భావిస్తూ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

**అధికారులను మేనేజ్ చేస్తూ బెదిరింపులు:** పోలీసులు, తశీల్దార్ స్థాయి అధికారులను మేనేజ్ చేసుకుంటూ నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఆస్తులు ట్రాన్స్ ఫర్ చేసుకున్నారని ఆరోపించారు. అక్రమంగా భూదందాలు చేస్తూ వాటిలో వచ్చిన డబ్బును లిక్కర్ స్కామ్‌లో పెట్టారని ఆరోపించారు. మరో రెండు మూడు రోజుల్లో మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వీళ్ల అవినీతి బాగోతం మొత్తం వివరిస్తానన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఎంతగానో గౌరవించి అభిమానించే సుమిత్ర ఆంటీ కోడలు సుచరిత రెడ్డిని సైతం సంతోశ్ రావు అండ్ టీమ్ అన్యాయం చేశారని ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే సీబీఐ, ఏసీబీకి ఫిర్యాదు చేశామని ఇప్పుడు ఈడీకి ఫిర్యాదు చేశామన్నారు.

**లిక్కర్ స్కామ్‌లో సంచలనం తప్పదా?**

కాగా తెలంగాణ రాజకీయాల్లో లిక్కర్ స్కామ్ ఓ కుదుపు కుదిపేసింది. ఈ లిక్కర్ స్కామ్ కు నిధులు ఎంపీ సంతోశ్ రావు ఆయన టీమ్ భూదందాల నుంచి వచ్చిన డబ్బులే ఆధారం అని తాజాగా రమ్యరావు వ్యాఖ్యలు చేయడం ఆసక్తిగా మారింది. రమ్యరావు ఫిర్యాదు మేరకు సీబీఐ, ఈడీ మరోసారి రంగంలోకి దిగితే లిక్కర్ స్కామ్ కేసులో మరోసారి అలజడి రేగనుందా అనే చర్చ తెరమీదకు వస్తోంది.

## జవాన్ భూమిని కబ్జా చేసిన వైసీపీ నేత

- భూ గ్రీవెన్స్‌లతో వెలుగులోకి వచ్చిన అక్రమాలు
- మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్‌లకు ఫిర్యాదు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల భూమి హక్కులను కాపాడే దిశగా చర్యలు చేపడుతోంది. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన భూకబ్జాలు, అక్రమ కేటాయింపులు, 22ఏ జాబితాలో తప్పుడు చేర్పుల కారణంగా అనేక మంది తీవ్రంగా నష్టపోయిన విషయం ఇప్పుడు గ్రీవెన్సల రూపంలో బయటపడుతోంది. జవాన్లు, మత్స్యకారులు, రైతులు, సామాన్య ప్రజలు తమ భూములు అక్రమంగా దూరమయ్యాయని ఫిర్యాదు చేస్తూ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవీంద్రయాదవ్ లకు ఫిర్యాదు ప్రజలు ఫిర్యాదు చేశారు. సోమవారం మంగళగిరి లోని టీడీపీ కార్యాలయంలో పలువురు వీరికి ఫిర్యాదులు ఇచ్చారు. ముఖ్యంగా జవాన్ భూమిని వైసీపీ నేత కబ్జా చేయడం చర్చనీయాంశం అయింది. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్ బాలరవి గ్రీవెన్స్‌లో అర్జీ సమర్పించారు. తన తండ్రికి 1983లో ప్రభుత్వం కేటాయించిన సర్వే నంబర్ 216/2 భూమిని వైసీపీకి చెందిన గౌని బొమ్మన్న అక్రమంగా కబ్జా చేశాడని ఆయన ఆరోపించారు. గ్రామంలో ఇలాంటి అక్రమ కబ్జాలు విస్తృతంగా జరుగుతున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామానికి చెందిన కల్లూరి కోటేశ్వరమ్మ గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో తన 1.09 సెంట్ల భూమిని రూ.50.14 లక్షలకు కొనుగోలు చేసినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చెల్లింపులు జరగలేదని ఫిర్యాదు చేశారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నగదు చెల్లించాలన్నా లేదా భూమిని తిరిగి ఇవ్వాలన్నా న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం చౌదూరు గ్రామానికి చెందిన బి. వెంకట సుబ్బయ్య తమ పూర్వీకుల నుంచి వచ్చిన సర్వే నంబర్ 138లోని 7.17 సెంట్ల భూమిని అక్రమంగా సర్వే నంబర్ 312గా మార్చి ఏడుగురు వ్యక్తుల పేర్లపై రికార్డులు సృష్టించారని తెలిపారు. ఆ భూమిని తమ కుటుంబానికి తిరిగి కేటాయించాలని ఆయన కోరారు. ప్రకాశం జిల్లా కందుకూరు మండలం పలుకూరు గ్రామానికి చెందిన సీహెచ్ శివనారాయణ తన తండ్రి పేరుపై ఉన్న భూమిని కోటేశ్వరరావు అక్రమంగా కబ్జా చేశాడని గ్రీవెన్స్‌లో పేర్కొన్నారు. అదే విధంగా నెల్లూరు జిల్లా దగదర్తి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఆవుల సుబ్రమణ్యం గత టీడీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు కేటాయించిన 150 ఎకరాల భూమిని వైసీపీ హయాంలో రీసర్వే పేరుతో మార్చి 85 ఎకరాలను అటవీ భూమిగా, మిగిలిన 65 ఎకరాలను రైతుల భూమిగా నమోదు చేశారని ఫిర్యాదు చేశారు. ఆ భూమిని మత్స్యకారులకు తిరిగి కేటాయించాలని ఆయన కోరారు. కృష్ణా జిల్లా మోపిదేవి మండలం మేళ్ళమర్రు గ్రామానికి చెందిన ఎల్. శ్రీనివాసరావు తన తండ్రి లక్ష్మీపురం కోటయ్యకు కేటాయించిన డి పట్టా భూమిని గత ప్రభుత్వం రీసర్వే పేరుతో 22ఏ జాబితాలో చేర్చిందని వాపోయారు. ఆ భూమిని 22ఏ నుంచి తొలగించి తమ హక్కులను పరిరక్షించాలని ఆయన కోరారు. ఈ గ్రీవెన్సలను మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవీంద్రయాదవ్ స్వీకరించి బాధితులకు తక్షణ న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ప్రజల భూమి హక్కులను కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.



# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

### శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి దామోదర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, పాలమూరు ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామాభివృద్ధిలో భాగంగా రూ.13 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసరి సముద్రం చెరువు మినీ ట్యాంక్ బండ్ పై ఎండబెట్ల వద్ద నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి, సీసీ రోడ్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్లలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపడుతోందని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

**గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడాలనే లక్ష్యం**

గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడాలనే లక్ష్యంతో రూ.10 కోట్ల వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అంతర్గత రహదారులు మెరుగుపడేందుకు రూ.2 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.1 కోటి 5 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన తరగతి గదులను ప్రారంభించామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులన్నీ పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, నాగర్?కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ఇది ఫైనల్

# ప్రకటలు.. కాదు

- అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- విద్యకు పెద్దపీట వేయండి
- ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి
- ఖాళీగా ఉన్న30వేల ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి
- బీసీ ఉపాధ్యాయుల సంఘం సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యకు పెద్ద పీట వేస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు చర్యలు చేపట్టడం లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. వివిధ ప్రభుత్వ పతశాలలో ఖాళీగా యున్న 30 వేల టీచర్ల భర్తీకి వెంటనే నోటిఫికేషన్ జారి చేయాలని డిమాండ్ చేశారు. సోమవారంబి.సి భవన్ లో బి.సి ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బి సి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని కోరారు. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 12 వేల పాఠశాలలో ఇంగ్లీష్, మత్స్, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేరు. విద్యార్థులకు ఈ సబ్జెక్టులో విషయ పరిజ్ఞానం లేక చదువుల్లో వెనుకబడి పోతున్నారు. దీనిలో బేసిక్ విషయ పరిజ్ఞానం లేక జాతీయ పరీక్షలలో పోటీలో నీట్, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర పోటీపరీక్షలలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 12 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవి. ఇటీవల జూన్ లో 6వేల మంది రిటైర్ అయ్యారు. దాదాపు గత ఆగస్టులో 4500 టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చారు. అలాగే గత డీఎస్సీలో సెలక్ట్ అయిన వారిలో దాదాపు 2వేల మంది జాయిన్ కాలేదు. ఇలా మొత్తం 12 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా యున్నవి. టిచర్ పోస్టుల భర్తీని నిరుద్యోగులకు ఉద్యోగం ఇస్తున్నామనే బడ్జెటు ఖర్చు అవుతుంధని కోణంలో చూడరాదు. ఈ టిచర్ల ద్వారా భావి భారత పౌరులైన భాలలను తీర్చిదిద్ది ఈ సమాజానికి ఉపయోగపడే గొప్ప వారికి తయారు చేస్తామన్నామనే కోణంలో చూడాలి. పూర్తీ స్థాయి టిచర్ పోస్టులు భర్తీ చేస్తే ప్రభుత్వ పాటశాల వ్యవస్థను బలోపేతం చేస్తే విద్యాప్రమాణాలు పెరిగి విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నైపుణ్యం గల మానవ వనరులుగా సమాజాభివృద్ధికి తోడ్పడుతారు. విద్యార్థులను తీర్చి దిద్దితే, వారిలో ఉన్న సృజనాత్మక శక్తి, తెలివి తేటలకు సాన పెడితే గొప్ప ఇంజినీర్లు, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, సంఘ సంస్కర్తలుగా విలువ గల రాజకీయ నాయకులుగా తయరవుతారు. అప్పుడు దేశీ శీఘ్ర గతిన అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా తెలంగాణలో ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని బీసీ విద్యార్థులకు ర్యాంకులతో సంబంధం లేకుండా అన్ని ఇంజనీరింగ్ కోర్సులకు ఫీజు రియంబర్ మెంట్ చెల్లించాలని మరియు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్మెంట్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని, 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ మినహాయించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పి ఆర్ సి 2023 ల ఇవ్వాల్సింది నేటికి కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరం ప్రభుత్వము వెంటనే 40% ఫిట్మెంట్తో పిఆర్సిని అనౌన్స్ చేయాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డీఏలను కూడా విడుదల చేయాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బి సి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు గారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రిజర్వేషన్ కల్పించాలని, రిజర్వేషన్ కావాల్సిన చదువు వేదనంతో కూడిన సెలవు మంజూరు చేయించాలని, క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని, అదేవిధంగా బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ట్యాక్స్ నుంచి మినహాయింపు ఇప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఇప్పించాలని కృష్ణన్న గారిని కోరడం జరిగింది.

ఈ సమావేశంలో బిసి జాతీయ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మార్పు గాని, చైతన్యంగానీ రావాలంటే ఉపాధ్యాయుల వలన సాధ్యమవుతుందని, మీరందరూ కూడా ప్రతి గ్రామంలో పాఠశాల ఉంటుంది బీసీల చైతన్యము తెచ్చి రాబోయే రోజుల్లో రాజ్యాధికారం లో భాగస్వాములు అయ్యేవిధంగా ఈ సమాజాన్ని చైతన్యం చేయాలని, యువతను కూడా సరైన దిశలో పయనించేటట్టు చేసే బాధ్యత మీ అందరి పైన ఉందని, 2029 లో ఎన్నికల్లో బీసీ లకు రాజ్యాధికారం వచ్చేటట్టు చేయాల్సినటువంటి అవసరం బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు.

బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ కార్యదర్శి ధనంజయ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలం వేణు సుభాష్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవికుమార్ జనగామ జిల్లా అధ్యక్షులు యాదగిరి వనపర్తి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మహేష్ బాలగోపాల్ వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 'ఇంకెంతమంది మంత్రులను బతిమిలాడాలి'?

- కేంద్రమంత్రికి కేటీఆర్ సంచలన లేఖ
- సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరుపై కేంద్రం జాప్యం
- బీజేపీ వివక్షాపూరిత వైఖరిని ఖండించిన కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం మరియు వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి అత్యంత ఘాటుగా లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా దీనిపై తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని కేటీఆర్ గుర్తుచేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, సిరిసిల్ల శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖ మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు మరియు అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. సిరిసిల్ల క్లస్టర్ ఏర్పాటు కోసం గత పదేళ్లలో సుమారు పదిసార్లు కేంద్ర మంత్రులను స్వయంగా కలిసి మెగా పవర్ లూం క్లస్టర్ కోసం నివేదికలు, వినతులు ఇచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. అరుణ్ జైట్లీ, స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం, సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ :** సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయ అని పేర్కొన్న కేటీఆర్, అక్కడ 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. సిరిసిల్లకు మెగా క్లస్టర్ రాకపోవడానికి కారణం మెరిట్ లేకపోవడం కాదు, కేంద్రానికి తెలంగాణపై ఉన్న కక్షే అని విమర్శించారు.

**పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు మరియు రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు.

**నినాదాలకే పరిమితమైన బీజేపీ ప్రభుత్వం :** ఒకవైపు మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, దేశంలోనే అత్యంత సామర్థ్యం కలిగిన సిరిసిల్ల వంటి వస్త్ర పరిశ్రమ కేంద్రానికి మద్దతు ఇవ్వకపోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం కేవలం నినాదాలకే పరిమితం అయిందన్నారు. కేంద్రం చేస్తున్న ఈ జాప్యం వల్ల సిరిసిల్లా నేతన్నలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రుల వైఫల్యం :** సమాఖ్య ప్రజాస్వామ్యంలో అభివృద్ధి అనేది రాజకీయ ప్రయోజనాల ఆధారంగానో లేక తాము అధికారంలో ఉన్న ఎంపిక చేసిన రాష్ట్రాలకే పరిమితం కాకూడదన్నారు. కేవలం తాము రాష్ట్రంలో అధికారంలో లేమనే కారణంతో తెలంగాణను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారనే భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు. తెలంగాణ నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా.. సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. బీజేపీ నాయకులు కేవలం ఓట్ల కోసమే తెలంగాణను వాడుకుంటున్నారు తప్ప, నిధుల సాధనలో చేతులెత్తేశారని కేటీఆర్ విమర్శించారు.

**ముగింపు పలకాలని డిమాండ్ :** వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా, సహకార సమాఖ్య స్ఫూర్తితో తెలంగాణ నేతన్నల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మీరు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రికి తాను పంపిన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రం జాప్యం పెరిగే కొద్దీ నేతన్నలలో ఆవేదన ఆగ్రహంగా మారుతుందని, తక్షణమే కేంద్ర మంత్రి వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని కేటీఆర్ తన లేఖలో కోరారు.

# ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

### వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన సిఎస్ విజయానంద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి సంవత్సరం జనవరి 19న యోగి వేమన జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి శ్యామల రావు, సియం కార్యదర్శి ఎవి.రాజమౌళి తదితరులు యోగి వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ యోగి వేమన పేరు తెలియని తెలుగువారుండరని ప్రాథమిక విద్య తెలుగు వాచకంలో వేమన పద్యం పాఠ్యాంశం తప్పనిసరిగా ఉంటుందని వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని పేర్కొన్నారు. 17వ శతాబ్దంలో ఆనాటి సమాజంలోని అసమానతలను చూసి తనదైన శైలిలో పద్యాలతో నిరసించడంతో పాటు అప్పటి సామాజిక పరిస్థితులపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. వందల ఏళ్ల క్రితం యోగి వేమన రాసిన



పద్యాలు ఇప్పటికీ తరచూ వినిపిస్తూనే ఉంటాయని అందుకే ఆయనకు సమాజం ప్రజాకవి అనే బిరుదు ఇచ్చిందని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్యుడిగా నిలిచిన అంత గొప్ప కవికి ఘన నివాళి అందించాలని ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి 19న వేమన జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించుడం జరుగుతోందని శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కటారుపల్లిలో వేమన సమాధి వద్ద జయంతి ఉత్సవాలను అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందని అన్నారు. ప్రాథమిక విద్య తెలుగు వాచకంలో వేమన పద్యం పాఠ్యాంశం తప్పనిసరిగా ఉంటుందని సిఎస్ విజయానంద్ అన్నారు. వేమన పద్యాలు ఎక్కడా గ్రంథస్తం కాలేదని ఆయన ఊరూరా తిరుగుతూ స్థానిక వాడుక భాషలో చెప్పిన పద్యాలే తప్ప ఆయన కూడా స్వతహాగా ఎక్కడా అక్షర రూపంలో పెట్టలేదని అయితే వేమన భావాలకు ఆకర్షితులైన కొందరు యువకులు శిష్యులుగా మారి వేమనతో పాటే పర్యటిస్తూ ముఖ్యమైన పద్యాలకు అక్షర రూపం తెచ్చారని కొందరు పరిశోధకులు చరిత్రకారులు చెబుతున్నారని సిఎస్ పేర్కొన్నారు. కాగా 1165 వేమన పద్యాలతో మొదట పుస్తక రూపంలోకి తెచ్చింది బ్రిటిష్ అధికారి సీపీ బ్రౌన్ అని బ్రౌన్ 1829వ సంవత్సరంలో రాయలసీమలోని కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, అనంతపురం జిల్లాలోని నల్లచెర్వు, కదిరి, కడప జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించినట్టు తెలిపారు. ఈ పద్యాలతో సిపి బ్రౌన్ 500 పుస్తక ప్రతులు ముద్రించారని వీటిలో 50 ప్రతులు స్థానిక ప్రజలకు పంచారని చరిత్రకారులు చెబుతున్నారని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి జె.శ్యామల రావు, సియం కార్యదర్శి ఎవి.రాజమౌళి, డిప్యూటీ సెక్రటరి రామసుబ్బయ్య, ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## మోడీపై కమ్యూనిస్టు నేతల నిరాధారమైన ఆరోపణలు

### బీజేపీ జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సిపిఐ జాతీయ మహాసభల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన అమిత్ షా పైన మాట్లాడిన మాటలను తీవ్రంగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జాతీయ ఓబిసి సెల్ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. జాతీయ పార్టీ హోదా కోల్పోయి మనుగడ సాగిస్తున్న సిపిఐ జాతీయ మహాసభల్లో అస్తిత్వానికి సవాల్ గా మారుతున్న తరుణంలో వారి సభల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కూడా అతి త్వరలో అదే పరిస్థితి రానున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీది అస్తిత్వ సవాల్ లాంటిది. అధికారం మాట అటు నుంచి మనుగడ సాగించడానికి ప్రయత్నించాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయన్నారు. తప్పుడు మాటలతో కుట్ర కుతంత్రాలతో అబద్ధాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్న రేవంత్ రెడ్డికి రానున్న పరిస్థితుల్లో అర్థమై ముఖ్యమంత్రి హోదాలో మాట్లాడకూడని మాటలు కూడా మాట్లాడుతూ చులకన అవుతున్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్న విధానం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న విధానం దేశ ప్రజలలో వారికి రోజురోజుకు పతనమవుతున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడినటువంటిది తులసివనంలో గంజాయి అనే పదం కాంగ్రెస్ పార్టీకి అక్షరాల వర్తిస్తుందన్నారు. ఇకనైనా మాట్లాడేటప్పుడు ప్రధానమంత్రి పై గౌరవంతో భారతీయ జనతా పార్టీ అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న విషయాన్ని గ్రహించుకొని ప్రజల అసహ్యించుకునే విధంగా కాకుండా ఉన్న కాస్త కోల్పోకుండా చూసుకోవాలన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తున్నదనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది. ప్రపంచంలో ఉన్న భారతీయులందరూ నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా ఉన్నందుకు గర్విస్తూ భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచం మొత్తం చాటుతున్నారు. భారతదేశ ప్రజల కలలుగన్న నవ భారతదేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అగ్ర దేశంగా రూపొందుతుంది అన్న భావన లో సంకోచం లేదు. జరిగి తీరుతుంది అన్న వాస్తవాన్ని భారతదేశ ప్రజలు గుర్తిస్తున్నారన్నారు.

## ది ఒరిజినల్ దావోస్ మేన్ చంద్రబాబు నాయుడు

- 30 ఏళ్లలో 15 సార్లు దావోస్ రాష్ట్రానికి
- పెట్టుబడులు,ఉద్యోగాల వెల్లువ
- 5 ఏళ్ల విపత్తు పాలన తర్వాత ఏపీ వైపు.. మళ్లీ ప్రపంచ పెట్టుబడిదారుల చూపు..
- గ్రీన్ ఎనర్జీ, ఏఐ, బయోటెక్, క్వాంటం రంగాల్లో పెట్టుబడులకు చంద్రబాబు బాటలు : బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారే "ది ఒరిజినల్ దావోస్ మేన్" అని ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ గారు పేర్కొన్నారు. జనవరి 19, 2026న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ పూర్తయిన వెంటనే రాష్ట్ర అభివృద్ధిపై పూర్తి దృష్టి పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ప్రతి సంవత్సరం సంక్రాంతి తర్వాత దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం కు హాజరై రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు తీసుకురావడానికి అలుపెరుగని కృషి చేస్తున్నారని విజయ్ కుమార్ తెలిపారు. గత 30 ఏళ్లలో చంద్రబాబు గారు 15 సార్లు దావోస్‌కు వెళ్లడం ఆయన అంకితభావానికి నిదర్శనమని అన్నారు. 1997లో తొలిసారిగా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే చంద్రబాబు నాయుడు దావోస్‌కు వెళ్లి రాష్ట్ర స్థాయిలో పెట్టుబడులు కోరిన తొలి ముఖ్యమంత్రి అని ఆయన గుర్తు చేశారు. అప్పటివరకు దావోస్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులే పాల్గొనేవారని, చంద్రబాబు దూరదృష్టి వల్లే ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఆంధ్రప్రదేశ్‌పై పడిందని అన్నారు. చంద్రబాబు నిరంతర ప్రయత్నాల ఫలితంగానే ఐటీ, టెక్నాలజీ రంగంలో రాష్ట్రం గుర్తింపు పొందిందని విజయ్ కుమార్ చెప్పారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్, డెలాయిట్ వంటి అంతర్జాతీయ సంస్థలు స్థిరపడినట్లే, రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను గుర్తు చేస్తూ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులతో 39,450 పరిశ్రమలు ఏర్పడి, దాదాపు 5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. హెచ్‌సీఎల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఏఎన్ఎస్ఆర్, జోహో, గ్రూప్ఓ, స్టేట్ స్ట్రీట్ వంటి ప్రముఖ సంస్థలు చంద్రబాబు గారి ప్రయత్నాల వల్లే రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ఐదేళ్ల చీకటి పాలన తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూతపడిన పరిశ్రమలు తిరిగి ప్రారంభమవుతున్నాయని, ప్రపంచ పెట్టుబడిదారులు క్యూ కడుతున్నారని విజయ్ కుమార్ గారు స్పష్టం చేశారు. 2025 జనవరి తర్వాత దావోస్ పర్యటనలో 20 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్ వంటి భవిష్యత్ పరిశ్రమలపై చంద్రబాబు గారు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. దావోస్ అంటే కేవలం ఒప్పందాల సంతకాలు మాత్రమే కాదని, పెట్టుబడిదారులతో నమ్మకం పెంచడం, రాష్ట్రంలో ఉన్న వేగవంతమైన వ్యాపార వాతావరణాన్ని వివరించడమే అసలైన లక్ష్యమని చెప్పారు.



# మాఘమాసం

## వచ్చేసింది

**హిందూ సంప్రదాయం ప్రకారం మాఘ మాసంలో నదీస్నానం చేసి, శ్రీమన్నారాయణుని పూజించి, శక్తికొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలితం కలుగుతుంది. మాఘమాసంలో ఏ నది నీరైనా గంగానదితో సమానం. పాపరాహిత్యం కోసం నదీస్నానాలు చేయడం మాఘమాస సంప్రదాయం. మాఘ స్నానాలు చాలా ప్రసిద్ధి. పవిత్ర నదుల్లో అంటే గంగా, యమునా, గోదావరి, కృష్ణా, తుంగభద్ర వంటి నదులు, సముద్ర స్నానాలు ఆచరించడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. మాఘ మాసం నెల రోజులు నియమానుసారంగా మాఘమాస స్నానం చేస్తే చాలు, వారి వారి కోరికలన్నీ తప్పక నెరవేరుతాయని పద్మపురాణంలో ఉత్తర ఖండంలో పేర్కొనబడింది.**

మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘ మాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించేవారు. ఈ మఘాధిపత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘమాస మైంది. ఈ మాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల. చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘ మాసం అని అంటారు ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి శివుడికి కూడా ప్రీతిపాత్రమైన దని చెపుతారు, మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు. పాప రాహిత్యం కోసం నదీస్నానాలు చేయడం మాఘమాస సంప్రదాయంగా వస్తోంది. ఈమాఘ మాసంలో వచ్చే పర్వదినాలు కొన్నిటి విశిష్టత తెలుసు కుందాం

**మాఘమాస విశిష్టత :** మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థాన్ని పండితులు చెబుతున్నారు. అందుకే మన కున్న మాసాలలో మాఘమాసం విశిష్టతను సంతరించు కుంది. ఇది మాధవ ప్రీతికరం. స్థూలార్థంలో మాధవుడంటే భగవంతుడు. శివుడైనా, విష్ణువైనా, ఏదేవుడైనాకావచ్చు. ఈ మాసంలో గణపతి, సూర్య తదితర దేవతల పూజలు, వ్రతాలు కూడా జరుగుతుంటాయి. ఈ మాసంలో ముఖ్యంగా సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించినప్పటి నుండి ఉదయ కాలవు స్నానాలు చేయటం ఓ వ్రతంగా ఉంది. మాఘస్నానా లు సకల కలుషాలను హరిస్తాయని భారతీయుల విశ్వాసం. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. మృకండుముని మనస్విని మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువును తొలగించిం దని పురాణ కథనం.

**నదీ స్నానం :** మాఘంలో ఎవరికి వారు వీలున్నంతలో నది, చెరువు, మడుగు, కొలను, బావి చివరకు చిన్ననీటి పడియలోనైనా సరే స్నానం చేస్తే ప్రయాగలో స్నానం చేసినంత పుణ్యఫలం అబ్బు తుంది. చలికి భయపడక ఉదయాన్నే నదీ స్నానం చేయటం సర్వోత్తమం.మాఘమాసంలో సూర్యుడు ఉన్నమకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణం లో భూమిని చేరుతాయి. ఆ సమయంలో సూర్య కిరణాల్లో ఉండే అతినీలలోహిత, పరారుణ కిరణాల సాంద్రతల్లో మార్పు లొస్తాయి. ఆధునిక శాస్త్రవేత్తలు సైతం జనవరి 20నుంచి మార్చి 30వరకు సూర్యోదయానికి ముందు చేసే స్నానాలు చాలా ఆరోగ్యవంతమైనవని, వేగంగా ప్రవహించే నీళ్లలో చేసే స్నానాలు శ్రేష్ఠమని పేర్కొంటున్నారు.
మాఘస్నానం ఇహపరదాయకం. సూర్యుడు ఉదయించే సమయంలో స్నానం చేస్తే మహాపాతకాలు నశిస్తాయని కమ లాకర భట్టు రచించిన నిర్ణయ సింధులో చెప్పారు. ఈ స్నానా లకుఅధిష్ఠానదైవంసూర్యభగవానుడు. స్నానానంతరం సూర్యు నికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘమాసంలో సూర్యోదయానికి పూర్వం గృహస్నానం తోనైనా ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుం దంటారు. బావినీటి స్నానం పన్నెండేళ్ల పుణ్యఫలాన్ని, తటాక స్నానం ద్విగుణం, నదీస్నానం చాతుర్గుణం, మహానదీ స్నానం శతగుణం, గంగా స్నానం సహస్ర గుణం, త్రివేణీ సంగమ స్నానం నదీశతగుణ ఫలాన్ని ఇస్తాయని పురాణవచనం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నాన సమయంలో 'ప్రయాగ'ను స్మరిస్తే ఉత్తమ ఫలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమ రోజు సముద్రస్నానం మహిమాన్విత ఫలదా యకమంటారు.

**మాఘస్నాయీ వరారోహ దుర్గతిం నైవ పశ్యతి**
**తన్నాస్తి పాతకం యత్తు మాఘస్నానం న శోధయేత్**
**మారిన అగ్ని ప్రవేశాదధికం మాఘస్నానం న శోధయేత్**
**జీవితా భుజ్యతే దుఃఖం మృతేన బహుళం సుఖమ్**
**ఏతస్మాత్కారణేద్భద్రే మాఘస్నానం విశిష్యతే**

అన్నది పురాణ వచనం మాఘస్నాన విశిష్టతని చెపుతోంది.

**స్నానం చేసేటప్పుడు :** మాఘమాసంలో ప్రాతఃకాలంలో చేసే స్నాన,జప,తపములు చాలా ఉత్తమమైనవి.ఈ మాసంలో స్నానం చేసేటప్పుడు **దుఃఖ దారిద్ర్య నాశాయ, శ్రీ విష్ణోస్తోషణాయచ! ప్రాతఃస్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం!** అంటూ స్నానం చేయాలి, ఆ తరువాత

**సవిత్రే ప్రసవిత్రే చ! పరంధామజలేమమ! త్వత్తేజసా పరిభ్రష్టం,పాపం యాతు సస్రదా!** అని చదదువుతూ సూర్య భగవానునికి అర్ఘ్యమివ్వాలి.

మాఘమాసంలో ఇంట్లో స్నానం చేసేటప్పుడు గంగా యమునాది దివ్య తీర్థాలను స్మరించి స్నానం చేయాలని నిర్ణయసింధులో స్పష్టం చేశారు. ఈ సమయంలో

**దుఃఖ దారిద్ర్య నాశయ శ్రీ విష్ణోస్త్రోషణాయచ ! ప్రాతఃస్నానం కరో మధ్యమాఘే పాప వినాశనం!! మకరస్థే రవౌ మాఘే గోవిందాచ్యుత మాధవ!**
**స్నానేనా నేన మేదేవ యధోక్త ఫలదోభవ!!**

అనే ఈ శ్లోకం పఠిస్తూ స్నానం ఆచరించాలి.

రోజూ సమయాభావంవల్ల, అనారోగ్యంవల్ల చేయలేని వారు మాఘంలో పాడ్యమి, విదియ, తదియ తిథులలో స్నానం చేసి, మళ్లీ త్రయోదశి, చతుర్దశి మాఘ పూర్ణి మ తిథులలో స్నానం చేయవచ్చు. పవిత్ర నదీ స్మరణతో **గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ నర్మదా సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు** అని శ్లోకం చెప్పు కుంటూ స్నానం చేయాలి. ఈ స్నానం ఆధ్యాత్మికతకు పునాదులు వేస్తుంది.

ఈ మాసాన్ని కుంభమాసం అని కూడా అంటారు. కొంతమంది ఈ నెల్లాళ్ళు ముల్లంగి దుంపను తినరు. ఈ మాసంలో నువ్వులను, పంచదారను కలిపి కలిపి తినాలట. నువ్వులను దానమివ్వాలట. రాగి పాత్రలో గోధుమ రంగూగా ఉన్న నువ్వులను పాత్రతో సహా దానమిస్తే మంచిది. ఈ నెలలో మరణించిన వారికి అమృతత్వం సిద్ధిస్తుందట.



**మాఘమాసంలో పర్వదినాలు**

శుద్ధ విదియ, శుద్ధ చవితి, శుద్ధపంచ మి, శుద్ధషష్టి, శుద్ధ సప్త మి, అష్టమి, నవమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, మాఘ పూర్ణిమ,కృష్ణ పాడ్యమి, కృష్ణ సప్త మి, కృష్ణ ఏకాదశి, కృష్ణ ద్వాదశి, కృష్ణ చతుర్దశి, మహా శివరా త్రి, కృష్ణ అమావాస్య ఇలా మాఘ మాసంలో ఎన్నె న్నో వ్రతాలు, పర్వ దినాలు, వివిధ దేవతలను ఉద్దేశించి జరవుకోవటం కనిపిస్తుంది. అందుకే మాసానికి తొలినాళ్ళు నుండి అంత విశిష్టత ఉంది. ఈ మాసంలో ఉదయాన్నే దీపా రాధన, నువ్వులతో హోమం, నువ్వుల దానం, నువ్వుల భక్షణం లాంటివి ముఖ్యమైనవి. మాఘమాసంలో శుద్ధ విదియ నాడు బెల్లం, ఉప్పు దానం చేయటం మంచిది.





**తిల చతుర్థి :** ఈ మాసంలో వచ్చే ముఖ్యమైన తిథి శుక్ల పక్ష చవితి దీని ని తిల చతుర్థి అంటారు. దీన్నే కుంద చతుర్థి అని కూడా అంటారు. నువ్వు లను తింటారు. నువ్వులతో లడ్లు చేసి పంచి పెడతారు. ఈ రోజున డుంఢి రాజు ను ఉద్దేశించి, నక్త వ్రతము పూజ చేస్తా రు. డుంఢిని ఈ విధంగా పూజించడం వలన దేవతల చేత సైతం పూజలందుకుంటారని కాశీ ఖండ ములో తెలియ జేశారు. కుంద చతుర్థి నాడు కుంద పుష్పా లతో పరమేశ్వరుని అర్పించి రాత్రి జాగారణ చేసిన వారు, సకలైశ్వర్యాలను పొందుతారని కాలదర్శనంలో చెప్పబడిం ది.అయితే సాయంకాలం చతుర్థి ఉంటే ఉత్తమం అని ఈ సందర్భంలో తెలుసుకోవాలి.

**మాఘ పంచమి :** మాఘశుద్ధ పంచమిని శ్రీ పంచమి అంటారు.ఈ పంచమి నాడే సరస్వతీదేవి జన్మించిందట. ఈనాడు రతీ మన్మధులను మల్లెపూలతో పూజిస్తారు. ఉత్తర భారతంలో విష్ణుమూర్తిని, సరస్వతీదేవిని కూడా పూజిస్తారు. బ్రహ్మదేవుడు సృష్టి చేయగా చరాచర ప్రపంచం శ్మశాన నిశ్శబ్దతతో ఉందట. అవేదనతో తన కమండలంలోని నీటిని ప్రపంచంపై చిలకరించగా చెట్లపై ఆ నీటి బిందువులు పడి ఒక శక్తి ఉద్భవించిందట. రెండు చేతులతో వీణను వాయిస్తూ మరో రెండు చేతులతో పుస్తకాన్ని మాలను ధరించి సమగ్ర రూపిణిగా దర్శనమిచ్చిందట. ఆ వగీశ్వరి వీణావాదనం ద్వారా ప్రపంచంలోని స్తబ్ధతను ఉదాసీ నతను తొలగించి విద్యాబుద్ధులకు అదిష్టాత్రి అయింది ఆ దేవి.అప్పటి నుండి శ్రీ పంచమి రోజును సరస్వతిని పూజిం చడం జరుగుతుంది.

**రథ సప్తమి :** ఇక మాఘశుద్ధ సప్తమి ఇదే సూర్య సప్తమిఅని కూడా పిలువబడుతుంది.ఇదే రథసప్తమి సుర్య గ్రహణదినం వలె ఇది పరమపవిత్రమైనది.ఈ రోజున అరుణోదయ కాలంలో ఏడు జిల్లేడు ఆకులను అందులో రేగికాయ లను ఉంచుకొని తలాపై పెట్టుకొని స్నానంచేస్తే ఏడు శాపాలు నశిస్తాయని ప్రతీతి. స్నానానికి ముందు చెరకు గడ తో నీటిని కదిలిస్తారు. నమస్కారం

**ప్రియ:సూర్య:** అన్న ఆర్య వాక్య ప్రకారం కేవలం నమస్కారం చేతనే సూర్యుడు సంతృప్తిచెందుతాడని తెలుస్తుంది.ఈ రోజున చిక్కుడుకాయలతో రథం చేసి కొత్త బియ్యంతో పాయసా న్ని వండి చిక్కుడు అకులలో పెట్టి సూర్యునికి నివేదన చేయడం ఆచారం. సూర్యుడు తన ను పూజించిన సత్రా జిత్తుకి ఈ రోజునే శమంతకమణి ప్రసాదించాడు. హనుమంతునికి వ్యాకరణ శాస్త్రాన్ని యజవాల్క్యకునికి యజుర్వేదాన్ని బోధించాడు. ఆరోగ్య ం భాస్కరాదిచ్ఛేత్ అన్న వాక్యం ప్రకారం ఆరోగ్యం కొరకు ఆదిత్య హృదయం పారాయణ చెయ్యాలి. రథసప్తమి నాటి స్నానం సప్త సప్త మహాసప్త ద్వీపా వసుంధరా! కోటి జన్మార్జితంపాపిం వినశ్యతితత్క్షణాత్ పాప విముక్తి కలిగిస్తుందంటారు.

**భీష్మ ఏకాదశి :** మాఘమాసంలో శుక్ల పక్షంలో రోహిణి నక్ష త్రం ఉన్న అష్టమి తిథి నాడు మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తిన ప్రకాశిస్తూ ఉండగా అభిజిత్ లగ్నంలో భీష్మ పితామహుడు ధ్యాన స్థితుడై ప్రాణా లను విడిచిపెట్టాడట. స్వచ్ఛంద మరణం ఆయనకి వరం. అష్టమినాడే దైవ సాయుజ్యం పొందినా శ్రీ కృష్ణుని సమక్షంలోనే విష్ణుసహస్రనా మాలతో ఆయనను కీర్తిస్తూ మోక్షం పొందాడు. కాబట్టి ఏకాదశిని ఆయన పేరుతో ఏర్పాటు చేశారు. భీ్మ ఏకాదశి నాడు విశే ష పూజలు చేయడం ఆనవాయితీ. మాఘ శుక్ల ఏకాదశినే భీష్మ ఏకాదశి అంటాము. శ్రీ విష్ణు సహస్రనా మం భీష్మపితామ హుడు పాండవులకు చేసిన మహోపదేశం. అందుకే ఆయనకు తర్ప ణలు విడిచి పెట్ట డం నెలగంటు పెట్టినప్పటినుంచీ పెట్టిన గొబ్బెమ్మలను ఎండబెట్టి దాచి ఆ పిడకలతో పాయసాన్ని వండి నివేదన చేయడం ముఖ్యమని పెద్దలు చెపుతారు.

**మాఘ పూర్ణిమ :** మాఘ పూర్ణిమను 'మహామాఘం' అంటారు. ఇది ఉత్కృష్ట మైన పూర్ణిమ. మహా మాఘి ఇది విశేష పర్వదినం. స్నానదాన జపాలకు అనుకూలం. ఈ రోజున సముద్రస్నానం మహిమా న్విత ఫలదాయకం అంటారు. స్నానానికి ప్రాముఖ్యమైన మాఘమాసంలో ప్రతిరోజూ సూర్యోదయానికిముందు చెయ్య లేని వారు (స్నానం అంటే సూర్యోదయాత్ పూర్వం సభక్తి కంగా, విధివిధానంగా చేసే స్నానం) ఈరోజునైనా చేయాలని ధర్మశాస్త్రోక్తి. ఈ పూర్ణిమ నాడు సముద్రస్నానం విశేషం.
తిథుల్లో ఏ పూర్ణిమ అయిన సంపూర్ణంగా దైవీశక్తులు దీపించే పుణ్యతిథే. ఈ తిథినాడు ఇష్టదేవతారాధన, ధ్యాన జపాది అనుష్టానాలు మహిమాన్వితమైన ఫలాన్ని ఇస్తాయి. ఈ రోజు సూర్యోదయానికి ముందు సముద్ర స్నానం చేయడం మం చిది. అన్ని పూర్ణిమల్లోకి మఘ, కార్తీక, వైశాఖ మాసాలలో వచ్చే పూర్ణిమలు ఎంతో ఉత్కృష్టమైనవి. వాటిని వ్యర్థంగా గడుపరాదుని ధర్మశాస్త్రాలు చెప్తున్నాయి.

**వైశాఖీ కార్తీకీ మాఘీ తిథయో తీవ పూజితాః!**
**స్నాన దాన విహినాస్తా ననేయాః పాడునదన!!**

స్నానదాన జపాది సత్కర్మలు లేకుడా వృథాగా ఈ మూడు మాసాలు పూర్ణిమలను గడుపరాదు. మాఘ పూర్ణిమ నాడు అలభ్య యోగం అని కూడా అంటారు. అంటే ఈ రోజున ఏ నియమాన్ని పాటించినా అది గొప్ప యోగ మవుతుంది. అది అంత తేలికగా లభించేది కాదు.

**కృష్ణునికి ప్రీతి ప్రదం :** మాఘమాసంలో వచ్చే కృష్ణపాడ్యమి నాడు సౌభాగ్యప్రాప్తి వ్రతం చేస్తారు. కృష్ణ సప్తమినాడు సర్వాప్తి సప్తమి వ్రతం, సూర్యవ్రతాలు జరుగుతాయి. అష్టమినాడు మంగళా వ్రతం చేస్తుంటారు. కృష్ణ ఏకాదశిని విజయ ఏకాదశి అని, రామ సేతు నిర్మాణం పూర్తి అయిన రోజున గుర్తు చేసే తిథి అని చెబు తారు. కృష్ణ ద్వాదశినాడు తిల ద్వాదశీ వ్రతం జరుపుతుం టా రు.మాఘ కృష్ణత్రయోదశిని ద్వాపరయుగాదిగా పేర్కొంటారు.

**మహా శివరాత్రి :** మాఘ కృష్ణ చతుర్దశి నాడు మహాశివ రాత్రి పర్వదినం వ్రతం జరుపుతారు. ఇది శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు ఈ రోజు శివునికి అభిషేకాలు చేయటంతో పాటు ఉపవాశాలు , జగరాలు చేయటంతో మాఘమాసంలో చివరిదైన కృష్ణ అమావాస్యనాడు పితృశ్రాద్ధం చెయ్యడం అధిక ఫలప్రదమని పండితులు పేర్కొంటున్నారు. ఇక మాఘమాసంలో వచ్చే ప్రతి ఆదివారాలు మహిమాన్వితాలే.ఈ విధంగా మాఘమాస మంతా శివరాత్రివరకూ అన్ని పర్వదినాలే. ఇలా మాఘ మాసంలో ఎన్నెన్నో వ్రతాలు, పర్వదినాలు, వివిధ దేవతలను ఉద్దేశించి జరుపుకోవటం కనిపిస్తుంది. అందుకే మాసానికి తొలినాళ్ళ నుండి ఎంతో విశిష్టత ఉంది

.

**పెళ్లిసందడి :** ఈ ఏడాది మాఘమాసం పెళ్లిసందడితో మొదలవుతోంది. ఈమాసంలో శుభముహూర్తాలు కూడా బాగానే ఉన్నాయి. వాటితో ఈ నెల అంతా పెళ్లిళ్ల సందడి, గృహప్రవేశాలతో హడావుడిగా ఉంటుంది. ఇటు పండుగలు అటు పెళ్లిళ్లు, వేడుకలతో సందడి సందడిగా తెలుగు రాష్ట్రాలు మారిపోతాయి.

బి.వి.రమణ
94407 40015





# టీ20 జట్టుకి కమిన్స్ ఆలస్యం



టీ20 ప్రపంచ కప్కు ముందు పాట్ కమిన్స్, జోష్ హేజిల్వుడ్ మరియు టిమ్ డేవిడ్ ల లభ్యత గురించి ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ ఒక అప్డేట్ను అందించారు. ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్ టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్కు దూరమవుతాడని అతను ధృవీకరించారు. స్వల్ప ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, టిమ్ డేవిడ్ కోలుకునే ప్రక్రియలో సరైన మార్గంలోనే ఉన్నాడు. 2025-26 యాషెస్ సిరీస్ ప్రారంభానికి ముందు గాయపడిన నడుము ఎముక ఒత్తిడి గాయం నుండి కమిన్స్ ఇంకా కోలుకోవాల్సి ఉంది. ఈ గాయం కారణంగా అతను ఐదు టెస్టుల్లో నాలుగు టెస్టులకు దూరమయ్యాడు. అయితే, స్కానింగ్లలో అతనికి ఎటువంటి నష్టం జరగలేదని తేలింది మరియు అతను జాతీయ జట్టుతో టోర్నమెంట్ను ప్రారంభించడానికి సరైన మార్గంలోనే ఉన్నాడు. అలాగే, జరుగుతున్న దీదీ సీజన్లో హోబర్ట్ హరికేన్స్ తరఫున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డేవిడ్ కండరాల గాయానికి గురయ్యాడు. హేజిల్వుడ్ తన కుడి కండరాలకు గాయం కావడంతో నవంబర్ ప్రారంభం నుండి ఆడలేదు. ఒక సీనియర్ స్థానం ఖాళీ అయితే స్మిత్ పేరును కూడా పరిగణించవచ్చని బెయిలీ తెలిపారు. " మూడో టెస్టు తర్వాత అతను తిరిగి మైదానంలోకి వచ్చి ఆరు వికెట్లు తీసినప్పటికీ, తదుపరి రెండు మ్యాచ్ల నుండి తప్పించబడ్డాడు. చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ మాట్లాడుతూ, కమిన్స్ టోర్నమెంట్లో కొంచెం ఆలస్యంగా జట్టులో చేరతాడని వెల్లడించారు. "అతను బహుశా టోర్నమెంట్లో కొంచెం ఆలస్యంగా, మూడవ లేదా నాల్గవ మ్యాచ్ సమయంలో ప్రపంచ కప్ జట్టులో చేరతాడు. స్పష్టంగా, ఏదైనా మార్పు జరిగినా లేదా మేము దానికి ప్రత్యామ్నాయం వెతకవలసి వచ్చినా, మేము ఆ పని చేస్తాము," అని బెయిలీ అన్నారు. "మేము పాల్గొనే దాదాపు ప్రతి టోర్నమెంట్ లాగే, ముఖ్యంగా ఇది సంవత్సరంలో చాలా బిజీగా ఉండే సమయం కాబట్టి, ఆటగాళ్లు ప్రపంచ కప్ జట్టులో చేరినప్పుడు ప్రదర్శన చేయడానికి సిద్ధంగా ఉండేలా, వారికి సాధ్యమైనంత ఉత్తమమైన సన్నాహాలు అందేలా చూసుకోవడానికి వారితో కలిసి పనిచేస్తున్నాము," అని క్రికెట్.కామ్.ఏయూతో బెయిలీ చెప్పినట్లుగా ఉటంకించారు. గత వారం తన పునరావాస సమయంలో టిమ్ డేవిడ్కు స్వల్ప ఎదురుదెబ్బ తగిలిందని, దానివల్ల అతను రన్నింగ్ సెషన్లో పాల్గొనలేకపోయాడని అతను ధృవీకరించారు. అయితే, స్కానింగ్లలో అతనికి ఎటువంటి నష్టం జరగలేదని తేలింది మరియు అతను జాతీయ జట్టుతో టోర్నమెంట్ను ప్రారంభించడానికి సరైన మార్గంలోనే ఉన్నాడు. అలాగే, జరుగుతున్న దీదీ సీజన్లో హోబర్ట్ హరికేన్స్ తరఫున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డేవిడ్ కండరాల గాయానికి గురయ్యాడు. స్వల్ప ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, టిమ్ డేవిడ్ కోలుకునే ప్రక్రియలో సరైన మార్గంలోనే ఉన్నాడు. 2025-26 యాషెస్ సిరీస్ ప్రారంభానికి ముందు గాయపడిన నడుము ఎముక ఒత్తిడి గాయం నుండి కమిన్స్ హేజిల్వుడ్ తన కుడి కండరాలకు గాయం కావడంతో నవంబర్ ప్రారంభం నుండి ఆడలేదు. ఒక సీనియర్ స్థానం ఖాళీ అయితే స్మిత్ పేరును కూడా పరిగణించవచ్చని బెయిలీ తెలిపారు. "ఇది ఒక మంచి సమస్య. అతను అద్భుతంగా ఆడుతున్నాడు, గత కొన్ని సంవత్సరాలుగా దీదీలో కూడా అలాగే ఆడుతున్నాడు, అయితే ఆ స్థానంలో మాకు మంచి ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. స్టీవ్ మరెక్కడా బ్యాటింగ్ చేయలేదని నేను చెప్పదలుచుకోలేదు, ఎందుకంటే అతను చాలా సందర్భాలలో అలా చేయగల తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు," అని అతను జోడించారు.

# తెలుగు మూలాల క్రికెట్ వాయిస్



చాలా కాలం వరకు క్రికెట్ వ్యాఖ్యానం పురుష స్వరాలతో ఆధిపత్యం చెలాయించే వేదిక. కానీ ఇటీవల, కొంతమంది మహిళలు గాజు పైకప్పును పగలగొట్టి, మైక్ పట్టుకుని నైపుణ్యంతో మాట్లాడటానికి వ్యాఖ్యాన పెట్టెలోకి ప్రవేశించారు. వారిలో కాస్ నాయుడుగా ప్రసిద్ధి చెందిన కస్తూరి నాయుడు కూడా ఉన్నారు, ఆమె దక్షిణాఫ్రికా తొలి మహిళా క్రికెట్ వ్యాఖ్యాతగా చరిత్ర సృష్టించింది. మహిళల క్రికెట్ ప్రపంచ కప్ సందర్భంగా భారతదేశంలో ప్రత్యక్ష వ్యాఖ్యానం చేయడం ద్వారా ఆమె తన చిరకాల కలను కూడా నెరవేర్చుకుంది. కాస్ నాయుడుకు లోతైన తెలుగు మూలాలు ఉన్నాయని చాలా మంది క్రికెట్ అభిమానులకు తెలియదు. దక్షిణాఫ్రికాలోని దర్బన్లో పుట్టి పెరిగిన కస్తూరి పూర్వీకుల ఇల్లు ఉత్తర ఆంధ్రలోని అనకాపల్లిలో ఉంది. ఆమె తల్లిదండ్రులు భగవతి మరియు సన్నాసి నాయుడు ఈ ప్రాంతానికి చెందినవారు అయినప్పటికీ, ఆమె తాతగారు అనకాపల్లి సమీపంలోని వెంకోజిపాలెంకు చెందినవారు. కాబట్టి ఆమె తాతామామల కాలంలో ఆమె కుటుంబం దక్షిణాఫ్రికాకు వలస వచ్చినప్పుడు కూడా, ఆమె తమ మాతృభూమితో ప్రత్యేకమైన మరియు బలమైన బంధాన్ని కొనసాగించింది. కస్తూరి అప్పుడప్పుడు అనకాపల్లిని సందర్శించే తన తల్లి నుండి ఆంధ్రప్రదేశ్ గురించి కథలను వింటూ పెరిగింది. ఈ కథనాలు ఆమెలో భారతదేశం పట్ల అభిమానాన్ని పెంచి, ఆమె తెలుగు వారసత్వాన్ని పాతుకుపోయేలా చేశాయి. చిన్నతనంలో, కస్తూరి ఆడంబరంగా ఉండేది మరియు క్రీడలను ఇష్టపడేది. ఆమె నెట్బాల్ మరియు పరుగు పందెంలలో రాణించింది, జీవితంలో ప్రారంభంలోనే అథ్లెటిక్ క్రమశిక్షణను చూపించింది. "వెస్టిండీస్ వ్యాఖ్యాత డోనా సైమండ్స్ను ప్రసారంలో విన్నప్పుడు నాకు మలుపు తిరిగింది. నాకు ప్రేరణ కలిగింది. 14 ఏళ్ళ వయసులో, నేను క్రికెట్ వ్యాఖ్యాతగా ఒక ముద్ర వేయాలని నిర్ణయించుకున్నాను, ఆ సమయంలో చాలా మంది అమ్మాయిలు పెంచుకున్న ఆశయం అలాంటిది కాదు" అని కస్తూరి చెప్పారు. ఆమె జర్నలిజంలో కొనసాగింది మరియు రేడియో మరియు టెలివిజన్లలో రిపోర్టర్ మరియు స్పోర్ట్స్ ప్రొడ్యూసర్గా పనిచేసింది. ఆమె కఠినమైన తయారీ మరియు మార్గదర్శకత్వం ద్వారా వెళ్ళింది. అనతికాలంలోనే, ఆమె జ్ఞానం, స్పష్టత మరియు కథ చెప్పే సామర్థ్యం సందేహాస్పదులను నిశ్శబ్దం చేశాయి మరియు ఆమె ప్రపంచ గౌరవాన్ని సంపాదించింది. 2006లో, మహిళల క్రీడా కవరేజ్ లేకపోవడాన్ని గమనించిన కస్తూరి మరియు ఆమె భర్త రాయిక్ మహిళా అథ్లెట్లను ప్రోత్సహించడానికి అంకితమైన డిజిటల్ ప్లాట్ఫామ్ అయిన ను ప్రారంభించారు. నేడు, దక్షిణాఫ్రికాలో ప్రముఖ మహిళా క్రీడా మీడియా వేదిక. ముగ్గురు పిల్లల తల్లి అయిన కస్తూరి, క్రీడలలో మహిళల కోసం వాదించడం కొనసాగిస్తూనే తన వృత్తిపరమైన నిబద్ధతలతో కుటుంబ జీవితాన్ని సమతుల్యం చేసుకుంటుంది. "అభిరుచి, కృషి మరియు ఆత్మవిశ్వాసంతో, ఏదైనా లక్ష్యాన్ని సాధించవచ్చు" అని ఆమె చెప్పింది.

# దిగ్గజ బాక్సర్ వ్యక్తిగత సంక్షోభం

వారి దాంపత్యానికి గుర్తుగా 2007లో కవల కుమారులు జన్మించారు. 2013లో మరో కుమారుడు.. 2018లో ఓ ఆడబిడ్డను దత్తత తీసుకున్నారు. వారిద్దరు వారికి నలుగురు.. చక్కటి సంసారం. ఆమె భారత దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్. అతడు కరుంగ్ ఓన్కోలర్.. ఫుట్బాల్ ఆటగాడు. న్యాయవాది కూడా!బాక్సర్గా భార్య ఎదుగుదల కోసం తన కెరీర్ను పణంగా పెట్టానంటాడు కరుంగ్. మేరీ సైతం గతంలో భర్త ప్రోత్సాహంతో ఇక్కడిదాకా వచ్చానని చెప్పింది. అయితే, విధికి కన్నుకుట్టిందో ఏమో.. 2013 నుంచి వీరి మధ్య విభేదాలు తలెత్తాయి. చినికి చినికి గాలివానలా మారి వ్యవహారం విడాకుల దాకా వచ్చింది.

వివాహేతర సంబంధం మచ్చ : కోమ్ చట్టాల ప్రకారం తాము విడిపోయినట్లు మేరీ కోమ్ గతేడాది ఓ ప్రకటన విడుదల చేసింది. ఓన్కోలర్తో విడిపోయినట్లు తన న్యాయవాది ద్వారా ప్రకటన చేసింది. ఇక అప్పటి నుంచి ఈ వ్యవహారం రచ్చకెక్కింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్ అయి ఎందరికో ఆదర్శంగా నిలిచిన మేరీ కోమ్ వ్యక్తిత్వంపై వివాహేతర సంబంధం మచ్చ పడింది.

అయితే, ఈ విషయం గురించి ఓన్కోలర్ నేరుగా ఎప్పుడూ మాట్లాడలేదు. కానీ తన గురించి మేరీ లోక్ అదాలత్లో మోసగాడు అని ముద్ర వేసిన తర్వాతే తాను అసలు విషయం చెప్పాల్సివస్తోందంటూ అతడు సంచలన ఆరోపణలు చేశాడు. ఇటీవల మాట్లాడుతూ.. 2013లో ఓ జూనియర్ బాక్సర్తో మేరీ కోమ్కు వివాహేతర సంబంధం ఉండేదని అతడు ఆరోపించాడు.

సాక్ష్యంగా మెసేజ్లు ఆ తర్వాత రాజీ పడినా.. 2017లో మరో వ్యక్తితో ఆమె వివాహేతర సంబంధం కొనసాగించిందని ఓన్కోలర్ ఆరోపణలు చేశాడు. వాళ్లిద్దరి సంబంధానికి సాక్ష్యంగా తన వద్ద వాట్సాప్ మెసేజ్లు ఉన్నాయని తెలిపాడు. ఆమెను తాను మోసం చేశానని.. ఆస్తి కొట్టేశానని మేరీ కోమ్ చేసిన ఆరోపణలకు కౌంటర్గా అతడు ఈ మేరకు సమాధానం ఇచ్చాడు.

మేరీ కోమ్ వేరే వ్యక్తిని పెళ్లి చేసుకున్నా తనకు అభ్యంతరం లేదని.. అయితే, తనపై అభాండాలు వేస్తే మాత్రం ఊరుకునేది లేదన్నాడు. ఆధారాలు ఉంటేనే తన గురించి మాట్లాడాలని మేరీ కోమ్కు హితవు పలికాడు. కాగా 2022లో తాను గాయపడినపుడు ఓన్కోలర్ నిజ స్వరూపం బయటపడిందని మేరీ కోమ్ ఇటీవల తెలిపింది.

తాను పోటీలలో పాల్గొని సంపాదించినంత వరకు అంతా సజావుగా సాగిందని.. ఎప్పుడైతే తాను గాయపడ్డానో అప్పటి నుంచి తానొక భ్రమలో బతుకుతున్న విషయం స్పష్టంగా తెలిసిందని వాపోయింది.

సంపాదన లేకుండా నాపై ఆధారపడి : అప్పుడే తనకు నిజం తెలిసిందని.. అందుకే భర్త నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు మేరీ కోమ్ తెలిపింది. అంతేకాదు.. తన దగ్గర కోట్ల రూపాయలు కాజేసి.. భూమి కొనుకున్నాడని.. మణిపూర్లోని తన ఆస్తిపై లోన్లు తెచ్చుకున్నాడని ఆరోపించింది. తాను ఇలా మాట్లాడినందుకు కొంతమంది తనను దురాశ కలిగిన వ్యక్తిగా అభివర్ణిస్తున్నారని.. తనకు ఏడ్చే వెసలుబాటు కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేసింది.

తాను కష్టపడి బాక్సింగ్ ద్వారా కుటుంబాన్ని పోషిస్తే.. అతడు మాత్రం ఎలాంటి సంపాదన లేకుండా తనపై ఆధారపడి బతికేవాడని మేరీ కోమ్ మాజీ భర్తపై మండిపడింది. తనకు తెలియకుండానే తన బ్యాంకు ఖాతాలోని డబ్బులను ఖాళీ చేశాడని ఆరోపించింది. ఇందుకు ఓన్కోలర్ కూడా గట్టిగానే బదులిచ్చాడు.

పిల్లలకు తల్లినయ్యాను : పెళ్లికి ముందు తాను ప్రొఫెషనల్ ఫుట్బాల్ ప్లేయర్గా ఉండేవాడినని.. అయితే, మేరీ కోమ్ కోసం తాను తన కెరీర్నే వదులుకున్నానని పేర్కొన్నాడు. ఆమె బాక్సింగ్తో బిజీగా ఉంటే.. తానే పిల్లల్ని పెంచి పెద్ద చేశానని.. ఇంటి బాధ్యతలు



చూసుకున్నానని చెప్పుకొచ్చాడు. పిల్లలకు స్నానం చేయించడం దగ్గర నుంచి అన్నీ తానే చేసేవాడినని.. తల్లిలా వారిని పెంచానని గుర్తు చేసుకున్నాడు. అలాంటిది ఇప్పుడు తనను కనీసం పిల్లల్ని కూడా చూడనివ్వడం లేదంటూ ఆవేదన చెందాడు. మేరీ కోమ్, పిల్లల మీద ప్రేమతో మాత్రమే ఇవన్నీ చేశానని.. తనకు డబ్బు, పేరు అక్కర్లేదని పేర్కొన్నాడు.

మేరీ కోమ్- ఓన్కోలర్ వివాదంలో కొంతమంది ఆమెకు మద్దతుగా నిలిస్తే.. మరికొందరు అతడికి సపోర్టు చేస్తున్నారు. భార్యను ప్రోత్సహించిన భర్తకు సంపాదన లేదన్న కారణం చూపి అవమానించడం సరికాదని కొందరు అంటుంటే.. భార్యను ఈజీలా వాడుకునేవాళ్లు చాలా మందే ఉంటారని మరికొందరు వాదిస్తున్నారు. ఏదేమైనా మేరీ కోమ్ వంటి దిగ్గజ బాక్సర్ రింగ్లో సత్తా చాటినా.. కారణం ఎవరైనా వ్యక్తిగత జీవితంలో ఇలాంటి చేదు అనుభవం ఎదుర్కోవడం బాధాకరమని ఇంకొందరు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకుని ముందుకు సాగాలని.. పద్దెమినిదేళ్ల వైవాహిక జీవితం తర్వాత ఈ ఇద్దరు ఇలా రచ్చకెక్కడం ఏమీ బాగాలేదనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.

# ఆఫ్ఘాన్ ఫైనల్ ఫార్స్




2026 ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ ఫైనల్ను టైటాన్స్ మధ్య ఘర్షణగా అభివర్ణించారు - సెనెగల్ను ఆధిపత్యం వహించిన శక్తి అయిన మొరాకోతో పోలిస్తే సెనెగల్. మ్యాచ్ ప్రారంభం కాకముందే, ఆతిథ్య జట్టు పట్ల రిఫరీ పక్షపాతంతో సెనెగల్ శిబిరం గొంతు విప్పింది. వాస్తవానికి మ్యాచ్ ప్రారంభమైనప్పుడు, అది ఫుట్బాల్ మ్యాచ్ కంటే మానసిక థ్రిల్లర్ లాగా అనిపించే అపూర్వమైన నాటకీయతను అందించింది. "ఫాంటమ్" విజిల్స్ నుండి గోల్ కీపర్ టవల్పై అక్షరాలా టగ్-ఆఫ్-వార్ వరకు, ఫైనల్లోని సంఘటనలు క్రీడపై చెరగని, వివాదాస్పదమైన ముద్రను వేసాయి. 90 నిమిషాల పాటు, ఫుట్బాల్ ఎలైట్గా ఉంది. కానీ గడియారం స్టాపేజ్ సమయానికి చేరుకున్నప్పుడు, వాతావరణం విషపూరితంగా మారింది. సెనెగల్కు చెందిన ఇస్మాయిలా సర్ బంతిని విజేతగా కనిపించేలా నెట్లోకి నెట్టినప్పుడు, స్టేడియం నిశ్శబ్దంగా ఉంది - గోల్ కారణంగా కాదు, రిఫరీ సాంకేతికత కారణంగా. రిఫరీ జీన్-జాక్వెస్ ండాలా బంతి లైన్ దాటే ముందు ఫౌల్ సెకన్ల పాటు ఊదాడు. ఈ నిర్ణయాన్ని కూడా సవాలు చేయలేకపోయింది ఎందుకంటే విజిల్ ఇప్పటికే ఆట ముగిసింది, వీడియో అసిస్టెంట్లు గోల్ ఇవ్వడానికి చట్టబద్ధంగా శక్తిహీనులు, రీప్లేలు "ఫౌల్" ఉనికిలో లేదని సూచించినప్పటికీ. సెనెగల్కు ముందుకు సాగడం తప్ప వేరే మార్గం లేదు. సెనెగల్ వాకౌట్ బ్రహీం డియాజ్పై సవాలు చేసినందుకు మొరాకోకు వివాదాస్పద పెనాల్టీ లభించినప్పుడు ఉద్రిక్తత తారాస్థాయికి చేరుకుంది. ఒక ప్రధాన అంతర్జాతీయ ఫైనల్ కోసం అపూర్వమైన చర్యలో, సెనెగల్ మేనేజర్ పేప్ థియావ్ తన జట్టు మైదానాన్ని వదిలివేయమని సూచించాడు. నిరసనగా ఆఫ్రికన్ ఛాంపియన్లు సొరంగంలోకి కవాతు చేస్తున్న దృశ్యం లక్షలాది మంది ప్రేక్షకులను అస్పష్టంగా వదిలివేసింది. 17 నిమిషాల పాటు, మైదానంలో ఎవరూ లేరు. సెనెగల్ కెప్టెన్ సాడియో మానే ఒక దౌత్యవేత్త టోపీని ధరించి, సొరంగం మరియు అధికారుల మధ్య వేగం పెంచాడు, చివరికి తన సహచరులను తుది స్టాండ్ కోసం ఒప్పించాడు. టవల్ డ్రామా చివరకు పెనాల్టీ కోసం ఆట తిరిగి ప్రారంభమైనప్పుడు, నాటకం మేనేజర్ల నుండి బాల్ బాయ్స్ వైపు మళ్లింది. సెనెగల్కు చెందిన ఎడ్వర్డ్ మెండీ తన నెట్లో టవల్ పెట్టుకోవడం సర్వసాధారణం, కానీ ఆ తర్వాత జరిగినది ఫుట్బాల్లో ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదు. మొరాకో సిబ్బంది మరియు బాల్ బాయ్లు టవల్ను లాక్కోవడానికి ప్రయత్నించారు, అందులో వ్యూహాత్మక సూచనలు లేదా మొరాకో పెనాల్టీ ప్రాధాన్యతలకు సంబంధించిన "చీట్ షీట్" ఉందని నమ్మి. సెనెగల్ ప్రత్యామ్నాయ కీపర్ యెహ్వాన్ డియోఫ్ గార్డియన్గా వ్యవహరించాల్సి వచ్చింది, ఆతిథ్య దేశం సిబ్బంది నుండి టవల్ను భౌతికంగా రక్షించింది. ఈ "టవల్-గేట్" వల్ల ఏర్పడిన మూడు నిమిషాల ఆలస్యం మొరాకో దాడికి ప్రాణాంతకం అని నిరూపించబడింది. స్పష్టంగా చలిగా ఉన్న బ్రాహిమ్ డియాజ్ సాహసోపేతమైన పనేంకా చిప్ను ప్రయత్నించాడు, కానీ మెండీ బంతిని సాధారణ శిక్షణ పాస్ లాగా పట్టుకున్నాడు. మొరాకో అభిమానులు ఆశ్చర్యపోయారు. విజేత సెనెగల్కు గెలిపించడానికి పేప్ గుయే బాక్స్ వెలుపల నుండి పిడుగుపాటు కొట్టడంతో ఆతిథ్య జట్టు మానసిక పతనం అదనపు సమయంలో పూర్తయింది. స్కోరుబోర్డు సెనెగల్ 1-0 మొరాకో అని రాసి ఉన్నప్పటికీ, ఆ రాత్రి కథనం పూర్తిగా వ్యవస్థాగత విచ్ఛిన్నం. 2026 ఫైనల్ మ్యాచ్ను మొరాకోకు స్వదేశంలో విజయం సాధించాలనే "ఆఫ్రికన్ కల" రాత్రిగా గుర్తుండిపోతుంది.



# గంభీర్పై వేటు డిమాండ్



టీమిండియా హెడ్ కోచ్గా గౌతమ్ గంభీర్ భవితవ్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది. తాజాగా అతడి మార్గదర్శకంలో భారత జట్టు స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వన్డే సిరీస్ను (1-2) కోల్పోవడంతో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ సిరీస్కు ముందు వరకు గంభీర్ను టెస్టు నుంచి మాత్రమే తప్పించాలనే డిమాండ్లు వినిపించాయి. అయితే తాజా పరాభవం తర్వాత గంభీర్పై వ్యతిరేకత తారాస్థాయికి చేరింది. అతన్ని మొత్తానికే టీమిండియా నుంచి తప్పించాలని ఫ్యాన్స్ పట్టుబడుతున్నారు. స్వదేశంలో, అందులో సి-టీమ్ (న్యూజిలాండ్) చేతిలో పరాభవాన్ని టీమిండియా అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. వాస్తవానికి గంభీర్ పేలవ ప్రదర్శన టెస్టుకు మాత్రమే పరిమితం అని అంతా అనుకుంటారు. కానీ, వన్డేల్లోనూ అతనికి చెత్త ట్రాక్ రికార్డే ఉంది. అతని జమానాలో టీమిండియా చిన్న జట్టైన శ్రీలంక చేతిలో కూడా వన్డే సిరీస్ కోల్పోయింది. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలోనూ భారత్కు భంగపాటే ఎదురైంది. అతడి పుణ్యమా అని భారత్ తొలిసారి స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వన్డే సిరీస్ కోల్పోయింది. మొత్తంగా అతని పదవీకాలంలో భారత జట్టు వన్డేల్లో 11 విజయాలు సాధించి, 6 పరాజయాలు ఎదుర్కొంది. వన్డేల్లో గంభీర్ చెప్పుకోదగ్గ విజయం ఏదైనా ఉందంటే అది ఛాంపియన్స్ ట్రోఫీ ఒక్కటే. గంభీర్ పేలవ ప్రదర్శన టెస్టు నుంచి చిన్నగా వన్డేలకు కూడా పాకడంతో, ఇక భరించేది లేదని అభిమానులు కరాఖండిగా చెబుతున్నారు. కేవలం టీ20ల కోసమే అతన్ని కొనసాగించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతున్నారు. గంభీర్ స్థానంలో రాజకీయాలు చేయని ఎవరికైనా అవకాశం ఇవ్వాలని బీసీసీఐని కోరుతున్నారు. గంభీర్ కోచ్గా తన ప్రదర్శన కంటే రాజకీయాల కారణంగానే ఎక్కువగా వార్తల్లో ఉంటాడు. అతని జమానాలో టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రచారం జరుగుతుంది. గంభీర్ కారణంగానే వారిద్దరు అనూహ్యంగా టెస్ట్ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించారని టాక్. రోహిత్ను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించడంలోనూ గంభీర్దే కీలకపాత్ర అని అంతా అంటుంటారు. అంతగా అర్హం కాని శుభ్మన్ గిల్కు టెస్ట్, వన్డే జట్ల కెప్టెన్సీ కట్టబెట్టడంలోనూ గంభీర్దే కీలకపాత్ర అని ప్రచారం జరిగింది. సంజూ శాంసన్కు అన్యాయం చేసి గిల్ను టీ20ల్లోనూ ప్రమోట్ చేయాలని గంభీర్ ప్రణాళికలు హర్షిత్ రాణాకు ఎవరికీ ఇవ్వని అవకాశాలు ఇవ్వడం మనం చూస్తున్నాం.

సూర్య
సినిమా

## బ్రేక్ ఈవెన్ కలెక్షన్స్ సంపాదించిన
# మన శంకర వర ప్రసాద్ గారు



మన శంకర వర ప్రసాద్ గారు 6 రోజుల క్రితం థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి సంక్రాంతి సంచలనం సృష్టించింది. బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. కుటుంబ ప్రేక్షకులలో చిరంజీవికి ఉన్నఅద్భుతమైన ఆదరణ, అనిల్ రావిపూడి అదిరిపోయే కథనం, విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్ర, కథానాయికగా నయనతార ఆకట్టుకునే నటన కలగలిసి థియేటర్లలో పండగ నెలకొంది. ఈ చిత్రం దేశీయంగా, విదేశాలలో అన్ని ప్రాంతాలలో కేవలం ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే అద్భుతమైన 261 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి, 300 కోట్ల గ్రాస్ దిశగా దూసుకుపోతోంది. ఈ చిత్రం దే కాల్ హిమ్ ఓజీ (2.78 మిలియన్లు) ఫైనల్ సేల్స్ ని అధిగమించి, 6 రోజుల్లో 2.81 మిలియన్లకు పైగా టిక్కెట్ల అమ్మకాలను నమోదు చేసింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం 14.05 కోట్ల షేర్‌తో అగ్రస్థానంలో ఉంది.

విదేశాలలో కూడా ఈ చిత్రం అదే స్థాయిలో దూసుకుపోతోంది. ఉత్తర అమెరికాలో మన శంకర వర ప్రసాద్ గారు ఇప్పటికే 2.6 మిలియన్ డాలర్ల మార్కును దాటింది, ఆ ప్రాంతంలో చిరంజీవికి అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచి, అతని మునుపటి అత్యుత్తమ చిత్రం సైరా రికార్డును అధిగమించింది.

## మోదీ బయోపిక్ "మా వందే



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా "మా వందే" సినిమాలో చూపించబోతున్నారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో, వీఎఫచవతీతీచక్స్ తో రూపొందుతోంది.



## రికార్డులు తిరగరాస్తున్న
# నవీన్ పొలిశెట్టి

మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, తాజా సంచలన విజయం అనగనగా ఒక రాజుతో మరో స్థాయికి చేరుకున్నారు. ఈ చిత్రం నవీన్ పొలిశెట్టి కెరీర్‌లోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100.2 కోట్ల గ్రాస్‌ను సాధించి, బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తోంది. థియేటర్లలో ప్రేక్షకుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ, ఈ సంక్రాంతి పండుగను మరింత వైభవంగా మార్చింది. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన థియేటర్లలో అడుగుపెట్టిన అనగనగా ఒక రాజు చిత్రం, మొదటి షో నుంచే విశేష స్పందనను సొంతం చేసుకుంది. హౌస్‌ఫుల్ ప్రదర్శనలు, మళ్లీ మళ్లీ కుటుంబ ప్రేక్షకుల రాకతో థియేటర్లు కళకళలాడు తున్నాయి. ఫలితంగా ఇది చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. సంక్రాంతికి తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ, కేవలం నాలుగు రోజుల్లోనే అన్ని ప్రాంతాల డిస్ట్రిబ్యూటర్లు బ్రేక్ ఈవెన్ చేరుకోవడం అనేది అరుదైన ఘనతగా మారింది. అన్ని ప్రాంతాల్లోనూ సంచలన వసూళ్లతో భారీ విజయాన్ని సాధించింది.

ఈ సంచలనాత్మక ప్రదర్శనతో, నవీన్ పొలిశెట్టి తన నాలుగో వరుస బ్లాక్‌బస్టర్‌ను సాధించి, తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత విశ్వసనీయ తారలలో ఒకరిగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ప్రతి సినిమాతో తన మార్కెట్ ని పెంచుకుంటూ వచ్చి, ఇప్పుడు అనగనగా ఒక రాజుతో తన సినీ ప్రయాణంలోనే అతిపెద్ద విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. ఓవర్సీస్‌లో కూడా ఈ సినిమా మరో మైలురాయిని నమోదు చేసింది. ఇది కొద్దిమందికే దక్కిన అరుదైన విజయంగా నిలిచింది.

## కొరియన్ కనకరాజు
### థ్రిల్లింగ్ గ్లింప్స్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీవరుణ్‌తేజ్15, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, యు.వి. క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా రూపొందుతోంది. హర్రర్, కామెడీని క్రాస్-కల్చరల్ ట్విస్ట్‌తో బ్లెండ్ చేస్తూ వరుణ్‌తేజ్ 15 ఇండియన్, కొరియన్ బ్యాక్ డ్రాప్ లో ఉండబోతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఇంతకు ముందు చేయని డిఫరెంట్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. ఈ సినిమా టైటిల్‌ను థ్రిల్ అందించే గ్లింప్స్ ద్వారా రిలీజ్ చేశారు. టీజర్ కొరియన్ పోలీసులు సత్యను క్రూరంగా కొట్టి ఇంటరాగేషన్ చేయడంతో టీజర్ ప్రారంభమవుతుంది. తను అనంతపురంలోని పెనుకొండకు చెందిన ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ అని చెబుతాడు. అప్పుడు రితికాఎంటర్ అవుతుంది "మీరెవడిని వెతుకుతున్నారో అతను కాదు మీరు వెతుకుతున్నది కనకరాజు" అంటూ క్లారిటీ ఇస్తుంది. ఒక్కసారి వైబ్ మారిపోతుంది- రక్తం-పౌర్ణమి.. గబ్బిలాలు గుంపులుగా రావడం, ఒక పాత్ర పైన ఉన్న డ్రాగన్ భయంకరమైన శబ్దాలు చేస్తుంది. అప్పుడు, హీరో తన చేతిలో మెరిసే కత్తితో అడుగుపెడతాడు. తరువాత ఊచకోత మొదలౌతుంది. కనకరాజు టేబుల్ పైన కూర్చుని, ఓ చిరునవ్వు నవ్వి ఇంటెన్స్ గా చూసి నేను తిరిగి వచ్చాను అని కొరియన్ భాషలో చెప్పడం, స్క్రీన్ పై కొరియన్ కనకరాజు (కోకా) అనే టైటిల్ రావడం అదిరిపోయింది. వరుణ్ తేజ్ ఈ సినిమా కోసం కంప్లీట్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. ఆయన లుక్ ప్రజెన్స్ అదిరిపోయింది. పాత్రలో పూర్తిగా ఒదిగిపోయారు. రితికా నాయిక్ హీరోయిన్‌గా ఆకట్టుకుంటే, సత్య తనదైన టైమింగ్‌తో మరోసారి నవ్వులు పండించారు. దర్శకుడు మేర్లపాక గాంధీ మరోసారి తన ప్రత్యేకమైన నెరేటివ్ స్టైల్ తో అదరగొట్టారు. వినోదం, యాక్షన్, హారర్ ని అద్భుతంగా మేళవిస్తూ ఒక ఫస్టఆఫ్ఇట్స్‌కైండ్ గ్లింప్స్ అని అందించారు.

## 'ఆకాశంలో ఒక తార'



వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో బహు భాషా నటుడిగా తనదైన గుర్తింపు సంపాదించుకున్న స్టార్ దుల్కర్ సల్మాన్. కంటెంట్ బేస్డ్ మూవీస్ ప్రేక్షకులపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయని ఆయన గట్టిగా నమ్ముతుంటారు. ఆ నమ్మకంతో ఆయన చేస్తోన్న మరో డిఫరెంట్ మూవీ 'ఆకాశంలో ఒక తార'. ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్ అందరినీ ఆకట్టుకోవటంతో పాటు సినిమాపై ఉన్న అంచనాలను మరింతగా పెంచాయి. యూనిక్ సినిమాటిక్ ఎప్రోచ్, ఇన్నోవేటివ్ స్టోరీ టెల్లింగ్‌తో సినిమాను రూపొందించే డైరెక్టర్ పవన్ సాధినేని ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 'ఆకాశంలో ఒక తార' చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. పెద్ద నిర్మాణ సంస్థలు భాగం కావటంతో సినిమా ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. ఈ ప్రముఖ బ్యానర్స్ మరో బ్రిలియంట్ టాలెంట్‌ను ఈ సినిమాతో పరిచయం చేస్తున్నారు. ఆకాశంలో ఒక తార చిత్రంతో సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. మేకర్స్ ఆమె క్యారెక్టర్ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే.. సరైన రోడ్లు కూడా లేని ఓ మారుమూల పల్లె నుంచి వచ్చిన ఓ అమ్మాయి ఆకాశంలో తారలను చేరుకోవాలంటూ కనే కలలను కథగా చూపించారు. దీనికి జీవీ ప్రకాష్ హృదయాలను హత్తుకునేలా బ్యాగ్రౌండ్ స్కోర్‌ను సమకూర్చారు.

## చీన్ టపాక్ డుం డుం
# ప్రారంభం



'శుభం' ఫేమ్ గవిరెడ్డి శ్రీను హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'చీన్ టపాక్ డుం డుం. అధికారికంగా పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. అమెజాన్ ప్రైమ్ హిట్ సిరీస్‌లు కుమారి శ్రీమతి, శుభం ద్వారా నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రచయిత-నటుడు గవిరెడ్డి శ్రీను కెరీర్‌లో కొత్త అధ్యాయానికి ఈ మూవీ శ్రీకారం చుట్టింది. ఆద్యంతం వినోదాత్మక చిత్రంగా 'చీన్ టపాక్ డుం డుం తెరకెక్కనుందని టైటిల్ విన్న ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కనున్న ఈ చిత్ర ప్రారంభోత్సవం సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖుల సమక్షంలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్టార్ హీరోయిన్ సమంత, దర్శకులు మల్లిడి వశిష్ఠ, గోపిచంద్ మలినేని, నందిని రెడ్డి, బివిఎస్ రవి, గౌతమి తదితరులు హాజరై చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ముహూర్తపు సన్నివేశానికి సమంత క్లాప్ కొట్టారు. గోపిచంద్ మలినేని తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. మల్లిడి వశిష్ఠ కెమెరా ఆన్ చేశారు. నందిని రెడ్డి, బివిఎస్ రవి, గౌతమి కలిసి స్క్రిప్ట్‌ను అందజేసి చిత్రానికి శుభారంభం పలికారు. ఈ చిత్రాన్ని శ్రీను నాగులపల్లి నిర్మిస్తున్నారు. ఆయన సంస్థ విలేజ్ టాకీస్‌లో తెరకెక్కిస్తున్న ప్రథమ చిత్రం ఇదే కావడం విశేషం. 'చీన్ టపాక్ డుం డుం చిత్రానికి వై.ఎన్. లోహిత్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్‌గా బ్రిగిడా సాగా నటిస్తున్నారు.

## అద్భుతమైన కంటెంట్‌తో 'శుభకృత్ నామ సంవత్సరం'



నవరసరాయ డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'శుభకృత్ నామ సంవత్సరం'. ఎస్?ఎస్? సజ్జన్? దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్వి పిక్చర్స్, అవిష్క డ్రీ ప్రొడక్షన్ బ్యానర్స్ పై డిఆర్ విశ్వనాథ్ నాయక్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ జరిగింది. నవరసరాయ డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ.. మా కుటుంబంలో ఏదైనా సరే మాతో వచ్చి నిలబడే ఫ్యాన్స్ ని కృష్ణ గారు మాకు ఇచ్చి వెళ్లారు. రామోజీరావు గారు జంద్యాల గారు నాకు ఒక ఫ్యామిలీ. వాళ్ళు వెళ్లిపోయిన తర్వాత చాలా డిప్రెషన్ ఫీల్ అయ్యాను. ఆ తర్వాత శ్రీ విష్ణు, రామ్ అబ్బరాజు మరో ఫ్యామిలీ లాగా వచ్చారు. నాకోసం ఒక క్యారెక్టర్ రాయడం అనేది నాకు ఎంతో బలాన్ని ఇస్తుంది. శ్రీ విష్ణు మై హీరో. మహేష్ తర్వాత అంత మంచి షటిల్ గా ఉండే టైమింగ్ తనలో చూశాను. క్యారెక్టర్ ఆర్టిస్టుగా అద్భుతంగా ముందుకు వెళ్తున్న కొద్ది లీడ్ రోల్స్ కూడా మొదలయ్యాయి. అయితే నేను ప్రతిదీ క్యారెక్టర్ గానే చూస్తాను. నాకు అద్భుతమైన క్యారెక్టర్స్ ఇచ్చిన ప్రతి డైరెక్టర్ కి పేరున కృతజ్ఞతలు. తెలుగు కన్నడ సిస్టర్ లాంగ్వేజ్. ఒకటే లిపి ఉంటుంది. కల్చర్ దగ్గరగా ఉంటుంది. శుభకృత్ నామ సంవత్సరం కథ చాలా నచ్చింది. అద్భుతమైన కంటెంట్ ఉన్న సినిమా. ఇది డ్రామా సస్పెన్స్ ట్రావెల్ అన్ని అద్భుతంగా ఉంటాయి. చాలా వేరియేషన్స్ ఉన్న సినిమా. తెలుగు కన్నడలో చాలా మంచి స్టార్ కాస్ట్ తో వస్తున్న సినిమా ఈ టైటిల్ వినగానే అందరూ చాలా పాజిటివ్ గా ఉంది అంటున్నారు.

# యోగి బాబు 'కాన్ సిటీ'



ఫ్యామిలీ ఎంటర్?టైనర్ 'కాన్ సిటీ' టైటిల్ ఉ ఫస్ట్ లుక్ పోస్టర్?ను ప్రముఖ దర్శకుడు లోకేష్ కనకరాజ్ లాంచ్ చేశారు. ఈ చిత్రంలో అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో కనిపించగా, మలయాళ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అన్నా బెన్, కామెడీ కింగ్ యోగి బాబు, వెటరన్ నటి వడివుకరసి తో పాటు చైల్డ్ ఆర్టిస్ట్ అకిలన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవర్ హౌస్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది, హరీష్ దురైరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లోకేష్ కనగరాజ్ లాంచ్ చేసిన టైటిల్ ఉ ఫస్ట్-లుక్ పోస్టర్ మధ్యతరగతి కుటుంబం మనసుని తాకేలా ప్రజెంట్ చేస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044